


# సూర్య

గుంటూరు పల్నాడు

www.suryaa.com

ఆదివారం 04 జనవరి 2026 - పేజీలు 12




## సమగ్ర అభివృద్ధి దిశగా

# కూటమి ప్రభుత్వం

> గతంలో రూ.5,350 కోట్లు కేంద్ర ప్రభుత్వం మంజూరు చేసిందని, అయితే అప్పటి రాష్ట్ర ప్రభుత్వం మ్యాచింగ్ నిధులు మంజూరు చేయకపోవడంతో నిధులు విడుదల నిలిచిపోయిందన్నారు కేంద్ర మంత్రి డా.పెమ్మసాని చంద్ర శేఖర్. ముఖ్యమంత్రి మళ్ళీ కేంద్రంతో మాట్లాడి నిధులు తిరిగి విడుదల చేయించారని తెలిపారు.

- రూ.48 కోట్లతో ఇన్నర్ రింగ్ రోడ్ ఫేజ్ 3 పనులకు శంకుస్థాపన చేసిన మంత్రులు
- నగరంలో పార్కుల అభివృద్ధికి చర్యలు
- డా.పెమ్మసాని చంద్రశేఖర్

గుంటూరు, కలెక్టరేట్ మేజర్ న్యూస్ : నగరంలో పార్కుల అభివృద్ధికి చర్యలు చేపడతామని కేంద్ర కమ్యూనికేషన్లు, గ్రామీణ అభివృద్ధి శాఖ సహాయ మంత్రి డా.పెమ్మసాని చంద్ర శేఖర్ అన్నారు. శనివారం శిల్పారామం జంక్షన్ దగ్గర రూ.48 కోట్లతో చేపట్టనున్న ఇన్నర్ రింగ్ రోడ్ ఫేజ్ 3 పనులకు మంత్రులు శంకుస్థాపన చేశారు. రెడ్డిపాలెం జంక్షన్ చిల్లీస్ దాబా సెంటర్లలో 41, 46, 47, 48 డివిజన్ల పరిధిలో ఇటీవల రూ.69.59 కోట్లతో చేపట్టిన 219 అభివృద్ధి పనులను ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ నగర అభివృద్ధి అన్ని చర్యలు తీసుకుంటున్నామని చెప్పారు. బి.ఆర్ స్టేడియంతో పాటు పలు అభివృద్ధి పనులకు డి.పి.ఆర్ లు తయారు చేయిస్తామని చెప్పారు. రాష్ట్ర పురపాలక పట్టణాభివృద్ధి శాఖ మంత్రి పి.నారాయణ మాట్లాడుతూ

## ఫిబ్రవరి 7, 8 తేదీల్లో

# కొండవీడు ఉత్సవాలు

**జిల్లా కలెక్టర్ కృతిక శుక్లా**

నరసరావు పేట రూరల్ మేజర్ న్యూస్ :జిల్లా ప్రముఖ పర్యాటక కేంద్రం కొండవీడు కోట ఖ్యాతి రాష్ట్రం నలుమూలలా వ్యాపించేలా ఫిబ్రవరి 7,8 తేదీల్లో అట్టహాసంగా కొండవీడు ఉత్సవాలు నిర్వహించనున్నామని జిల్లా కలెక్టర్ కృతిక శుక్లా వెల్లడించారు. కొండవీడు ఫెస్ట్ నిర్వహణకు త్రిసభ్య కమిటీ ఏర్పాటు చేసి, నోడల్ అధికారిగా జిల్లా అటవీ శాఖ అధికారి కృష్ణ ప్రియను నియమించారు. శనివారం మధ్యాహ్నం స్థానిక కలెక్టర్ క్యాంపు కార్యాల యంలో జిల్లా అధికారులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఉత్సాహపూరిత వాతావరణంలో ఫెస్ట్ నిర్వహించేలా ఏర్పాట్లు చేయాలన్నారు. ఆహ్లాదకరమైన సాంస్కృతిక కార్యక్రమాలు, పర్యాటకుల సంఖ్యకు తగినవిధంగా ఫుడ్ కోర్ట్ లు, స్టాల్స్, త్రాగునీరు, టాయిలెట్లు ఏర్పాటు చేయాలన్నారు. కొండవీడు కోటకు ఫిరంగిపురం, నాదెండ్ల, వంకాయలపాడుల నుంచి

వివరాలు 2లో...





మిగతా 2 లో..

## మారిషస్ అధ్యక్షునికి ఘన స్వాగతం పలికిన కలెక్టర్ ఏ.తమీమ్ అన్సారియా

## సావిత్రిబాయి పూలే

# ఆశయ సాధనే లక్ష్యం

**రాష్ట్ర బీసీ సంక్షేమ శాఖ మంత్రి సవిత**

గుంటూరు కలెక్టరేట్ మేజర్ న్యూస్: అణగారిన వర్గాల ఆశా జ్యోతి సావిత్రిభాయి పూలే స్ఫూర్తితో కూటమి ప్రభుత్వం పాలన సాగిస్తోందని రాష్ట్ర బీసీ, ఈడబ్ల్యూఎస్ సంక్షేమ, చేనేత, జౌళి శాఖ మంత్రి ఎస్.సవిత తెలిపారు. ఆమె ఆశయాల సాధనే లక్ష్యంగా సంక్షేమ పథకాలు అమలు చేస్తున్నామన్నారు. సావిత్రభాయి పూలే జయంతి సందర్భంగా తాడేపల్లిలోని క్యాంపు కార్యాలయంలో ఆమె చిత్రపటానికి మంత్రి సవిత



# భారతదేశంలో డిజిటల్ అరెస్ట్ అనే వ్యవస్థ లేదు





> 2025 సంవత్సరంలో దేశవ్యాప్తంగా 71,500 కు పైగా ఆన్‌లైన్ మోసాల కేసులు నమోదయ్యాయని, డిజిటల్ లావాదేవీల్లో వ్యక్తిగత సమాచారం గోప్యత అత్యంత కీలకమని పేర్కొన్నారు. ప్రతి విద్యార్థికి భారత రాజ్యాంగం, చట్టాలపై ప్రాథమిక అవగాహన అవసరమని, రోజువారీ డిజిటల్ కార్యకలాపాల్లో జాగ్రత్తలు పాటించాలని సూచించారు.

2 లో

గుంటూరు రూరల్, మేజర్ న్యూస్: సైబర్ మోసాలపై ప్రజల్లో అవగాహన కల్పించాల్సిన బాధ్యత విద్యార్థులదేనని, భారతదేశంలో 'డిజిటల్ అరెస్ట్' అనే వ్యవస్థ లేదని, సైబర్ నేరగాళ్లు ప్రజలను భయపెట్టి మోసాలకు పాల్పడుతున్నారని సుప్రీం కోర్ట్ ఆఫ్ ఇండియా, ఆంధ్రప్రదేశ్ & తెలంగాణ హైకోర్టుల అడ్వకేట్ నర్రా శ్రీనివాసరావు పేర్కొన్నారు. స్థానిక చౌడవరంలోని ఆర్.వి.ఆర్ & జె.సి. ఇంజనీరింగ్ కళాశాలలో కళాశాల సోషల్ మీడియా కమిటీ మరియు కాన్ఫెడరేషన్ ఆఫ్ ఇండియన్ ఇండస్ట్రీస్ - ఇండియన్ ఉమెన్ నెట్‌వర్క్ సంయుక్త



## నరసరావుపేట ఇంజనీరింగ్ కళాశాలలో

# మత్తుపదార్థాల నిరోధంపై అవగాహన

నరసరావుపేట రూరల్ మేజర్ న్యూస్ : నరసరావుపేట ఇంజినీరింగ్ కాలేజ్ లో పోలీస్ శాఖ ఆధ్వర్యంలో మత్తుపదార్థాల నిరోధం, అక్రమ రవాణా మరియు సైబర్ నేరాలపై శనివారం అవగాహన కార్యక్రమం విజయవం తంగా నిర్వహించబడిందని

వివరాలు 2లో...

# సమగ్ర అభివృద్ధి దిశగా కూటమి ప్రభుత్వం

మొదటి పేజీ తరువాయి





పురపాలక సంఘాల్లో వస్తున్న ఆదాయం అచ్చటనే ఖర్చు చేసే విధంగా ప్రభుత్వం ఆదేశాలు జారీ చేసిందన్నారు. రూ.8,500 కోట్లు అమృత్ 2.0 లో మంజూరు కాగా, రూ.650 కోట్లు గుంటూరుకు మంజూరు చేయడం జరిగిందని చెప్పారు. దేశానికి వచ్చిన పెట్టుబడులలో 25 శాతం పెట్టుబడులు రాష్ట్రానికి వచ్చిందన్నారు. పరిశ్రమలు వస్తె యువతకు ఉపాధి అవకాశాలు వస్తాయన్నారు.శాసన సభ్యులు డా.బూర్ల రామాంజనేయులు మాట్లాడుతూ ఆరు సంవత్సరాలు సుదీర్ఘ నిరీక్షణ తర్వాత తిరిగి చంద్ర బాబు నాయుడు నాయకత్వంలో కల సాకారం అయిందన్నారు. నగర మేయర్ కోవెలమూడి రవీంద్ర మాట్లాడుతూ రూ.625 కోట్లు అమృత్ క్రింద గుంటూరు నగర అభివృద్ధికి నిధులు మంత్రి విడుదల చేయించాలన్నారు. నగరంలో ఐదు ఫ్లై ఓవర్ లు ఉన్నాయని, వీటిలో మూడు ఫ్లై ఓవర్ లకు కేంద్ర మంత్రి చర్యలు తీసుకున్నారని చెప్పారు. రూ.48 కోట్లతో ఇన్నర్ రింగ్ రోడ్డు పనులు జరుగుతాయన్నారు. గత ఆరు నెలల కాలంలో రూ.550 కోట్లులో రూ.3 వందల కోట్లు ఖర్చు చేశామన్నారు. శాసన సభ్యులు నసీర్ అహ్మద్ మాట్లాడుతూ కూటమి నాయకత్వంలో అభివృద్ధికి అడుగులు పడుతుందన్నారు. మంచి విజన్ ఉన్న నాయకుడు ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అన్నారు. శాసన సభ్యులు గల్లా మాధవి మాట్లాడుతూ గుంటూరు పశ్చిమ నియోజక వర్గంలో అనేక అభివృద్ధి కార్యక్రమాలు చేపడుతున్నామని ఇందుకు పురపాలక శాఖ మంత్రి సహకారం మరువలేనిది అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ ఏ తమీమ్ అన్సారియా, గుంటూరు నగర పాలక సంస్థ కమిషనర్ పులి శ్రీనివాసులు., కాల వెంకటేశ్వర రావు, ప్రత్తిపాడు ఎమ్మెల్యే బూర్ల రామాంజనేయులు, గుంటూరు నగర మేయర్ కోవెలమూడి నాని , డి.సి.సి.బి చైర్మన్ మక్కిన మల్లికార్జున రావు, వడ్డెర కార్పొరేషన్ చైర్మన్ మల్లెల ఈశ్వర్, హజ్ కమిటీ చైర్మన్ హసన్ భాషా, జాయింట్ కలెక్టర్ అసుతోష్ శ్రీవాస్తవ్, డీఆర్ఓ షేక్ ఖజావలి, ఆర్డీఓ శ్రీనివాస్, డైరెక్టర్ ఆఫ్ సర్వే అండ్ సెటిల్మెంట్ కూర్మనాథ్, ప్రజాప్రతినిధులు, అధికారులు, స్థానిక నాయకులు, పెద్ద సంఖ్యలో ప్రజలు పాల్గొన్నారు.

# సావిత్రిబాయి పూలే ఆశయ సాధనే లక్ష్యం

మొదటి పేజీ తరువాయి

పూల మాలలు వేసి ఘన నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ, సావిత్రిబాయి పూలే గొప్ప సంఘ సంస్కర్త, సామాజిక విప్లవకారిణి అని కొనియాడారు. సావిత్రిభాయిపూలే ఆశయ సాధనే లక్ష్యంగా టీడీపీ ప్రభుత్వాలు సంక్షేమ పథకాలు అమలు చేస్తున్నాయన్నారు. అన్న ఎన్టీఆర్ మహిళలకు ఆస్తిలో హక్కు కల్పించారన్నారు. బడుగు, బలహీన వర్గాలతో పాటు మహిళలకు రాజ్యాధికారంలో భాగస్వామ్యం చేశారన్నారు. మహిళలకు ఉన్నత విద్యే లక్ష్యంగా మహిళా యూనివర్శిటీని నెలకొల్పారన్నారు. అన్న ఎన్టీఆర్ స్ఫూర్తితో పాలన సాగిస్తున్న సీఎం చంద్రబాబు నాయుడు మహిళలకు రాజకీయ, ఆర్థిక భరోసా కలిగించేలా కీలక నిర్ణయాలు తీసుకున్నారన్నారు. విద్య, ఉద్యోగావకాశాల్లో మహిళలకు 33.33 శాతం రిజర్వేషన్లు ఇచ్చిన ఘనత కూడా సీఎం చంద్రబాబుదేనన్నారు. స్థానిక సంస్థల్లోనూ 34 శాతం రిజర్వేషన్లు కల్పించారన్నారు. బాలిక విద్య కోసం తల్లికి వందనం పథకం అమలు చేసి, ఇంట్లో ఎందరు పిల్లలుంటే అందరికీ ఈ పథకాన్ని వర్తింపజేశారన్నారు. మహిళల పేరున రేషన్ కార్డులు, ఇళ్ల పట్టాలు అందజేశారన్నారు. ప్రతి ఇంటి నుంచి మహిళా పారిశ్రామిక వేత్తను తయారు చేయాలన్న లక్ష్యంతో ఎంఎస్ఎంఈ పార్కుల్లో స్త్రీలకు అవకాశమిస్తున్నారన్నారు. సావిత్రిబాయి పూలే ఆశయాల సాధనే లక్ష్యంగా సంక్షేమ పథకాలు అమలు చేస్తున్నారని, ఈ కార్యక్రమంలో భట్రాజుల కార్పొరేషన్ చైర్మన్ సరికొండ వెంకటేశ్వర రాజు, కూటమి నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# నరసరావుపేట ఇంజనీరింగ్ కళాశాలలో మత్తుపదార్థాల నిరోధంపై అవగాహన

మొదటి పేజీ తరువాయి



కళాశాల వైస్ చైర్మన్ మిట్టపల్లి చక్రవర్తి తెలిపారు. ఈ కార్యక్రమానికి ప్రధాన అతిథిగా ట్రెయినీ డీఎస్పీ జయ కృష్ణ పాల్గొని, సైబర్ నేరాలపై విద్యార్థులు తమ తల్లిదండ్రులకు కూడా అవగాహన కల్పించా లని సూచించారు. సైబర్ నేరాలకు సంబంధించి సహాయం కోసం టోల్ ఫ్రీ నెంబర్ 1930 ను సంప్రదిం చాలని తెలిపారు. ఎం.వి. సుబ్బారావు, సీఐ నరస రావుపేట రూరల్ ట్రాఫిక్ సిఐ లోకనాథం, రూరల్ ఎస్ ఐ సీహెచ్. కిషోర్, పాల్గొని మాట్లాడుతూ రోడ్డు ప్రమాదాల వల్ల సుమారు 2.5 లక్షల మంది మృతి చెందగా, 12 లక్షల మందికిపైగా ప్రభావితు లయ్యారని వివరించారు. ట్రెయినీ డీఎస్పీ జయ కృష్ణ ని శాలువాతో సత్కరించి మెమెంటోను అందచేశారు. ఎన్ ఈ సి ప్రిన్సిపల్ ముఖ్య అతిథిని స్వాగతించి, ఇటువంటి ప్రజా ప్రయోజన అవగాహన కార్యక్ర మాన్ని ప్రారంభించిన పోలీస్ శాఖకు కృతజ్ఞత లు తెలిపారు. ఈ కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించినందుకు కళాశాల చైర్మన్ మిట్టపల్లి కోటేశ్వరరావు, మరియు సెక్రటరీ మిట్టపల్లి రమేష్, కళాశాల స్ ప్రోగ్రాం ఆఫీసర్ ఐ. శ్రీధర్ ను, వివిధ విభాగాధిపతులును విద్యార్థులను అభినందిం చారు.ఈ కార్యక్రమంలో 3వ సంవత్సరం బీ.టెక్ విద్యార్థులు పాల్గొన్నారు.

# శ్రీ శారదా నికేతన్ ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో డిఈఓ తనిఖీ



**గుంటూరు కలెక్టరేట్ మేజర్ న్యూస్:** గుంటూరు జిల్లా విద్యాశాఖ అధికారి డాక్టర్ షేక్ సలీం బాషా గుంటూరు గుంటూరు బ్రాడీపేట లోని శ్రీ శారదా నికేతన్ ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలను తనిఖీ చేశారు ఈ సందర్భంగా పాఠశాలలో ప్రాథమిక విద్యార్థులకు అమలవుతున్న 75 రోజుల జీఎఫ్ఎల్ ను పరిశీలించారు ఉపాధ్యాయులు ప్రతి విద్యార్థి స్ట్రీమ్ స్థాయి నుండి మౌంటెన్ స్థాయికి, మౌంటెన్ స్థాయి నుండి స్కై స్థాయికి వచ్చే విధంగా కృషి చేయాలని ఫిబ్రవరి నాటికి అందరు విద్యార్థులు స్కైస్థాయికి వచ్చే విధంగా కృషి చేయాలని ఈ విషయంలో ఎవరు రాజీ పడవద్దు అని ప్రతి విద్యార్థి కి చదవడం, వ్రాయటం వారి వారి స్థాయికి తగ్గే విధంగా ఉండాలని ఉపాధ్యాయులందరూ ప్రభుత్వ పాఠశాల పట్ల తల్లిదండ్రులకు నమ్మకం కలిగే విధంగా విద్యా బోధన చేయాలని, ప్రభుత్వ పథకాలు పాఠశాలలో చదువుతున్న ప్రతి విద్యార్థికి అందే విధంగా కృషి చేయాలని, ఇప్పటి నుండి తమ క్యాచ్ మెంట్ ఏరియాలో ఉన్న విద్యార్థులంద రూ పాఠశాలకు వచ్చే విధంగా ప్రణాళిక తయారు చేసుకోవాలని అన్నారు పాఠశాల విద్యార్థులతో కూర్చొని జి ఎఫ్ ఎల్ పనితీరును, ప్రభుత్వ పాఠశాలలో అమలవుతున్న ముస్తాబు కార్యక్రమంలో భాగంగా విద్యార్థినీ విద్యార్థుల చేతి గోళ్ళనుపరిశీలించి సంతృప్తి వ్యక్తం చేసి పాఠశాల ప్రధానోపాధ్యాయుడు హసన్ బేగ్ మరియు ఉపాధ్యాయులను అభినందించారు అనంతరం ఈ పాఠశాల ఆవరణలో నిర్వహించబడుతున్న భవిత కేంద్రమును పరిశీలించి ఐ ఈ ఆర్ ఫి ఎస్ జియోథెరపిస్ట్ ల సమావేశ ఏర్పాటు చేశారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సి డబ్ల్యూ ఎస్ ఎన్ విద్యార్థుల పట్ల ప్రేమ, జాలి, దయ కలిగి ఉండాలని వారు భవిష్యత్తులో వారి పని వారు చేసుకునే విధంగా తయారు చేయాలని, రాష్ట్ర ప్రభుత్వం కూడా ఇలాంటి విద్యార్థుల కొరకు అనేక వసతులు కల్పిస్తుందని అన్నారు ఈ కార్యక్రమంలో పాల్గొన్న ఏపీసి పద్మావతి మాట్లాడుతూ ఇలాంటి విద్యార్థులకు ఆటపాటల ద్వారా విద్యాబోధన చేయాలని, భవిత కేంద్రానికి విద్యార్థులుఆసక్తిగా వచ్చే విధంగా కృషి చేయాలని ఎప్పుడూ తల్లిదండ్రుల సహకారం తీసుకోవాలన్నారు

# ఘనంగా చదువుల తల్లి సావిత్రీ బాయి పూలే జయంతి వేడుకలు



**గుంటూరు కలెక్టరేట్ మేజర్ న్యూస్:** "చదువుల తల్లి సావిత్రీ బాయ్ పూలే జయంతి వేడుకలు ఘనంగా జరిపిన దళిత బహుజన ఫ్రంట్." చదువుల తల్లి సావిత్రీ బాయ్ పూలే ఆధునిక భావాలతో దేశంలోనే తొలి మహిళ ఉపాధ్యాయురాలుగా బాలికల పాఠశాల స్థాపించి స్త్రీల విద్య, వికాసం కోసం కృషి చేసిన సామాజిక పరివర్తనోద్యమ నేత అని దళిత బహుజన ఫ్రంట్ వ్యవస్థాపక అధ్యక్షుడు కొరివి వినయ కుమార్ కొనియాడారు. కుల, పురుషాధిపత్య వ్యవస్థలకు వ్యతిరేకంగా తన భర్త మహాత్మ జ్యోతి రావు పూలే తో కలిసి దళిత బహుజనల విముక్తి కోసం 1851లో 18 విద్యాలయాలు , మూఢనమ్మకాలకు, అంటరాని తనానికి వ్యతిరేకంగా సత్య సోదక్ సమాజ్ ఉద్యమాన్ని నడిపిన ధన్య జీవి అని వినయ్ కుమార్ ఆమె జీవిత విశేషాలు తెలియచేశారు.జనవరి 3 న శనివారం ఉదయం గుంటూరు డిబీఎఫ్ కార్యాలయంలో సావిత్రీ బాయ్ పూలే 195 వ జయంతి వేడుకలను జిల్లా అధ్యక్షులు భూపతి సునీల్ కుమార్ అధ్యక్షతన జరిగింది. ఈ జయంతి కార్యక్రమంలో డిబీఎఫ్, వివిధ సంఘాల నేతలు పొందుగల ప్రకాష్, వాల్మీకి శ్రీనివాసరావు, డి . చంద్ర నాయక్,జాగు మారుతి కుమార్, పిల్లి రమేష్, మిక్కిలి సురేష్, షేక్ సత్తార్, పాలకాయల వెంకట్ , షేక్ నాగూర్ బాబు బి . చంద్ర శేఖర్ నాయక్ లు పాల్గొన్నారు.

# ఫిబ్రవరి 7, 8 తేదీల్లో కొండవీడు ఉత్సవాలు

మొదటి పేజీ తరువాయి

రహదారులకు మరమ్మతులు చేపట్టాలన్నారు. గత ఉత్సవాలలో పర్యాటకులను ఆకర్షించిన హెలి రైడ్, బోటింగ్ వంటి కార్యక్రమాలకు అదనంగా కార్యక్రమాలు రూపొందించాలని ఈవెంట్ మేనేజర్ను ఆదేశించారు. జిల్లా అటవీ అధికారి కృష్ణప్రియ, డిఆర్వో మురళి, ఆర్డీవో మధులత, డిపీఓ నాగేశ్వర్ నాయక్ తదితరులు పాల్గొన్నారు.

# భారతదేశంలో డిజిటల్ అరెస్ట్ అనే వ్యవస్థ లేదు

మొదటి పేజీ తరువాయి

సహకారంతో నిర్వహించిన "డిజిటల్ సేఫ్టీ 101: గార్డింగ్ ఎగైనెస్ట్ ఆన్లైన్ స్కామ్స్" అనే అవగాహన కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిధిగా హాజరై, ఆన్‌లైన్ మోసాలు, సైబర్ నేరాల స్వరూపం, డిజిటల్ లావాదేవీల్లో తీసుకోవాల్సిన జాగ్రత్తలు, చట్టపరమైన రక్షణలు వంటి అంశాలపై సమగ్ర అవగాహన కల్పించారు. సైబర్ నేర సమస్యలు ఎదురైతే సైబర్ క్రైమ్ టోల్ ఫ్రీ నెంబర్ 1930 లేదా పోలీస్ ఎమర్జెన్సీ నెంబర్ 100ను సంప్రదించాలని తెలిపారు. సైబర్ నేరాల నియంత్రణ దిశగా విద్యార్థులు నూతన సాంకేతిక పరిజ్ఞానాన్ని ఉపయోగించి సామాన్యులకు ఉపయోగపడే వినూత్న ఆలోచనలు చేయాలని కళాశాల అధ్యక్షులు డా. రాయపాటి శ్రీనివాస్, ఉపాధ్యక్షులు జాగర్లమూడి మురళీమోహన్, డా. జగదీష్ కె. సూచించారు. విద్యార్థులకు చట్టాలపై అవగాహన కల్పించేందుకు అడ్వకేట్ నర్రా శ్రీనివాసరావు ముందుకు రావడం సామాజిక బాధ్యతకు నిదర్శనమని కళాశాల సెక్రటరీ & కరెస్పాండెంట్ రాయపాటి గోపాల కృష్ణ, ట్రెజరర్ డా. కొండబోలు కృష్ణ ప్రసాద్ అభినందించారు.ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ డా. కొల్లా శ్రీనివాస్, అకడమిక్ అండ్ ఆర్&డి డైరెక్టర్ డా. కె. రవీంద్ర, డైరెక్టర్ ఫైనాన్స్ & అడ్మినిస్ట్రేషన్ డా. ఎన్.వి. శ్రీనివాస రావు, ఆంధ్రప్రదేశ్ చాప్టర్ చైర్‌వుమన్, అవేరా ఎలక్ట్రిక్ స్కూటర్ సహ-వ్యవస్థాపకురాలు చందిని చందన, ప్రోగ్రాం కన్వీనర్ డా. కె.స్వర్ణశ్రీ తదితరులు పాల్గొన్నారు.

# మారిషస్ అధ్యక్షునికి ఘన స్వాగతం పలికిన కలెక్టర్ ఏ.తమీమ్ అన్సారియా

మొదటి పేజీ తరువాయి

**గుంటూరు, జిల్లా పరిషత్ మేజర్ న్యూస్ :** గుంటూరు విచ్చేసిన మారిషస్ అధ్యక్షులు ధరమ్ బీర్ గోకుల్ కు ఘన స్వాగతం లభించింది. సతీ సమేతంగా విచ్చేసిన మారిషస్ అధ్యక్షులకు గుంటూరు ఐ.టి.సి హోటల్ వద్ద జిల్లా కలెక్టర్ ఏ.తమీమ్ అన్సారియా, పోలీస్ సూపరింటెండెంట్ వకుల్ జిందాల్ ఘన స్వాగతం పలికారు. 4వ తేదీ ఉదయం 10.30 గంటలకు బొమ్మిడాల నగర్ శ్రీ సత్య సాయి స్పిరిట్యుయల్ ట్రస్ట్ లో ఆంధ్ర సారస్వత పరిషత్తు నిర్వహిస్తున్న మూడవ ప్రపంచ తెలుగు మహాసభలలో మారిషస్ అధ్యక్షులు పాల్గొంటారు. ఈ కార్యక్రమంలో అదనపు ఎస్పీ హనుమంతు, రెవిన్యూ డివిజనల్ అధికారి శ్రీనివాస రావు, డిప్యూటీ కలెక్టర్ శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు. మారిషస్ అధ్యక్షులు ధరమ్ బీర్ గోకుల్ ఈ నెల 4వ తేదీ ఉదయం 10.30 గంటలకు బొమ్మిడాల నగర్ శ్రీ సత్య సాయి స్పిరిట్యుయల్ ట్రస్ట్ లో ఆంధ్ర సారస్వత పరిషత్తు నిర్వహిస్తున్న మూడవ ప్రపంచ తెలుగు మహాసభలలో పాల్గొంటారు. ఒడిశా గవర్నర్ డా.కంభంపాటి హరిబాబు 3వ తేదీ సాయంత్రం 4.45 గంటలకు ప్రపంచ తెలుగు మహాసభలలో పాల్గొన్నారు.5వ తేదీన రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఉదయం 10.30 గంటలకు ప్రపంచ తెలుగు మహాసభలలో పాల్గొననున్నారు.రాష్ట్ర శాసన సభ స్పీకర్ చింతకాయల అయ్యన్న పాత్రుడు 3వ తేదీ ఉదయం 9.30 గంటలకు ప్రపంచ తెలుగు మహాసభలలో పాల్గొననున్నారు.సుప్రీమ్ కోర్టు న్యాయమూర్తి జస్టిస్ పమిడిఘంటమ్ శ్రీ నరసింహా 3వ తేదీన పాల్గొంటున్నారు.

# సావిత్రిబాయి పూలే ఆశయాలు ప్రతి ఆడపిల్లకు ఆదర్శం: ఎమ్మెల్యే గళ్ళా మాధవి



**గుంటూరు కలెక్టరేట్ మేజర్ న్యూస్:** గుంటూరు పశ్చిమ నియోజకవర్గ టీడీపీ కార్యాలయంలో సావిత్రిబాయి పూలే జయంతి సందర్భంగా ఎమ్మెల్యే గళ్ళా మాధవి పార్టీ నేతలు, కార్యకర్తలతో కలిసి ఆమె చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పిం చారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే గళ్ళా మాధవి మాట్లాడుతూ సావిత్రిబాయి పూలే జ్యోతిరావు పూలే సహచరిణిగా మాత్రమే కాకుండా, భారతదేశ తొలి మహిళా ఉపాధ్యాయురాలిగా, మహిళా విద్యకు మార్గదర్శకురాలిగా చిరస్మరణీయులని, ప్రతి ఆడపిల్ల తప్పనిసరిగా గుర్తుంచుకోవాల్సిన గొప్ప వ్యక్తి సావిత్రిబాయి పూలే అని ఎమ్మెల్యే గళ్ళా మాధవి పేర్కొన్నారు. ఆనాటి సమాజంలో కులవివక్ష, మతవివక్ష, మూఢాచారాలు, బాల్యవివాహాలు, సతీ వంటి అనేక అవరోధాలు ఉన్న సమయంలో ఆడపిల్ల చదవాలి, చదువు విముక్తికి మార్గం అనే ఆశయంతో సావిత్రిబాయి పూలే ముందడుగు వేశారని గుర్తు చేశారు. చిన్నప్పుడే చదువు అవకాశం లేకపోయినా, వివాహానంతరం జ్యోతిరావు పూలే గారి ప్రోత్సాహంతో చదువుకుని ఉపాధ్యాయురాలిగా మారి, వేలాది ఆడపిల్లల జీవితాల్లో వెలుగు నింపారని ఎమ్మెల్యే గళ్ళా మాధవి తెలిపారు. పాఠశాల తలుపులు తెరవడానికి వెళ్తూ అవమానాలు, బురదజల్లులు, రాళ్ల దాడులు ఎదుర్కొన్నప్పటికీ వెనకడుగు వేయకుండా, మరో చీర బ్యాగులో పెట్టుకుని మరీ ధైర్యంగా తన కర్తవ్యాన్ని కొనసాగించిన అపార సంకల్పశక్తి సావిత్రిబాయి పూలే గొప్పతనమని ఎమ్మెల్యే పేర్కొన్నారు.ఏ ఆడపిల్ల వెనకబాటుకు గురికాకూడదనే దృఢనిశ్చయంతో ఆమె సాగించిన పోరాటమే నేటి మహిళా విద్యకు పునాది అని అన్నారు. శనివారం సమాజంలో మహిళలు అన్ని రంగాల్లో ముందుకు వస్తున్నా, ఇంకా కొన్ని చోట్ల వివక్ష కొనసాగుతోందని, దాన్ని పూర్తిగా నిర్మూలించాల్సిన బాధ్యత మనందరిపై ఉందని ఎమ్మెల్యే తెలిపారు. నేటి కాలంలో మహిళలు అంతరిక్షం వరకు వెళ్లగలుగుతు న్నారంటే, సావిత్రిబాయి పూలే వంటి మహోన్నతుల కృషి ఫలితమేనని అన్నారు. గొప్ప కవయిత్రి, గొప్ప భావజాలం కలిగిన సావిత్రిబాయి పూలేకి జయంతి సందర్భంగా ఘన నివాళులర్పించే అవకాశం లభించడం తమ అదృష్టమని, ఆమె ఆశయాలను ముందుకు తీసుకెళ్లడమే నిజమైన నివాళి అని ఎమ్మెల్యే గళ్ళా మాధవి పేర్కొన్నారు.

# పుష్పగుచ్ఛాలకు బదులు పుస్తకాలు

**- జిల్లా కలెక్టర్ ఏ.తమీమ్ అన్సారియా**



**గుంటూరు, కలెక్టరేట్ మేజర్ న్యూస్:** జిల్లా కలెక్టర్ ఏ.తమీమ్ అన్సారియా ఇచ్చిన పిలుపు సాకారమైంది. శుభాకాంక్షలు చెప్పడానికి వచ్చే వారు పుష్పగుచ్ఛాలకు బదులుగా పుస్తకాలను బహుకరించా లని ఆమె కోరగా జిల్లా అధికారులు ఆ పిలుపును స్ఫూర్తిగా తీసుకున్నారు. కలెక్టరేట్‌లో నిర్వహించిన నూతన సంవత్సర వేడుకల్లో జిల్లాలోని వివిధ శాఖల అధికారులు కలెక్టర్ కి పుస్తకాలతో శుభాకాంక్షలు తెలిపారు. ఈ క్రమంలో నోట్ పుస్తకాలు, పెన్నులు, పరీక్షల ప్యాడ్ లు, జామెంట్రీ బాక్సులు, దుప్పట్లు అందించారు. విద్యార్థులకు చేరనున్న జ్ఞాన నిధి అధికారుల నుంచి అందిన ఈ పుస్తకాలను సద్వినియోగం చేస్తామని ఈ సందర్భంగా కలెక్టర్ తెలిపారు. వీటిని వివిధ ప్రభుత్వ వసతి గృహాల విద్యార్థులకు పంపిణీ చేస్తారు. "పుష్పగుచ్ఛాలు కొద్దిసేపటికే వాడిపోతాయి, కానీ పుస్తకాలు ఎందరో విద్యార్థుల భవిష్యత్తును తీర్చిదిద్దుతాయి. ఈ సంప్రదాయం విద్యార్థులలో పఠనాసక్తిని పెంపొందిస్తుంది." అని కలెక్టర్ అభిప్రాయ పడ్డారు. పర్యావరణానికి మేలు చేస్తూ, విద్యార్థుల విద్యాభివృద్ధికి తోడ్పడేలా కలెక్టర్ తీసుకున్న ఈ నిర్ణయంపై సర్వత్రా ప్రశంసలు వ్యక్తమవుతున్నాయి.

# ఘనంగా ప్రారంభమైన ఆంధ్రప్రదేశ్ హిస్టరీ కాంగ్రెస్ సమావేశాలు




**పెదకాకాని మేజర్ న్యూస్ :** ఒక జాతి గొప్పతనం ఆ జాతి చరిత్రపై ఆధారపడి ఉంటుందని, చరిత్ర సాక్ష్యాలైన శాసనాలు శిల్పాలు పత్రాలను రక్షించుకోవాల్సిన బాధ్యత మనపై ఉందని అవనిగడ్డ శాసనసభ సభ్యులు మండలి బుద్ధ ప్రసాద్ అన్నారు. వాసిరెడ్డి వెంకటాద్రి ఇంటర్నేషనల్ టెక్నలాజికల్ విశ్వవిద్యాలయం నందు రెండు రోజులపాటు జరగనున్న ఆంధ్రప్రదేశ్ హిస్టరీ కాంగ్రెస్ 48వ వార్షిక సమావేశాలని మండలి బుద్ధ ప్రసాద్ ముఖ్యఅతిథిగా హాజరై ప్రారంభించారు. ఈ సందర్భంగా బుద్ధ ప్రసాద్ మాట్లాడుతూ చరిత్ర పాత్రను మనం ఎప్పటికీ విస్మరించకూడదని చరిత్ర తెలుసుకోవడం ద్వారా గతంలో జరిగిన తప్పులను మనం చేయకూడదన్న ఆలోచన వస్తుందని అన్నారు. హిస్టరీ కాంగ్రెస్ మహోత్తర చరిత్ర గల సంస్థ అని ఈ సమావేశాలు కొత్త ఆలోచనకు, కొత్త దృష్టికి నాంది అవుతుందని తెలిపారు. రాష్ట్రవిభజనల ద్వారా మన చరిత్ర చాలా నష్టపోయిందనీ ఆంధ్రప్రదేశ్ చరిత్రకు సంబంధించి తమిళనాడు, తెలంగాణ రాష్ట్రాలలో ఉన్న పురావస్తు వస్తువులు, శిల్పాలు , శాసనాలు, నాణేలు, తాళపత్ర గ్రంథాలు, రాత ప్రతులను మనం ఇప్పటికీ పూర్తి స్థాయిలో తెచ్చుకోలేకపోయామన్న అనేదన వ్యక్తం చేశారు. చరిత్ర పట్ల జాతిలో చైతన్యం వస్తే అభివృద్ధి దానంతట అదే జరుగుతుందని అన్నారు. నేను తెలుగువాడిని నా జాతి తెలుగు జాతి అనే విధంగా ప్రజలలో చరిత్రకారులు చైతన్యం తేవాలని. సాంకేతిక, వైద్య విద్యాలయాలలో కూడా హిస్టరీ సబ్జెక్ట్ ఉండాలని అన్నారు. గూడూరులో నిర్వహించిన 47వ వార్షిక సమావేశాల లో సమర్పించిన పరిశోధనా పత్రాల సంపుటిని హిస్టరీ కాంగ్రెస్ వ్యవస్థాపక సభ్యులు ఆచార్య వకుళాభరణం రామకృష్ణ, అధ్యక్షులు బి. కేశవనారాయణ, ప్రధాన కార్యదర్శి డావ మొవ్వా శ్రీనివాసరెడ్డిలతో కలసి మండలి బుద్ధ ప్రసాద్ ఆవిష్కరించారు. అనంతరం ఈ సమావేశాలకు హాజరైన 150 మంది చరిత్రపరిశోధకులు ప్రాచీన, మధ్య, ఆధునిక యుగాల చరిత్ర విభాగాల కీలక ఉపన్యాసాలు మరియు చారిత్రక రచనా విధానం స్థానిక చరిత్ర విభాగాలపై పరిశోధనా పత్రాలను ఆచార్య పిసి వెంకటసుబ్బయ్య, ఈ.ఎస్. ఎమ్ ప్రసాద్. కె. గంగయ్య, బెల్లంకొండ రమేష్ చంద్రబాబు అధ్యక్షతన అందించారు. కేంద్ర విశ్వవిద్యాలయం హైదరాబాద్ హిస్టరీ అధ్యాపకురాలు ప్రొఫె అలోకా పరాశర్ శేస్ 6 నుండి 14వ శతాబ్దంలో జరిగిన గ్రామీణ సామాజిక, ఆర్థిక పరిణామాల గురించి మామిడిపూడి వెంకట రంగయ్య 22వ స్మారక ఉపన్యాసంతో తొలిరోజు సమావేశాలు ముగించారు. ఈ సందర్భంగా ఈశ్వర వరప్రసాద పరిషత్తు సహకారంతో కోకా విజయలక్ష్మి నృత్య దర్శకత్వంలో ప్రదర్శించిన తెలుగు ప్రశస్తి నృత్య రూపకం ఆహుతులను విశేషంగా అలరించింది. ఈ కార్యక్రమంలో రిజిస్ట్రార్ వై. మల్లికార్జున రెడ్డి, హిస్టరీ కాంగ్రెస్ పూర్వ అధ్యక్షులు ఆచార్య ఏ.ఆర్,.రెడ్డి, వివిఐటియూ పబ్లికేషన్ డివిజన్ సంధానకర్త మోదుగుల రవికృష్ణ హాజరయ్యారు.

# విద్యార్థినీ, విద్యార్థులకు ప్లేటు, గ్లాసులు పంపిణీ

**పెదకూరపాడు, మేజర్ న్యూస్ :** కాశిపాడు ఎంపీపీ హెచ్ డబ్ల్యు పాఠశాల నందు ప్లేట్లు, గ్లాసులు,వాటర్ బాటిల్స్ విద్యార్థిని విద్యార్థులకు మండల విద్యాశాఖ అధికారి సత్యనారాయణ చేతుల మీదుగా అందించారు.జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల 75 తాళ్లూరు ప్రధానోపాధ్యాయులు అన్నపురెడ్డి శ్రీనివాస్ రెడ్డి పాల్గొన్నారు.30 మంది విద్యార్థినీ, విద్యార్థులకు ప్లేటు, గ్లాసు,వాటర్ బాటిల్స్ ఆ పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు సుజాత కుమార్తె అల్లుడు (లండన్) నరేష్ మౌనిక విద్యార్థులకు ఉచితంగా సమకూర్చారు మండల విద్యాశాఖ అధికారి మాట్లాడుతూ నరేష్ మౌనిక విద్యా ర్థులకు అవసరమైన వస్తువులను ఇచ్చినందుకు వారిని అభినందించారు. శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ సమాజంలో గొప్ప వ్యక్తులు మాత్రమే సమాజ శ్రేయస్సు దానగుణం కలిగి ఉంటారని తెలియజేశారు. పాఠశాల చైర్మన్, ప్రధానోపాధ్యాయురాలు సుజాత, ప్రధానోపాధ్యా యులు సుబ్బారావు, ఉపాధ్యాయులు శివప్రసాద్, టీచర్స్,శివ, అంగనవాడి టీచర్, తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.



# నేటి దినపత్రిక సూర్య క్యాలెండర్‌ను ఆవిష్కరించిన ఎమ్మెల్సీ ఏసురత్నం



**గుంటూరు కలెక్టరేట్ మేజర్ న్యూస్:** గుంటూరు జిల్లా కేంద్రంలోని శాసనమండలి సభ్యులు చంద్రగిరి ఏసురత్నం గారి కార్యాలయంలో వారి చేతుల మీదుగా నేటి దినపత్రిక సూర్య 2026 క్యాలెండర్ ను శనివారం నేటి దినపత్రిక సూర్య రీజనల్ మేనేజర్ లక్ష్మీనారాయణ నేతృత్వంలో నేటి దినపత్రిక సూర్య గుంటూరు సిటీ జర్నలిస్టులు స్టాఫ్ రిపోర్టర్ సూర్య నాయక్(ఆర్‌డి) లక్కిరెడ్డి శ్రీనివాస్ రెడ్డి, తదితరులతో కలిసి ఆవిష్కరించుకోవడం జరిగింది.

# పిపిపికి వ్యతిరేకంగా 9న విజయవాడలో సామూహిక దీక్ష

**- ప్రభుత్వ మెడికల్ కళాశాలల పరిరక్షణ కమిటి**

**గుంటూరు కలెక్టరేట్ మేజర్ న్యూస్:** ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం నిర్మాణంలో ఉన్న 10 ప్రభుత్వ మెడికల్ కళాశాలలను పిపిపి విధానంలో ప్రైవేట్ పరం చేయడాన్ని నిరసిస్తూ జనవరి 9వ తేదీ శుక్రవారం ఉదయం విజయవాడ ధర్నా చౌక్ లో జరగనున్న సామూహిక నిరసన దీక్షలో రాజకీయ పార్టీలు, విద్యార్థి, యువజన సంఘాలు, దళిత, గిరిజన, బహుజన ప్రజా సంఘాలు పెద్ద ఎత్తున పాల్గొని జయప్రదం చేయాలని ప్రభుత్వ మెడికల్ పరిరక్షణ కమిటి రాష్ట్ర కన్వీనర్ డాక్టర్ ఆలా వెంకటేశ్వర్లు విజ్ఞప్తి చేశారు. ఈనెల 3వ తేదీ గుంటూరులోని జనచైతన్య వేదిక హాలులో జరిగిన మీడియా సమావేశంలో సామూహిక నిరసన దీక్ష పోస్టర్ ను ఆవిష్కరించారు. డాక్టర్ ఆలా వెంకటేశ్వర్లు ప్రసంగిస్తూ ప్రైవేట్ అంటేనే లాభాపేక్ష అని, పిపిపి విధానం విద్యార్థులు, రోగులపై భారాన్ని మోపుతుందన్నారు. శాసనమండలి మాజీ సభ్యులు కె. ఎస్.లక్ష్మణరావు ప్రసంగిస్తూ అత్యధిక అసమానతలున్న సమాజంలో విద్య, వైద్య రంగాలను ప్రైవేటీకరణ చేస్తే అసమానతలు మరింత పెరుగుతాయని తెలుపుతూ ప్రభుత్వ రంగంలోనే మెడికల్ కళాశాలలు కొనసాగాలన్నారు. జన చైతన్య వేదిక రాష్ట్ర అధ్యక్షులు, రాష్ట్ర కో - కన్వీనర్ వల్లంరెడ్డి లక్ష్మణరెడ్డి ప్రసంగిస్తూ రాష్ట్ర ప్రభుత్వం పిపిపి విధానాన్ని విరమిస్తున్నట్లు ప్రకటించకపోతే ఉద్యమాన్ని మరింత తీవ్రతరం చేస్తామని హెచ్చరించారు. దళిత బహుజన ఫ్రంట్ వ్యవస్థాపకులు, రాష్ట్ర కో - కన్వీనర్ కొరివి వినయ్ కుమార్ ప్రసంగిస్తూ ప్రజారోగ్యాన్ని మరింత బలోపేతం చేయాల్సిన రాష్ట్ర ప్రభుత్వం ప్రైవేటీకరణతో బలహీనపరిచే దిశగా నడుస్తుందని ప్రభుత్వం భేషజాలకు పోకుండా ప్రభుత్వ రంగంలోనే వైద్య కళాశాలలను కొనసాగించక పోతే ప్రజా కోర్టులో శిక్ష తప్పదన్నారు. ప్రముఖ విద్యావేత్త ప్రొఫెసర్ డి.ఎ.ఆర్ సుబ్రహ్మణ్యం, అభ్యుదయ రచయితల సంఘం జాతీయ అధ్యక్షులు పెనుగొండ లక్ష్మీనారాయణ, లంబాడి హక్కుల పోరాట సమితి రాష్ట్ర కార్య నిర్వాహక అధ్యక్షులు డి. చంద్ర నాయక్, ఎస్. ఆర్. శంకరన్ ప్రజా సంక్షేమ సంఘం వ్యవస్థాపకులు బత్తుల కోటేశ్వరరావు, బీసీ మహాజన సభ రాష్ట్ర అధ్యక్షులు ఉగ్గం సాంబశివరావు, జన చైతన్య వేదిక రాష్ట్ర ప్రధాన కార్యదర్శి టి. ధనుంజయ రెడ్డి పాల్గొని ప్రసంగించారు.



# సావిత్రి బాయి పూలే పోరాటం విద్యార్థులకు స్ఫూర్తిదాయకం

**- సిస్టర్ జి. నిర్మల జ్యోతి**



**మంగళగిరి, మేజర్ న్యూస్:** బాలికల విద్య కోసం సావిత్రి బాయి పూలే చేసిన పోరాటం నేటి విద్యార్థులకు స్ఫూర్తిదాయకమని సిస్టర్ నిర్మల జ్యోతి అన్నారు. మంగళగిరి -తాడేపల్లి నగరపాలక సంస్థ పరిధి ఆత్మకూరు నిర్మల ఫార్మసీ కళాశాలలో జాతీయ సేవా పథకం (ఎన్.ఎస్.ఎస్), సావిత్రిబాయి పూలే ఎడ్యుకేషనల్ ఛారిటబుల్ ట్రస్ట్ సంయుక్త ఆధ్వర్యంలో శనివారం సావిత్రిబాయి పూలే జయంతి వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా సావిత్రిబాయి పూలే చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం జరిగిన కార్యక్రమంలో కళాశాల కరస్పాండెంట్ రెవరెండ్ సిస్టర్ జి. నిర్మల జ్యోతి మాట్లాడుతూ... మహిళల విద్యాభివృద్ధికి కృషిచేసిన తొలి తరం మహిళా ఉద్యమకారిణి సావిత్రిబాయి పూలే అన్నారు. సమాజంలో ప్రతి సామాన్యుడికి, మహిళలకు చదువు ప్రాముఖ్యతను చాటి చెప్పిన వీరవనిత సావిత్రిబాయి పూలే అన్నారు. సమాజ చైతన్యం విద్య ద్వారానే సాధ్యపడుతుందని, మహిళలు విద్యను అభ్యసించి మహిళా ఉపాధ్యాయినులుగా అనేక రంగాల్లో చరిత్ర పుటల్లో తమదైన స్థానాన్ని సంపాదించుకున్నారని, అటువంటి వారిలో సావిత్రిబాయి పూలే మొదటి వారన్నారు. అందరూ మహిళా మణులు విద్య ద్వారా ఉపాధ్యాయులుగా అనేక రంగాల్లో ప్రథమ స్థానంలో ఉన్నారన్నారు. మహిళల చదువు, వారి అభ్యున్నతి మహిళా టీచర్ల గురించి, వారు విద్యను అభ్యసించి మరొకరికి విద్యాబోధన చెప్పవచ్చుని చెప్పిన వీరవనిత సావిత్రిబాయి పూలే అని గుర్తు చేశారు. కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ బి పాముల రెడ్డి మాట్లాడుతూ... సావిత్రిబాయి పూలే వేసిన మహిళా విద్యా పునాదులే నేటి సమాజ పురోగతికి మార్గదర్శకమన్నారు. విద్యార్థులు చదువుతోపాటు సేవాభావం, సామాజిక బాధ్యతను అలవర్చుకోవాలని సూచించారు. జాతీయ సేవా పథకం ప్రోగ్రామ్ అధికారి రేఖా నరేష్ బాబు మాట్లాడుతూ... డాక్టర్ గూడూరు సీతామహాలక్ష్మి ఆధ్వర్యంలో ఆర్థికంగా వెనుకబడిన విద్యార్థులకు, ముఖ్యంగా తల్లిదండ్రులను కోల్పోయిన వారికి విద్య కొనసాగించేందుకు ట్రస్ట్ ఆర్థిక సహాయం అందిస్తూ ఆదర్శంగా నిలుస్తోందని తెలిపారు. విద్యార్థుల మనోధైర్యాన్ని పెంపొందిస్తూ విద్యుత్ తోనే భవిష్యత్తు మార్పు సాధ్యమని ప్రయాణం ఇచ్చే విధంగా ట్రస్ట్ కార్యక్రమాలు కొనసాగుతున్నాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో సావిత్రిబాయి పూలే ఎడ్యుకేషనల్ చారిటబుల్ ట్రస్ట్ వ్యవస్థాపకురాలు డాక్టర్ గూడూరు సీతా మహాలక్ష్మి, నివేదిత ,స్ఫూర్తి, సిహెచ్ నాగేశ్వరరావు, ఎం రవి ల తోపాటు పలువురు అధ్యాపకులు, విద్యార్థులు, ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు పాల్గొన్నారు.

# ఘనంగా సావిత్రి బాయి పూలే జయంతి వేడుకలు



**దాచేపల్లి, మేజర్ న్యూస్:** భారత దేశం మొదటి మహిళా ఉపాధ్యాయురాలు, ప్రముఖ సంఘసంస్కర్త, కవయిత్రి సావిత్రి భాయి పూలే 195 వ జయంతి వేడుకలను శనివారం పల్నాడు జిల్లా దాచేపల్లి పట్టణం లో ఘనంగా నిర్వహించారు.మొదట ఉదయం 10 గంటలకు నారాయణపురం లోని వైసిపి కార్యాలయంలో సావిత్రి భాయి పూలే జయంతి సందర్భంగా ఆమె చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.ప్రముఖ సంఘ సంస్కర్త దేశంలో మొదటిసారిగా పేద, బడుగు వర్గాల కు విద్యనందించిన జ్యోతి రావు పూలే సతీమణి గా ఆయన చేస్తున్న సాంఘిక దురాచారాలను రూపుమాపేందుకు చేస్తున్న పోరాటం లో ఆయనకు అండగా నిలబడిన గొప్ప మహిళ మూర్తి గా అభివర్ణించారు.ఈ సందర్భంగా వేడుకల్లో పాల్గొన్న వారికి మిఠాయిలు పంచిపెట్టారు.అధేవిదంగా పట్టణ పరిధిలోని ఇరికేపల్లి మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల (ఎస్టీ) లో అక్కడి ఉపాధ్యాయులు సావిత్రి భాయి పూలే జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా పాఠశాల లో పనిచేస్తున్న మహిళ ఉపాధ్యాయురాలు అనురాధ ను దుశ్శాలువ తో ఘనంగా సన్మానించారు.దేశం లో మనువాదం పరిఢవిల్లుతున్న రోజుల్లో అసలు బడుగు, బలహీన వర్గాలు విద్య కు దూరంగా ఉన్న రోజుల్లో భారత దేశపు మొదటి సాంఘిక సంస్కర్త జ్యోతి రావు పూలే సతీమణి గా సావిత్రి భాయి పూలే ఆయన ద్వారా విద్య నేర్చుకొని అగ్రవర్ణాల నుండి ఎదురైనా అనేక అవమానాలను దిగమింగి మహిళలకు విద్య నేర్పిన మొదటి మహిళా గురువు గా చరిత్ర పుటల్లో నిలిచారని కార్యక్రమం లో పాల్గొన్న యూటీఎఫ్ జిల్లా కార్యదర్శి వట్టెపు నాగేశ్వరరావు సావిత్రి భాయి పూలే గొప్పతనాన్ని వివరించారు.అధేవిదంగా పట్టణంలోని మన్సుర్షాపేట ప్రభుత్వ ప్రాథమిక పాఠశాల పల్నాడు బలహీన వర్గాల ఐక్య వేదిక ఆధ్వర్యంలో పాఠశాల లోని మహిళ ఉపాధ్యాయురాళ్ళ ను దుశ్శాలువ, పూలమాలలతో ఘనంగా సన్మానించారు.ఈ కార్యక్రమాల్లో దాచేపల్లి మున్సిపల్ ఛైర్మన్ కొప్పుల సుబ్బమ్మ సాంబయ్య, ఎంపీపీ కందుల జాన్, షేక్ టామటా సుభాని, కోట కృష్ణ, దాచేపల్లి మున్సిపల్ వైస్ ఛైర్మన్ షేక్ ఖాదర్, పార్టీ సీనియర్ నాయకులు షేక్ జాకీర్ హుస్సేన్, మండల పరిషత్ వైస్ ఛైర్మన్ తండా అబ్దుల్ సత్తార్,ముశ్యం వెంకటేశ్వర్లు, కళ్యాణ్ నాయక్, పరిమి బాబు, మహిళ నాయకురాలు జయలక్ష్మి, ఉపాధ్యాయులు నాగెండ్ల యేషయ్య, గుండా శ్రీనివాసరావు, అంగన్వాడీ కార్యకర్త పద్మ, బలహీన వర్గాల ఐక్య వేదిక జిల్లా కార్యదర్శి,14వ వార్డు కౌన్సిలర్ షేక్ షరీఫ్, కోటేశ్వరరావు,మాశెట్టి పుల్లారావు,గద్దల వేదమణి, మహిళ కార్యదర్శి అనిత తదితరులు పాల్గొన్నారు.




## విజ్ఞాన్స్ యూనివర్సిటీ చీఫ్ లైబ్రేరియన్‌కు పీహెచ్‌డీ పట్టా

**గుంటూరు కలెక్టరేట్ మేజర్ న్యూస్:** గుంటూరు జిల్లా చేబ్రోలు మండలం వడ్లమూడిలోని విజ్ఞాన్స్ యూనివర్సిటీలో ఎన్టీఆర్ లైబ్రరీ చీఫ్ లైబ్రేరియన్‌గా విధులు నిర్వహిస్తున్న ఆచంట రజనీ కుమారి అనంతపురంలోని శ్రీకృష్ణదేవరాయ యూనివర్సిటీ నుంచి లైబ్రరీ అండ్ ఇన్ఫర్మేషన్ సైన్స్ విభాగంలో పీహెచ్‌డీ పట్టాను సాధించారు. ఈ విషయాన్ని విజ్ఞాన్స్ యూనివర్సిటీ వైస్ చాన్సలర్ కల్నల్ ప్రొఫెసర్ పీ. నాగభూషణ్ శనివారం వెల్లడించారు.ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో వైస్ చాన్సలర్ మాట్లాడుతూ, "ఇన్ఫర్మేషన్ నీడ్స్ అండ్ ఇన్ఫర్మేషన్ సీకింగ్ బిహేవియర్ ఆఫ్ ఫ్యాకల్టీ మెంబర్స్ ఆఫ్ విజ్ఞాన్స్ గ్రూప్ ఆఫ్ ఎడ్యుకేషనల్ ఇన్‌స్టిట్యూషన్స్ ఏ స్టడీ" అనే అంశంపై ఆచంట రజనీ కుమారి పరిశోధన నిర్వహించారని తెలిపారు. ఈ పరిశోధనకు శ్రీకృష్ణదేవరాయ యూనివర్సిటీ, లైబ్రరీ అండ్ ఇన్ఫర్మేషన్ సైన్స్ విభాగానికి చెందిన ప్రొఫెసర్ దాశరథి రవీందర్ మార్గదర్శకుడిగా వ్యవహరించారని తెలిపారు.పీహెచ్‌డీ పట్టా సాధించిన ఆచంట రజనీ కుమారిని విజ్ఞాన్స్ విద్యాసంస్థల ఛైర్మన్ డాక్టర్ లావు రత్తయ్య, వైస్ ఛైర్మన్ లావు శ్రీకృష్ణదేవరాయలు, వైస్ చాన్సలర్ కల్నల్ ప్రొఫెసర్ పీ. నాగభూషణ్, సీఈవో డాక్టర్ మేఘన కూరపాటి, రిజిస్ట్రార్ డాక్టర్ పీఎంవీ రావు, ఆయా విభాగాల డీన్లు, విభాగాధిపతులు, అధ్యాపకులు, లైబ్రరీ సిబ్బంది హృదయపూర్వకంగా అభినందించారు.

## నవరంగ్ కాంగ్రెస్ పార్టీ జాతీయ అధ్యక్షులు జలీల్‌పై అక్రమం కేసులకు నిరసనగా మార్చి 5న భారత్ బంద్




**గుంటూరు సిటీ మేజర్ న్యూస్ :** నవరం కాంగ్రెస్ పార్టీ జాతీయ అధ్యక్షులు షేక్ జలీల్ పై అక్రమంగా పెట్టిన కేసులకు నిరసనగా కేంద్రంలోని బిజెపి మినహా జాతీయ పార్టీలను కూడకట్టుకొని మార్చి 5వ తేదీన భారత్ బంద్ కు పిలుపు ఇవ్వటం జరిగింది. శనివారం స్థానిక కలెక్టరేట్ ఎదుట జరిగిన మీడియా సమావేశంలో అధ్యక్షులు షేక్ జలీల్ మాట్లాడుతూ కేంద్రంలోని బిజెపి పార్టీ మినహాయించి మిగిలిన అన్ని జాతీయ పార్టీలతో కలిసి భారత్ బంద్ నిర్వహిస్తున్నట్లు ఆయన తెలిపారు. భారత స్వాతంత్రం కోసం మా ముత్తాతలు, తాతలు పోరాటాలు చేశారన్నారు ఏ పార్టీ పోటీ చేయని విధంగా నవరంగ్ కాంగ్రెస్ పార్టీ జాతీయ స్థాయిలో 28 రాష్ట్రాల్లో, మూడు కేంద్రపాలిత ప్రాంతాల్లో పోటీ చేయటం జరిగిందని జలీల్ పేర్కొన్నారు. కేంద్రంలోని బిజెపి హిందు మతోన్మాదన ఆర్ఎస్ఎస్ విధానాలతో పాలన సాగిస్తుందని విమర్శించారు. రాష్ట్రంలో బిఆర్ అంబేద్కర్ రాజ్యాంగ పాలన కాకుండా రెడ్ బుక్ పాలన చేస్తున్నారని జలీల్ విమర్శించారు. కూటమి ప్రభుత్వం అండ దండలతో చినకాకాని గ్రామానికి చెందిన భూములను వెంకటేశ్వరావు మరో ఐదుగురు రైతులు నాకు అమ్ముతానని రెండు విడతలుగా కోటి 50 లక్షలు అడ్వాన్స్ కింద తీసుకున్నారని వారంతా రిజిస్ట్రేషన్ష రాకుండా నన్ను మోసం చేశారని జలీల్ ఆరోపించారు. వాస్తవానికి చిన్న కాకాని చెందిన భూములు ముక్తి మహమ్మద్ వారసులు బంధువులు జిల్లా హైకోర్టులో వారికి అనుకూలంగా తీర్పు వచ్చిన అగ్రకుల దురంకారంతో ఆభూములను కబ్జా చేశారని, నన్ను బెదిరించారని జలీల్ ఆందోళన వ్యక్తం చేశారు. నాపై అక్రమంగా ఆరు సెక్షన్లు కింద కేసులు నమోదు చేసి రిమాండ్ ఇచ్చి 22 రోజులు పాటు జైల్లో చీకటి గదిలో ఉన్నానని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. నన్ను మోసం చేశారని ఆరోపిస్తూ నాపై చినకాకాని రైతులు పెట్టిన అక్రమ కేసులను ఎత్తివేయాలని అక్రమంగా కేసులు పెట్టిన వారిపై కేసులు నమోదు చేసి ఎఫ్ ఐ ఆర్ నమోదు చేయాలని కోరుతూ మంగళగిరి రూరల్ పోలీస్ స్టేషన్ల. ఫిర్యాదు చేయడం జరిగిందన్నారు. ఈ సంఘటనపై పూర్తిగా విచారణ జరిపిమాకు న్యాయం చేయాలని పోలీసు అధికారులను జలీల్ ప్రాధేయపడ్డారు. మార్చి 5వ తేదీన దేశవ్యాప్త బంద్ కు రాజకీయ పార్టీ నాయకులు, వ్యాపార సంస్థలు, లారీ యజమానులు ప్రజలు సహకరించాలని .షేక్ జలీల్ విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో నవరంగ్ కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, తదితరులు పాల్గొన్నారు.

## శ్రీమల్లేశ్వరస్వామికి మహన్యాసపూర్వక మహా రుద్రాభిషేకము సహిత అన్నాభిషేకము

**పెదకాకాని మేజర్ న్యూస్ :** పెదకాకాని శ్రీ మల్లేశ్వరస్వామి వారి దేవస్థానములో శనివారం ఆరుద్రోత్సవము సందర్భముగా శ్రీ వారికి విశేష ద్రవ్యములతో మహన్యాస పూర్వక మహా రుద్రాభిషేకము మరియు 108 కేజీల అన్నముతో అన్నసూక్త పూర్వక అన్నాభిషేకము అర్చకస్వాములు నిర్వహించిన తదుపరి శ్రీ మల్లేశ్వరస్వామి వారికి విశేష అలంకరణలో భక్తులు దర్శించుకున్నారు. శివముక్కోటి సందర్భముగా తెల్లవారుజామున ఉత్తరద్వార దర్శనముగా భక్తులు శ్రీ భ్రమరాంబ సమేత శ్రీ మల్లేశ్వరస్వామి వార్లను దర్శించుకున్నారు. అనంతరము ప్రత్యేకముగా పూల అలంకణ చేసిన వాహనముపై శ్రీ భ్రమరాంబ సమేత శ్రీ మల్లేశ్వరస్వామి వార్ల గ్రామోత్సవము నంది వాహనము మీద బ్యాండ్ మరియు సన్నాయి మేళతాళముల మధ్య పెదకాకాని పుర వీధులలో అత్యంత వెంభవోపేతముగా గ్రామోత్సవము నిర్వహించినారు. గ్రామోత్సవము నందు భక్తులకు పులిహోర, చక్రపొంగలి, దధ్యోజనం ప్రసాదములు పంపిణీ చేసినట్లు దేవస్థాన ఉపకమీషనరు గోగినేని లీలాకుమార్ తెలిపారు. అన్నప్రసాద భవనము నందు భక్తులు అధిక సంఖ్యలో శ్రీ స్వామి వారి అన్నప్రసాదము స్వీకరించినారు. పెదకాకాని గ్రామ ప్రజలు, భక్తులు నంది వాహనముపై శ్రీ భ్రమరాంబ సమేత శ్రీ మల్లేశ్వరస్వామి వార్ల గ్రామోత్సవమును అత్యంత భక్తి శ్రద్ధలతో తిలకించి శ్రీ స్వామి వారి అనుగ్రహమునకు పాత్రులెఏదీనారని ఆలయ ఉపకమీషనరు మరియు కార్యనిర్వహణాధికారి గోగినేని లీలాకుమార్ తెలిపారు.



## పారిశుద్ధ్య మెరుగుదలకు చర్యలు తీసుకోండి

– కమీషనర్ అప్పలనాయుడు



**తెనాలి, మేజర్ న్యూస్:** స్థానిక మూడవ డివిజన్ లోని పారిశుధ్య కార్యాలయాన్ని మున్సిపల్ కమీషనర్ అప్పలనాయుడు శనివారం సందర్శించారు. పారిశుధ్య కార్మికుల హాజరు రికార్డులను పరిశీలించారు. రోడ్లు, డ్రైన్లు పరిశీలించి సిబ్బందికి తగు సూచనలు అందించారు. కార్యక్రమంలో శానిటరీ ఇన్స్పెక్టర్ శ్రీనివాస్, శానిటేషన్ సెక్రటరీలు, నగరదీపికలు పాల్గొన్నారు. అనంతరం గంగానమ్మపేటలో ఆయన పర్యటించారు. నిర్మాణంలో ఉన్న భవనాలను సందర్శించి రికార్డులను పరిశీలించారు. నిబంధనలకనుగుణంగా నిర్మాణ పనులు జరుగుతున్నది లేనిది ఆరా తీశారు. నిబంధనలు అతిక్రమిస్తే చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

## రాష్ట్ర స్థాయి కబడ్డీ జట్టుకు సీనియర్ విభాగంలో ఈశ్వర్ విద్యార్ధిని ఎంపిక



**నరసరావుపేట రూరల్ మేజర్ న్యూస్ :** నరసరావుపేట స్థానిక కేసానుపల్లి లోని ఈశ్వర్ కాలేజ్ ఆఫ్ ఇంజనీరింగ్ నందు బి.టెక్ ద్వితీయ సంవత్సరం చదువుతున్న విద్యార్థిని కె. హారిక కబడ్డీ మహిళల జట్టుకు సీనియర్ విభాగంలో రాష్ట్ర స్థాయి పోటీలకు ఎంపిక అయ్యారని కళాశాల ప్రిన్సిపాల్ డా. జి. నాగమల్లేశ్వర రావు తెలియచే శారు. ఈ సందర్భం గా కళాశాల ప్రిన్సిపల్ డా. జి నాగ మల్లేశ్వర రావు మాట్లాడుతూ కృష్ణవేణి డిగ్రీ కళాశాల నందు నరసరావుపేట లో జరిగిన కబడ్డీ సెలక్షన్'లో అత్యంత ప్రతిభ కనపరిచిన తమ కళాశాల విద్యార్థిని కె. హారిక రాష్ట్రస్థాయి మహిళా కబడ్డీ జట్టుకు సీనియర్ విభాగంలో ఎంపిక కావడం తమకి, తమ కళాశాలకు ఎంతో గర్వకారణం అని హర్షం వ్యక్తం చేశారు. రాష్ట్ర స్థాయి కబడ్డీ పోటీలకు ఎంపిక అయిన కె. హారిక ని కళాశాల ఛైర్మన్ షేక్ మీరావలి ప్రత్యేకంగా అభినందనలు తెలియచేశారు. వారు మాట్లాడుతూ తమ కళాశాల విద్యార్థిని ఇటువంటి ఘనత సాధించడం తమకు ఎంతో హర్షించదగ్గ విషయమని అని తెలిపారు. కబడ్డీ జట్టుకు ఎంపిక అయిన తమ కళాశాల విద్యార్థిని ఈ నెల 4, 5 తారీఖులలో పశ్చిమ గోదావరి జిల్లాలోని వీరవాసరంలో జరుగబోయే రాష్ట్ర స్థాయి కబడ్డీ టోర్నమెంట్ కు మన పల్నాడు జిల్లా తరుపున ప్రాతినిధ్యం వహిస్తారని కళాశాల వ్యాయామ ఉపాద్యాయులు హెచ్. గంగాధర్ రావు మరియు డి. మహేష్ తెలిపారు. ఎంపిక అయిన విద్యార్థిని కె. హారికను కళాశాల సెక్రెటరీ అండ్ కరస్పాండెంట్ షేక్ కరీం మోహిద్దీన్, మేనేజింగ్ డైరెక్టర్ డా. షేక్ మస్తాన్ షరీఫ్ పుష్పగుచ్ఛంతో తమ అభినందనలు తెలియజేసి, ఇటువంటి ఎంపికలు మరియు ఘనతలు మరెన్నో సాధించాలని ఆకాక్షించారు.

# మహిళా విద్యాభివృద్ధికి మార్గదర్శకురాలు సావిత్రీబాయి పూలే



**గుంటూరు కలెక్టరేట్ మేజర్ న్యూస్:** భారత భారతదేశపు తొలి మహిళా ఉపాధ్యాయురాలు, సంఘ సంస్కర్త, మహిళా విద్యాభివృద్ధికి మార్గదర్శకు రాలు అయిన సావిత్రీబాయి పూలేని స్మరించుకుంటూ, శనివారం తాడేపల్లి మండలం పెనుమాక గ్రామంలో ఉన్న మదర్ థెరిసా కిషోర్ బాలికల గ్రూప్ సభ్యులు ఘన నివాళులు అర్పించుట జరిగినది. గుడ్ షెఫర్డ్ కాన్వెంట్ సిస్టర్స్ స్వచ్ఛంద సంస్థ వారి చైల్డ్ ప్రొటెక్షన్ ప్రాజెక్ట్ లో భాగంగా తాడేపల్లి మండలం పెనుమాక గ్రామం లోఉన్న మదర్ థెరిసా కిషోర్ బాలికల గ్రూప్ నందు శనివారం సావిత్రీబాయి పూలే 195 జయంతి సందర్భంగా నివాళు లు అర్పించి ఆమె చేసిన సేవలను గురించి చర్చించుకోవటం జరిగింది. ఈ సందర్భంగా అత్తోట పోతురాజు మాట్లాడుతూ భారతదేశపు తొలి మహిళా ఉపాధ్యాయురాలు, సంఘ సంస్కర్త, మహిళా విద్యాభివృద్ధికి మార్గ దర్శకురాలు సావిత్రీబాయి పూలే అని ఆమె అడుగుజాడల్లో నడిచి,కుల,మత, లింగ భేదాలు లేని సమాన సమాజాన్ని నిర్మించాలని "సావిత్రీబాయి పూలే స్ఫూర్తితో అందరం కలిసి చదువుకుందాం, చదివిద్దాం. మహిళా విద్య, సమానత్వ మే మన లక్ష్యం అని గ్రూప్ లో చర్చించు కోవటం జరిగింది.స్త్రీల అభ్యున్నతి కోసం,అజ్ఞానమనే చీకటిని పారద్రోలే దీపస్తంబాలు కావాలి స్త్రీలు అని భారతదేశపు తొలి మహిళా ఉపాధ్యాయురాలు, సంఘ సంస్కర్త సామాజిక విప్లవకారిణి సావిత్రీబాయి పూలే అన్న మాటలు గుర్తు పెట్టుకోవాలి అని కులమతాల కతీతంగా అందరికీ విద్యను అందించడం కోసం తన జీవితాన్ని అంకితం చేసిన వీర వనిత అని అన్నారు.ఈ కార్యక్ర మంలో గుడ్ షెఫర్డ్ సిబ్బంది అత్తోట.పోతురాజు, మదర్ థెరిసా కిషోర్ బాలికల గ్రూప్ సభ్యులు పాల్గొన్నారు.

# మందు తాగుతూ ఏకే వైన్స్ లో అనుమానాస్పదశీగా వ్యక్తి మృతి



**తాడికొండ మేజర్ న్యూస్ :** నూతన సంవత్సర వేడుకలలో మందు త్రాగుతూ ఒక వ్యక్తి అనుమానాస్పదంగా మృతి చెందిన విచార సంఘటన మండలంలోని పొన్నెకల్లు గ్రామంలో గురువారం చోటుచేసుకుంది.. దారా జగదీష్ 42 సంవత్సరాలు పొన్నెకల్లు గ్రామ వాసి, ఇతను స్లాబ్ లకు సెంట్రింగ్ చెక్క పెడుతూ తన జీవనం సాగిస్తూ ఉన్నాడు. గురువారం గ్రామంలోని రావెల బైపాస్ వద్ద గల ఏకే వైన్ షాప్ లోని పర్మిట్ రూములో, మద్యం సేవిస్తూ పడిపోయి ఉండటంతో, అతని భార్య ఎలిజిబెత్ రాణి కి తెలియజేయగా ఆమె అక్కడికి వెళ్లి జగదీష్ అపస్మారక స్థితిలో ఉన్నాడని గ్రహించి, అప్పటికే అతను మరణించారని తెలుసుకొని తాడికొండ పోలీస్ వారికి ఫిర్యాదు చేసింది. ఈ ఫిర్యాదులో తన భర్తకు గతంలోనే గుండె సమస్య ఉన్నదని, స్టంట్ కూడా వేశారని, ఆ అనారోగ్య సమస్యతో తన భర్త మరణించి ఉండవచ్చు అని ఆమె అనుమానం వ్యక్తం చేస్తూ పోలీస్ వారికి ఫిర్యాదు చేసింది. తాడికొండ ఎస్సై జేత్య నాయక్ కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

## ప్రపంచ పర్యావరణ క్షీణిత వ్యతిరేక దినోత్సవం



**గురజాల మేజర్ న్యూస్ :** ఈ రోజు ప్రపంచ పర్యావరణ క్షీనత వ్యతిరేక దినం సందర్భంగా గురజాల మండలం మాడుగుల గ్రామం లో ఏపీ రెసిడెన్షియల్ గురుకులఉన్నత పాఠశాల లో గురజాల బార్అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి గా పాల్గొని.... ప్రసంగించటం జరిగింది.

# బ్రహ్మనాయుడు జడ్పీ హైస్కూల్ విద్యార్థినికి 50 వేల ప్రోత్సాహకం



**కారంపూడి మేజర్ న్యూస్ :** స్థానిక బ్రహ్మనాయుడు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో గత విద్యా సంవత్సరం (2025 మార్చి) పదో తరగతి ఫలితాలలో స్కూల్ టాపర్గా నిలిచిన కోనేటి కావ్యశ్రీకి మాచర్ల శాసనసభ్యులు జూలకంటి బ్రహ్మానంద రెడ్డి రే50 వేల నగదు ప్రోత్సాహకాన్ని అందజేశారు. నిరుపేద కుటుంబం నుంచి వచ్చిన కావ్యశ్రీ 600 మార్కులకు గాను 590 మార్కులు సాధించి పాఠశాలకే కాకుండా గ్రామం, ప్రాంతానికి మంచి పేరు ప్రతిష్ఠలు తీసుకువచ్చింది. ఆమె ప్రతిభను గుర్తించిన ఎమ్మెల్యే జూలకంటి బ్రహ్మానంద రెడ్డి, మాచర్ల తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో జరిగిన సమావేశంలో కావ్యశ్రీ తల్లికి నగదు బహుకరించారు. ఈ సందర్భంగా బ్రహ్మానాయుడు జడ్పీ హైస్కూల్ ప్రధానోపాధ్యాయులు ఐ. శివ శేషిరెడ్డి మాట్లాడుతూ, ప్రభుత్వ పాఠశాలల్లో కష్టపడి చదివి ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు ఇలాంటి ప్రోత్సాహకాలు మరింత ఉత్తేజాన్ని ఇస్తాయని అన్నారు. ఎమ్మెల్యే నుండి లభించిన గౌరవం విద్యార్థులకు స్ఫూర్తిదాయకమని పేర్కొన్నారు. కావ్యశ్రీకి నగదు బహుకరణపై పాఠశాల ఎస్ఎంసీ చైర్మన్ బాలునాయక్తో పాటు ఉపాధ్యాయులు, ఉపాధ్యాయినులు హర్షం వ్యక్తం చేశారు. ఇలాంటి కార్యక్రమాలు ప్రభుత్వ పాఠశాలల విద్యార్థుల్లో ఆత్మవిశ్వాసాన్ని పెంపొందిస్తాయని వారు తెలిపారు.

# సన్నద్ధం అవుతున్నరైతాంగం



**కారంపూడి మేజర్ న్యూస్:** రబీలో సాగు చేసేందుకు కారంపూడి మండల పరిధిలోని అన్నదాతలు సన్నద్ధం అవుతున్నారు. రిజర్వాయర్లో నీరు పుష్కలంగా ఉండటంతో రెండో పంటగా వరినాట్లు వేసేందుకు ఇప్పటికే నారు పోసుకుని సిద్ధంగా ఉన్నారు. గడచిన కొన్ని రోజులుగా మంచు కురుస్తూ ఉండటంతో వరినారు ఆశించిన స్థాయిలో పెరగకపోవటంతో రైతులు ఆందోళనలో ఉన్నారు. పొలాలను దమ్ములు చేయించి మొక్కలు నాటించేందుకు సిద్ధం చేసుకున్నారు. నెలాఖరు నాటికి నాట్లు పూర్తి కానున్నాయి.

## వినుకొండ లైబ్రరీ స్థలాన్ని పరిశీలించిన పలనాడు జిల్లా కలెక్టర్



**వినుకొండ మేజన్ న్యూస్:** వినుకొండ నియోజకవర్గం వినుకొండ శాసనసభ్యులు ప్రభుత్వ చీఫ్ విప్ జీవి ఆంజనేయులు విజ్ఞప్తి మేరకు వినుకొండ పట్టణంలో లైబ్రరీ నిర్మాణం కోసం ఎన్నెస్పీ కాలనీలో ఖాళీ స్థలాన్ని పరిశీలించిన జిల్లా కలెక్టర్ కృతిక శుక్లా. ఈ కార్యక్రమంలో ఆర్డీవో మధులత, తహసీల్దార్ సురేష్ తదితరులు పాల్గొన్నారు.

# పదవులతో పార్టీ ప్రతిష్ట మెరుగుపడాలి

- కష్టపడి పని చేసే ప్రతి కార్యకర్తకు గుర్తింపు
- ఉత్తమ సేవలందించిన కార్యకర్తలకు ప్రతిభా పురస్కారాల పంపిణీలో శాసనసభ్యులు కన్నా





**సత్తెనపల్లి, మేజర్ న్యూస్ :** పదవులు వచ్చేవరకు చుట్టూ తిరుగుతున్నారని, పదవి లభించాక పార్టీ కార్యక్రమాల్లో భాగస్వామ్యానికి దూరమవుతున్నారని శాసనసభ్యులు కన్నా లక్ష్మీనారాయణ పేర్కొన్నారు. శనివారం పట్టణంలోని రఘురామ్ నగర్ ప్రజావేదిక నందు " సుపరిపాలన తొలిఅడుగు" కార్యక్రమ నిర్వహణలో ఉత్తమ ప్రతిభ కనబరిచిన క్లస్టర్, యూనిట్, బూత్ కన్వీనర్ ల ( ఉత్తమ కార్యకర్త )సేవలకు ప్రతిభాపత్రాల పంపిణీ కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. 84మంది కార్యకర్తలకు, నాయకులకు ప్రతిభా పత్రాలను నియోజకవర్గ పరిశీలకులు తాతా జయప్రకాశ్ నారాయణ తో కలిసి అందించారు. ఈ సందర్భంగా కన్నా మాట్లాడుతూ.. ప్రతిపక్షాన్ని ధీటుగా ఎదుర్కోవటం, ఆ పార్టీలో ముఖ్య నాయకులను మన పార్టీలో చేర్చుటం వంటి కార్యక్రమాలను ఎవరూ పట్టించుకోవడంలేదని సున్నితంగా విమర్శించారు. పార్టీని ఏమి చేయదలుచుకున్నారని, మరి ఏం జరుగుతుందో ఆలోచించాలన్నారు. క్రమశిక్షణ, అంకితభావం కలిగిన శ్రేణులు తెలుగుదేశం పార్టీ సొంతమన్నారు. ఐకమత్యంగా పనిచేసి నియోజకవర్గాన్ని అగ్రస్థానంలో నిలబెడదామని వివరించారు. కష్టపడి పని చేసిన ప్రతి కార్యకర్తకు గుర్తింపు లభిస్తుందన్నారు. స్థానిక సంస్థాగత ఎన్నికల్లో గెలుపే ధ్యేయంగా ప్రతి ఒక్కరూ పని చేయాలన్నారు. తెలుగుదేశం పార్టీ బలోపేతానికి అంకితభావంతో కృషి చేస్తున్న కార్యకర్తల కృషిని శాసన సభ్యులు కన్నా ప్రశంసించారు. మీరు ఇదే ఉత్సాహంతో నిరంతరం ప్రజాసేవలో ముందుండి, మరెందరికో ఆదర్శంగా నిలవాలని ఆకాంక్షిస్తూ హృదయపూర్వక అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో పల్నాడు జిల్లా తెదేపా ఉపాధ్యక్షులు దరువూరి నాగేశ్వరరావు, ఏఎంసీ చైర్మన్ శోభారాణి, మండల పార్టీల అధ్యక్షులు కూటమి అనుబంధ సంఘాల బాధ్యులు తదితరులు ఉన్నారు.

# ఘనంగా సావిత్రిబాయి పూలే జన్మదిన వేడుకలు

- సావిత్రి బాయ్ పూలే జయంతి సందర్భంగా చిత్రపటానికి పూలమాల వేసిన డాక్టర్ చదలవాడ ఆదిత్య బాబు



**నరసరావుపేట మేజర్ న్యూస్ :** నరసరావుపేట పట్టణంలోని గుంటూరు రోడ్ లో గల స్థానిక తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో శాసనస భ్యులు డాక్టర్ చదలవాడ అరవింద బాబు ఆదేశాల మేరకు యువ నాయకులు డాక్టర్ చదలవాడ ఆదిత్య బాబు ఆధ్వర్యంలో బీసీ సెల్ అధ్యక్షుడు మడకా శివప్రసాద్ అధ్య క్షతన ఉమ్మడి కుటమి నాయకులు మరియు బీసీ సంఘం నాయకుల ఆధ్వర్యంలో ఘనంగా సావిత్రిబాయి పూలే జన్మదిన వేడుకలు ఘనం గా నిర్వహించారు. అనతరం సావిత్రి బాయ్ పూలే చిత్రపటానికి పూల మాల వేసి ఘనంగా జయంతి ని నిర్వహించారు. ఈ సందర్భం గా డాక్టర్ చదలవాడ ఆదిత్య బాబు మాట్లాడుతూదేశంలోనే మొట్టమొదటి మహిళా ఉపాధ్యా రాయు లు సావిత్రిబాయి పూలే అని ఆమె చేసిన సేవలు చిరస్మరణీయమని స్త్రీలు కేవలం వంటగదిగే కాదు సమాజంలో ఒక ప్రత్యేకమైన గుర్తింపు ఉండా లని స్త్రీలు చదువుకోవాలని తద్వారా సమాజంలో వాళ్ళకంటూ సముచిత స్థానం కలుగుతుందని భావించి మహిళల కోసం దేశంలోనే మొట్టమొదటి మహిళా పాఠశాలను ఏర్పాటు చేసిన ఘనత సావిత్రిబాయి పూలే ది అని కొనియాడారు. బాల్యవివాహాలను అరికట్ట డంలో ను వితంతు వివాహాలను ప్రోత్సహించ డంలోనూ తన భర్త మహాత్మ జ్యోతిరావు పూలే తో చేసిన పోరాటాలు సేవలు కృషి ఎనలేనివని తెలియజేసారు. పట్టణ బీసీ సెల్ అధ్యక్షుడు మడకా శివప్రసాదరావు మాట్లాడుతూ సావిత్రి బాయి గొప్ప సంఘసంస్కర్త అని స్త్రీల కోసం ఏన్నో పోరాటాలు చేసి ఎన్నో అవమానా లను ఎదుర్కొని వాళ్ళ అభ్యున్నతికి కృషి చేసిన మహోన్నతరాలు సావిత్రిబాయి ని సామాజిక సమస్యల గురించి స్త్రీలను చైతన్య పరచడానికి మహిళా సేవ మండల్ సంఘాన్ని ఏర్పాటు చేశారని తన భర్తతో కలిసి మొట్టమొదటిసారిగా మహిళ పాఠశాల ఏర్పాటు చేశారని జాతీయ మహిళా ఉపాధ్యాయురాయుల దినోత్సవం కూడా సావిత్రిబాయి పూలే జయంతి రోజున ఏర్పాటు చేయడం కూడా హర్షించదగ్గ విషయ మని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పట్టణ తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు గట్టుపల్లి సత్యనారాయణ, మండల పార్టీ అధ్యక్షులు బండారుపల్లి విశ్వేశ్వర రావు ,డాక్టర్ రాంప్రసాద్, తెలుగుదేశం పార్టీ మండల బీసీ సెల్ అధ్యక్షులు దాసర నరసింహారావు, మాజీ కౌన్సిలర్స్ చంద్రశేఖర్, కదం నాగ జ్యోతి, కోరినపాటి సంజీవరావు, దాసరి సంఘం డైరెక్టర్ గిరిబాబు , బీసీ సంక్షేమ సంఘం నాయకులు నాగారపు గురు ఆంజనేయులు , గాలి సాంబశివరావు, సుతారం విశ్వాసరావు జన జాగృతి మండల అధ్యక్షురాలు విడతల రమాదేవి నరసరావుపేట రజక సంఘం నాయకులు శ్రీరాములు, బత్తుల రాజశేఖర్, ప్రసన్నకుమార్, తన్నీరు వేంకటేశ్వరలు మరియు కూటమి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## పట్టణంలో పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన



**తెనాలి, మేజర్ న్యూస్ :** పట్టణంలో పలు అభివృద్ధి పనులకు మున్సిపల్ చైర్మన్ తాడిబోయిన రాధిక శనివారం కమీషనర్ అప్పలనాయుడితో కలిసి శంఖుస్థాపన చేశారు. పాత నవయుగ హోటల్ దగ్గర నుండి చిట్టి ఆంజనేయ స్వామి గుడి వరకు రోడ్డు వైండింగ్ పనులు, సాయిబాబు గుడి దగ్గర నుండి చిన్నరావూరు పార్క్ వరకు ఇరువైపులా డ్రైనేజి, రోడ్డు వైండింగ్ పనులకు శంకుస్థాపన చేశారు. సుమారు రూ. 2 కోట్ల అంచనాలతో పనులు జరగనున్నాయి. కార్యక్రమంలో కౌన్సిలర్, మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్గుం టూరు కోటేశ్వరరావు, కౌన్సిలర్ యాతాటి అనిల్, మున్సిపల్ ఇంజనీర్ పి శ్రీకాంత్, అసిస్టెంట్ ఇంజనీర్ సూరిబాబు, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

# రైతు సంఘం క్యాలెండర్ ఆవిష్కరణ



**తెనాలి, మేజర్ న్యూస్ :** రైతు సమస్యలపై ఏకరువుపెట్టే రైతు సంఘాలు నేతలు నిజమైన రైతు పక్షపాతులని తెనాలి ఎమ్మార్వో కె వి గోపాలకృష్ణ అన్నారు. శనివారం తెనాలి మండలం నందివెలుగు గ్రామ పంచాయతీ కార్యాలయంలో ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం క్యాలెండర్ ఆవిష్కరణ జిల్లా ఉపాధ్యక్షులు ములక శివ సాంబిరెడ్డి అధ్యక్షతన నిర్వహించారు. కార్యక్రమంలో తహసిల్దార్ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. నందివెలుగు సర్పంచ్ ధూళిపాళ్ల నాగ పవన్ కుమార్, జంపని చక్కెర కర్మాగారం మాజీ చైర్మెన్ నన్నపనేని లింగారావు, ఎంపిటిసి విజయలక్ష్మి, నందివెలుగు పంచాయతీ కార్యదర్శి బి హేమకుమారి, మరికొందరు రైతులతో కలసి 2026 ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం క్యాలండర్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా తహసీల్దార్ మాట్లాడుతూ రైతుల సమస్యలపై ఏకరవుపెట్టి ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్లే రైతు సంఘాల సేవలు అభినందనీయమని అన్నారు. రైతు సంఘాల క్యాలెండర్ ఆవిష్కరణకు తనని ఆహ్వానించడం ఆనందంగా ఉందన్నారు. సాంబిరెడ్డి మాట్లాడుతూ ఆదర్శ తహసీల్దార్ గా రాష్ట్రంలో ప్రత్యేకత సంతరించుకున్న గోపాలకృష్ణ తమ క్యాలండర్ ఆవిష్కరణలో పాల్గొనడం సంతోషంగా ఉందన్నారు. తమకు సహకరించిన ప్రభుత్వ శాఖలకు, నాయకులకు, పారిశ్రామికవేత్తలకు, రైతు భాందవులకు కృతజ్ఞతలు తెలిపారు.

## జిల్లాలో 90 వేలకు పైగా నూతన పట్టాదారు పాస్ పుస్తకాలు పంపిణీ జిల్లా కలెక్టర్ కృతిక శుక్లా





**నరసరావుపేట రూరల్ మేజర్ న్యూస్ :** పల్నాడు జిల్లాలోని వినుకొండ నియోజకవర్గం నీల గంగవరం గ్రామంలో మీ భూమి మీ హక్కు కార్యక్రమంలో ప్రభుత్వ చీఫ్ విప్ మరియు స్థానిక ఎమ్మెల్యే జీ.వి ఆంజనేయులు, పల్నాడు జిల్లా కలెక్టర్ కృతిక శుక్లా, డి.సి.సి.బి చైర్మన్ మక్కెన మల్లికార్జునరావు, నరసరావుపేట ఆర్డిఓ మధులత పాల్గొన్నారు. ఈ కార్యక్రమం లో జిల్లా కలెక్టర్ కృతిక శుక్లా మాట్లాడుతూ జిల్లా వ్యాప్తంగా 90 వేలకు పైగా నూతన పట్టాదారు పాస్ పుస్తకాల పంపిణీ కార్యక్ర మం జరుగుతోందన్నారు. జిల్లాలో ఎక్కువగా ఉన్న రెవెన్యూ సమస్యలు పరిష్కారానికి తన వంతు కృషి చేస్తున్నట్లు తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం 1906 తర్వాత తిరిగి రెవెన్యూ సర్వే నిర్వహి స్తోందని, సర్వేలో ఏమైనా ఇబ్బందులు ఉంటే సమస్యలు పరిష్కరించేందుకు జిల్లా కలెక్టరేట్ లో జాయింట్ కలెక్టర్ నేతృత్వంలో రెవెన్యూ క్లినిక్ లు ఏర్పాటు చేశామన్నారు. నియోజక వర్గంలో ఆక్రమణలో ఉన్న ప్రభుత్వ భూము లను స్వాధీనం చేసుకునే ప్రక్రియ చేపడతామ న్నారు. వినుకొండ నియోజకవర్గం ఎమ్మెల్యే జీ.వి ఆంజనేయులు మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు మీ భూమి మీ హక్కు అనే పథకానికి శ్రీకారం చుట్టారని, ఈ జిల్లాలో ప్రభుత్వ భూమిని, రైతుల భూముల ను మొత్తాన్ని సర్వే చేసి దానిపై ప్రభుత్వ రాజముద్ర వేసి దానిని ఆ పుస్తకాల్లో నమోదు ఇస్తున్నారన్నారు. కేవలం వినుకొండ మండలంలోనే 6775 రాజముద్రతో ఉన్న పట్టాదారు పాస్ పుస్తకాలు ఇస్తున్నారు అంటే ఇది కేవలం ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు చలవేనన్నారు. ఈ కార్యక్రమంలో డి.సి.సి.బి చైర్మన్ మక్కెన మల్లికార్జున రావు, ఆర్డిఓ మధులత, తహశీల్దార్ సురేష్ తదితరులు పాల్గొన్నారు.

## సూర్య 2026 క్యాలెండర్ ఆవిష్కరించిన శాసనసభ్యులు తెనాలి శ్రావణ్ కుమార్



**తాడికొండ మేజర్ న్యూస్ :** నేటి దినపత్రిక సూర్య 2026 నూతన సంవత్సర క్యాలెండర్ను తాడికొండ నియోజకవర్గ శాసనసభ్యులు తెనాలి శ్రావణ్ కుమార్ శనివారం నాడు గుంటూరులోని ఆయన కార్యాలయంలో ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నిజాన్ని నిర్భయంగా రాయగలిగే దమ్మున్న వార్తాపత్రిక సూర్యాపత్రిక అని, కులమతాలకు రాజకీయాలకు దూరంగా ఉంటూ నిష్పక్షపాతంగా వార్తలు రాయగలిగే పత్రిక సూర్య అని కొనియాడారు. పేద ప్రజలకు వెన్నుదన్నుగా ఉంటూ నియోజకవర్గ సమస్యలను నాకు తెలిసే విధంగా రాసేపత్రిక సూర్య ముందు ఉంటుందని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో సూర్య విలేకరి భీమవరపు మారుతి సుబ్బారావు, నాలుగు మండలాల నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## మంగళగిరి ప్రీమియర్ లీగ్ సీజన్-4 రెండవ రౌండ్ డ్రాపేటితో ముగియనున్న మొదటి రౌండ్ మ్యాచ్ లు



**మంగళగిరి మేజర్ న్యూస్ :** నగరంలోని నారా లోకేష్ క్రీడా ప్రాంగణంలో మంత్రి నారా లోకేష్ జన్మదినోత్సవాన్ని పురస్కరించుకొని మంగళగిరి ప్రీమియర్ లీగ్ సీజన్ -4 మ్యాచ్ లు గత 14 రోజులుగా కొనసాగుతున్నాయి. 128 జట్టుల మధ్య మొదటి రౌండ్ 64 మ్యాచ్ లు రేపటితో ముగియనున్నాయి. సోమవారం నుండి ఎంపీఎల్ సీజన్ - 4 రెండవ రౌండ్ మ్యాచ్ లు జరగనున్నాయి. రెండవ రౌండ్, మొదటి రౌండ్ లో గెలుపొందిన 64 జట్టుల మధ్య 32 మ్యాచ్ లు నిర్వహించనున్నారు. శనివారం సాయంత్రం నారా లోకేష్ క్రీడా ప్రాంగణంలో టీడీపీ నాయకులు రెండవ రౌండ్ డ్రా కార్యక్రమం క్రీడాకారుల సమక్షంలో నిర్వహించారు. రెండవ రౌండ్ లో తలపడనున్న మ్యాచ్ ల వివరాలను ఆయా జట్ల సభ్యులకు తెలియజేసారు. ఈ కార్యక్రమంలో గుంటూరు పార్లమెంట్ టీడీపీ ప్రధాన కార్యదర్శి పోతినేని శ్రీనివాసరావు, టీటీడీ బోర్డ్ సభ్యురాలు తమ్మిశెట్టి జానకి దేవి, మంగళగిరి మార్కెట్ యార్డ్ చైర్మన్ జవ్వాది కిరణ్ చందు, మంగళగిరి పట్టణ టీడీపీ అధ్యక్షులు పడవల మహేష్, మండల పార్టీ అధ్యక్షులు పల్లబోతుల శ్రీనివాసరావు, దుగ్గిరాల మండల పార్టీ అధ్యక్షులు కేసంనేని శ్రీ అనిత, పట్టణ పార్టీ ప్రధాన కార్యదర్శి షేక్ రియాజ్, ఏపీఐఐసీ డైరెక్టర్ కనికళ్ల చిరంజీవి, కాపు కార్పొరేషన్ డైరెక్టర్ విన్నకోట శ్రీనివాసరావు, శ్రీశైలం ట్రస్ట్ బోర్డ్ సభ్యులు శంకరశెట్టి పిచ్చియ్య, మైనారిటీ ఫైనాన్స్ కార్పొరేషన్ డైరెక్టర్ ఎండి ఇబ్రహీం, మార్కెట్ యార్డ్ వైస్ చైర్మన్ యర్రగుంట్ల భాగ్యరావు, అబ్దుల్ మజీద్, కొడమల సురేష్, వాకా మాధవ రావు, వంగర హనుమాన్, ఈపూరి పెద్దబ్బాయ్, తోట సాంబయ్య,షేక్ నాగుల్ మీరా, చెల్లూరి సత్యనారాయణ,తిరువీధుల సతీష్, గోసాల రాఘవ, మర్రి ఏసుబాబు,షేక్ ఇమాంసా,దానబోయిన శివశంకర్, నక్క రాజశేఖర్,కొతరపు శ్రీనివాసరావు, కట్టెపోగు కిషోర్, పిన్నిబోయిన నరేంద్ర, కొండ జనార్దన్, బుద్దా రవి,బట్టు సాయి బాబు, అదిగోప్పుల శ్రీను,మేకా గోపి, తదితరులు పాల్గొన్నారు. ఈవెంట్ స్పాన్సర్లుగా సాయి పావని కన్ స్ట్రక్షన్స్ ఇండియా ప్రైవేటు లిమిటెడ్, బిజ్ 51, సోనోవిజన్, హోటల్ డి దేవ్, తాడేపల్లి మెడ్ స్టార్ హాస్పటల్స్, సిగ్నేచర్ డైన్, హైపర్ ప్యాక్ ప్రైవేట్ లిమిటెడ్, కోకోకోలా, వీ వైబ్ ఈవెంట్స్ వ్యవహరించనున్నాయి. ప్రతి మ్యాచ్ను గోపీ టీవీ యూట్యూబ్ ఛానల్, వి డిజిటల్ ద్వారా ప్రత్యక్ష ప్రసారం అందించడం జరుగుతుంది ప్రీమియర్ లీగ్ సీజన్-4 పోటీలలో ప్రథమ బహుమతి కింద రూ.3 లక్షలు మంగళాద్రి డెవెలపర్స్, ద్వితీయ బహుమతి కింద రూ 2 లక్షలు మంచికలపూడి వైష్ణవి, తృతీయ బహుమతి కింద రూ.లక్ష నగదును వెలగపూడి కిషోర్ సహకారంతో అందించనున్నారు. అలాగే ప్రతి మ్యాచ్కి మ్యాన్ ఆఫ్ ది మ్యాచ్ రూ.3 వేలు జవ్వాది కిరణ్ చందు, ప్రతి మ్యాచ్ టాస్ విన్నర్కు సిల్వర్ కాయిన్, అలాగే ఫైనల్ మ్యాచ్ టాస్ విన్నర్కు గోల్డ్ కాయిన్ రేవతి జ్యూయలరీ, మ్యాన్ ఆఫ్ ది సిరీస్ కింద ఎలక్ట్రానిక్ బైక్ వల్లభనేని భార్గవ్, బ్యాట్స్ మెన్ ఆఫ్ ది సిరీస్ రూ.25 వేలుతో పాటు ఎలక్ట్రికల్ బై సైకిల్ కాసరనేని జస్వంత్, బౌలర్ ఆఫ్ ది సిరీస్ రూ.25 వేలుతో పాటు బై సైకిల్ గుత్తా కిషోర్, ఫీల్డర్ ఆఫ్ ది సిరీస్ రూ.25 వేలతో పాటు బైసైకిల్ తాడిబోయిన మహేష్, వికెట్ కీపర్ ఆఫ్ ది సిరీస్ రూ. 25 వేలుతో పాటు బై సైకిల్ షేక్ ఇంతియాజ్లు అందించనున్నారు. మ్యాచ్లో పాల్గొన్న క్రీడాకారులకు టీ షర్ట్స్, ట్రాక్స్ అందజేస్తున్నారు.

## గ్రీవెన్స్ డే లో సమస్యలపై అప్పటికప్పుడే పరిష్కరణ



**తాడికొండ మేజర్ న్యూస్ :** తాడికొండ నియోజకవర్గ ప్రజల కొరకు శనివారం నాడు శాసనసభ్యులు తెనాలి శ్రావణ్ కుమార్ ఆధ్వర్యంలో నిర్వహించిన గ్రీవెన్స్ డే లో నాలుగు మండలాల ప్రజలు పలు అర్జీలు అందజేశారు.. ఈ సందర్భంగా ప్రజల యొక్క ముఖ్య సమస్యలైన పలు రకాల పింఛన్లు గ్రామస్థాయిలోని సమస్యలను అప్పటికప్పుడే సంబంధిత అధికారులకు ఫోన్ చేసి పరిష్కార మార్గాన్ని చూపించారు. ఈ కార్యక్రమంలో ముందుగా నియోజకవర్గంలోని 38 మందికి సీఎంఆర్ఎఫ్ పథకం కింద చెక్కులను అందజేశారు. నియోజకవర్గ ప్రజలు వారి సమస్యలను తప్పనిసరిగా ప్రతివారం నిర్వహిస్తున్న గ్రీవెన్స్ డే లో తెలియపరిస్తే వెంటనే చర్యలకు ఉపక్రమిస్తామని ఆయన తెలియజేశారు ఈ కార్యక్రమంలో నాలుగు మండలాల నాయకులు కార్యకర్తలు ప్రజలు పాల్గొన్నారు.

## టీడీపీ కార్యాలయంలో సావిత్రిభాయి జయంతి వేడుకలు



**తెనాలి మేజర్ న్యూస్ :** సమాజంలో స్త్రీలను చైతన్యపర్చడంలో సావిత్రిభాయి పులే ఎనలేని కృషి చేశారని పలువురు టీడీపీ నాయకులు పేర్కొన్నారు. సావిత్రిభాయి పులే జయంతి వేడుకలు స్థానిక టిడిపి కార్యాలయంలో శనివారం నిర్వహించారు. బిసి సెల్ అధ్యక్షులు పణిదపు దుర్గ ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో పులే చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆమె సేవలను కొనియాడారు. కార్యక్రమంలో పట్టణ ప్రెసిడెంట్ మహమ్మద్ ఖుద్దూస్, జొన్నాదులు మహేష్, అశోక్ వర్ధన్, ఆకిసెట్టి వెంకటేశ్వరరావు, చాట్రగడ్డ ఆంజనేయులు, అన్నం పిన్నారావు, దివి సత్యం,షేక్ సుభాని,కొడాలి సుబ్రహ్మణ్యం, నాని, రాజా రమేష్, చైతన్య పవన్ ,శ్రావణ్, పెసర్లంక శ్రీను, వెంకటరత్నం, జస్వంత్, దేశ బోయిన పోతురాజు, బొంత నారాయణ, కృవేణ, శివ , తదితరులు పాల్గొన్నారు.

## వై వి సుబ్బారెడ్డి, మోదుగుల వేణుగోపాల రెడ్డి లకు శుభాకాంక్షలు తెలిపిన : అంబటి మురళీకృష్ణ



పొన్నూరు మేజర్ న్యూస్ : నూతన సంవత్సరాన్ని పురస్కరించుకొని పొన్నూరు నియోజకవర్గ వైఎస్ఆర్సిపి సమన్వయకర్త అంబటి మురళీకృష్ణ శనివారం రాజ్యసభ సభ్యులు వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ రీజనల్ కో ఆర్డినేటర్ వై వి సుబ్బారెడ్డి, గుంటూరు, కృష్ణ జిల్లాల వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ పరిశీలకులు మోదుగుల వేణుగోపాల్ రెడ్డి ను మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్చాలు అందించి శుభాకాంక్షలు తెలియజేశారు.ఈ సందర్భంగా అంబటి మురళీకృష్ణ మాట్లాడుతూ రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి, వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు వైయస్ జగన్మోహన్ రెడ్డి నాయకత్వాన్ని మరింత బలంగా ముందుకు తీసుకెళ్లడంలో విజయవంతం కావాలని ఆకాంక్షించారు.

## చర్లగుడిపాడు నుండి రామాపురం క్యాంప్ వరకు గ్రావెల్ రోడ్డు





గురజాల మేజర్ న్యూస్ : గురజాల మండలం చర్లగుడిపాడు గ్రామం నుండి మాదుగుల పంచాయతీ పరిధిలో రామాపురం క్యాంపు వరకు 3.3 కిలోమీటర్ల గ్రావెల్ రోడ్డుని గురజాల శాసనసభ్యులు యరపతినేని శ్రీనివాసరావు ఆశీస్సులతో రోడ్డును పూర్తి చేయడం జరిగినది. ఈ రోడ్డు కొరకు 25 లక్షల రూపాయలు ఖర్చు అయినదని పల్నాటి నాగేశ్వరరావు, జమ్మి గుంపుల లక్ష్మీనారాయణ లు తెలిపారు.

## రైతులకు పట్టాదార్ పాస్ పుస్తకాలు పంపిణీ చేసిన ప్రభుత్వ చీఫ్ విప్ జీవీ , కలెక్టర్ కృతికా శుక్లా



**వినుకొండ మేజర్ న్యూస్ :** ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన భూ రీసర్వే ప్రక్రియలో భాగంగా, వినుకొండ మండలం నీలగంగవరం గ్రామంలో పట్టాదార్ పాస్ పుస్తకాల పంపిణీ కార్యక్రమంలో ప్రభుత్వ చీఫ్ విప్ జీవీ ఆంజనేయులు జిల్లా కలెక్టర్ కృతికా శుక్లా ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు. రీసర్వే పూర్తయిన రైతులకు, ప్రజల ఆస్తులకు సంబంధించి ప్రభుత్వ రాజముద్రతో కూడిన కొత్త పట్టాదార్ పాస్ పుస్తకాలను వారు స్వయంగా పంపిణీ చేశారు రీసర్వే ద్వారా భూ వివాదాలు తొలగిపోతాయని, రైతులకు తమ భూములపై పూర్తి హక్కులు లభిస్తాయని కలెక్టర్ ఈ సందర్భంగా పేర్కొన్నారు. ప్రభుత్వ రాజముద్రతో జారీ చేసిన ఈ పాస్ పుస్తకాలు రైతులకు కొండంత అండగా ఉంటాయని జీవీ తెలిపారు.ఈ కార్యక్రమంలో డీసీసీబీ చైర్మన్ మక్కెన మల్లికార్జున రావు జనసేన నాయకులు నాగశ్రీను రాయల్, నిశంకర్ శ్రీనివాసరావు రెవెన్యూ అధికారులు, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## ఆధార్ క్యాంపులను సద్వినియోగం చేసుకోవాలి

**- మున్సిపల్ కమిషనర్ రమేష్ బాబు**



**పొన్నూరు మేజర్ న్యూస్ :** రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు, పొన్నూరు పురపాలక సంఘ పరిధిలోని పాఠశాలల్లో ఈనెల 5 నుండి 9వ తేదీ వరకు ప్రత్యేక ఆధార్ క్యాంపులు నిర్వహించనున్నట్లు పొన్నూరు మున్సిపల్ కమిషనర్ ముప్పాళ్ళ రమేష్ బాబు శనివారం ప్రకటనలో తెలిపారు. ఉదయం 10 గంటల నుండి సాయంత్రం 5 గంటల వరకు ఈ క్యాంపులు అందుబాటులో ఉంటాయని పట్టణ ప్రజలు విద్యార్థులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

## విద్యాశాఖ అధికారి రామారావు కు శాలువాతో సత్కరించిన అందజేసిన నాగేశ్వరరావు



**వినుకొండ మేజర్ న్యూస్ :** వినుకొండ పట్టణం స్థానిక ప్రభుత్వ బాలుర ఉన్నత పాఠశాల లో వినుకొండ నియోజకవర్గం పరిధి పాఠశాలల ప్రధానోపాధ్యాయుల సమావేశానికి విచ్చేసిన పల్నాడు జిల్లా విద్యాశాఖధికారి పి. వి. జె. రామారావు ని, నోబుల్ టీచర్స్ అసోసియేషన్ రాష్ట్ర అదనపు ప్రధాన కార్యదర్శి బెజవాడ వెంకట నాగేశ్వరరావు మర్యాదపూర్వకంగా కలిసి మొక్కను ప్రధానం చేశారు, ఈ సందర్భంగా సమావేశంలో రామారావు గారు మాట్లాడుచు ప్రభుత్వ పాఠశాలల బలోపేతానికి అందరం కలిసికట్టుగా పనిచేసి జిల్లాను రాష్ట్రంలో అగ్రగామిగా నిలపాలని తెలిపారు, ఈ కార్యక్రమంలో ఉప విద్యాశాఖధికారి శ్రీ ఎస్ మ్ సుభాని, నోబుల్ టీచర్స్ అసోసియేషన్ రాష్ట్ర అదనపు ప్రధాన కార్యదర్శి బెజవాడ వెంకట నాగేశ్వరరావు, సమగ్రశిక్ష సిబ్బంది పూర్ణచంద్ర రావు, పి పద్మారావు,పాఠశాల ప్రధానోపాధ్యాయులు డా॥ వి. యశోద, మరియు నియోజకవర్గం వీజూ లు,పాఠశాల ప్రధానోపాధ్యాయులు,వివిధ రెసిడెన్సీ పాఠశాలల ప్రిన్సిపాల్స్ పాల్గొన్నారు.

## ఆటో డ్రైవర్లకు డ్రైవింగ్ లైసెన్స్ అందిజేసిన ప్రభుత్వ చీఫ్ విప్ జీవి



**వినుకొండ మేజర్ న్యూస్ :** శివశక్తి ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఆటో డ్రైవర్లకు ఉచిత డ్రైవింగ్ పంపిణీ కార్యక్రమం వినుకొండ పట్టణంలోని ఫౌండేషన్ కార్యాల యంలో నిర్వహించగా ముఖ్యఅతిథి గా ప్రభుత్వ చీఫ్ విప్, సీనియర్ శాసనసభ్యులు జీవి ఆంజనేయులు హాజరై ఆయన చేతుల మీదగా ఆటో డ్రైవర్లకు డ్రైవింగ్ లైసెన్సులు అందజేశారు. శివశక్తి ఫౌండేషన్ ఆటో డ్రైవర్లకు అండగా ఉంటుందని, ఇప్పటికి వేలాదిమంది డ్రైవర్లకు ఫౌండేషన్ ఉచితంగా డ్రైవింగ్ లైసెన్స్ లు ఇవ్వటం అభినందనీయమన్నారు. వినుకొండ నియోజకవర్గంలోని 65 మందికి డ్రైవింగ్ లైసెన్స్ లను అందజేశారు. కార్యక్రమంలో జిడిసిసిబి చైర్మన్ మక్కిన మల్లికార్జునరావు, నాయకులు పాల్గొన్నారు.

## కారంపూడిలో 5న గ్రామ సభలు



**కారంపూడి మేజర్ న్యూస్ :** కారంపూడి మండల పరిధిలోని అన్ని గ్రామాల్లో గ్రామసభలు నిర్వహించనున్నట్లు ఎంపీడీవో శ్రీనివాస్ రెడ్డి శనివారం తెలిపారు. ఉదయం 9:30 నిమిషాలకు ప్రారంభమయ్యే ఈ గ్రామ సభలలో ఉపాధి హామీ పథకం పనుల గురించి చర్చించనున్నట్లు తెలిపారు. రాబోయే రోజుల్లో గ్రామాల్లో చేపట్టాల్సిన పనులు పెండింగ్ బకాయిలు, తదితర అంశాల గురించి ఈ సభలలో చర్చ ఉంటుందని ఆయన పేర్కొన్నారు.

## విద్యార్థులకు రూ. 35 వేల రూపాయల విలువ చేసే 100 బ్లాంకెట్స్ పంపిణీ



**పిడుగురాళ్ల మేజర్ న్యూస్ :** పిడుగురాళ్ల రూరల్ మండలం కరాలపాడు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల నందు బుర్రి వీరారెడ్డి జ్ఞాపకార్థం వారి కుమారుడు బుర్రి వెంగల్ రెడ్డి ఆ పాఠశాలలో చదివే 100 మంది విద్యార్థులకు సుమారుగా రూ. 35 వేల రూపాయలు విలువ చేసే బ్లాంకెట్స్, పదో తరగతి చదువుతున్న 30 మంది విద్యార్థిని, విద్యార్థులకు యుటిఎఫ్ 10వ తరగతి మోడల్ టెస్ట్ పేపర్స్ ను, విద్యార్థిని విద్యార్థులు అందరికీ పెన్ను పెన్సిల్ స్కేలు బహుకరించారు. ఈ కార్యక్రమంలో బుర్రి వెంగల్ రెడ్డి, విజయసారథి, నంబూరు పుల్లారెడ్డి, ఖాసిం పీరా, హెచ్ఎం జానకి, సాయి మాస్టారు, ఉపాధ్యాయుని, ఉపాధ్యాయులు,తదితరులు, పాల్గొన్నారు.

## ఏపీఎస్పీ పెన్షనర్ అసోసియేషన్ నూతన కార్యవర్గం ఎన్నిక




**మంగళగిరి మేజర్ న్యూస్ :** నగరంలోని ఏపీఎస్పీ పెన్షనర్స్ అసోసియేషన్ కార్యాలయంలో శనివారం అసోసియేషన్ నూతన కార్యవర్గ ఎన్నిక జరిగింది. అసోసియేషన్ కార్యదర్శి పదవికి ఎన్నికలు జరగగా, మిగతా కార్యవర్గం ఏకగ్రీవంగా ఎన్నికయింది. అసోసియేషన్ అధ్యక్షునిగా తాటి కృష్ణారావు నాయుడు, ఉపాధ్యక్షులు యు పెద్దిరాజు, కార్యదర్శి గుడిపాటి చిన్న తిరుపతి నాయుడు, ఆర్గనైజింగ్ కార్యదర్శి ఎమ్మెస్ కే శ్రీధర్, సహాయ కార్యదర్శి తుకారం, కోశాధికారి ఎస్ శివ శంకర్ రెడ్డి, ఎగ్జిక్యూటివ్ మెంబర్స్ గా పీ జనార్ధనరావు, ఏ భాస్కరరెడ్డి, రంగారెడ్డి, సీహెచ్ సాంబశివరావు లతో కమిటీ ఎన్నికయింది.

### కార్యదర్శిగా చిన్న తిరుపతి నాయుడు గెలుపు

అసోసియేషన్ కార్యాలయంలో ఉదయం అసోసియేషన్ కార్యదర్శి పదవికి ఎన్నిక జరిగింది. పోటీలో గుడిపాటి చిన్న తిరుపతి నాయుడు, వీకే గోవర్ధనరావు పోటీపడ్డారు. పోటీలో చిన్న తిరుపతి నాయుడు గెలుపొందినట్లు ప్రకటించారు. మొత్తం 138 ఓట్లుకు గాను 118 ఓట్లు పోలయ్యాయి. చిన్న తిరుపతి నాయుడుకు 78 ఓట్లు, గోవర్ధనరావుకు 36 ఓట్లు, నాలుగు చెల్లని ఓట్లు పోలయ్యాయి. దీంతో చిన్న తిరుపతి నాయుడు గెలుపొందినట్లు ఎన్నికల అధికారులు ప్రకటించారు. అసోసియేషన్ కు నూతనంగా ఎన్నికైన వారు మూడు సంవత్సరాలు పదవిలో కొనసాగుతారన్నారు. ఎన్నికల అధికారులుగా ఏపీఎస్పీ రిటైర్డ్ పోలీస్ అధికారులు కే రంగయ్య, పీ వీరయ్య, ఏకే అరవిందన్ వ్యవహరించారు. అనంతరం కార్యదర్శిగా గెలుపొందిన చిన్న తిరుపతి నాయుడు మాట్లాడుతూ తమపై నమ్మకంతో గెలిపించిన అసోసియేషన్ సభ్యులకు ఆయన ధన్యవాదాలు తెలిపారు. అధ్యక్షులు తాటి కృష్ణారావు నాయుడు సారథ్యంలో అందరిని కలుపుకొని పెన్షనర్స్ సమస్యల పరిష్కారం కు, అసోసియేషన్ అభివృద్ధికి తమ వంతు కృషి చేస్తానని తిరుపతి నాయుడు అన్నారు.

## వైసీపీ కార్యాలయంలో సావిత్రిబాయి పూలే 195వ జయంతి

**పిడుగురాళ్ల మేజర్ న్యూస్ :** భారత దేశంలోని తొలి మహిళా ఉపాధ్యాయురాలు సావిత్రీ బాయి పూలే 195వ జయంతిని బుధవారం పిడుగురాళ్ల పట్టణం వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ కార్యాలయం నందు ఆమె చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించిన వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు. కార్యకర్తలు. ఈ సందర్భంగా పిడుగురాళ్ల వైసీపీ మండల అధ్యక్షుడు మాదల కిరణ్ కుమార్ మాట్లాడుతూ.. సావిత్రిబాయి పూలే 1831 జనవరి 3న జన్మించారు. ఈరోజు ఆమె 195 వ పుట్టినరోజు భారతదేశ మొట్టమొదటి మహిళా ఉపాధ్యాయురాలు సావిత్రిబాయి పూలే సామాజిక సంస్కర్తగా మహిళా విద్య కోసం చేసిన కృషికి గుర్తుగా ఈరోజున ఆమె పుట్టినరోజు జరుపుకుంటామన్నారు. ఆడపిల్లల చదువు కోసం నిరంతరం పాటుపడిన మహిళా చైతన్య మూర్తి, సమాజంలో రుగ్మతులు రూపుమాపటానికి విశేష కృషి చేసిన సామాజిక ఉద్యమ కార్యని సావిత్రిబాయి పూలే జయంతి సందర్భంగా వారికి ఘన నివాళులు అర్పిస్తున్నామన్నారు.



ఈ కార్యక్రమంలో చల్ల పిచ్చిరెడ్డి, మాదల సుధీర్, కందులూరి శివయ్య, పాశం శ్రీనివాస రెడ్డి, చిట్టి పోయిన నరసింహారావు, గాదె అనంతరామిరెడ్డి, బీరవల్లి రామిరెడ్డి, షేక్ జానీ బాబు, షేక్ దర్యావాలి, మంద వెంకట్రావు, భీమవరపు అయ్యప్ప, వేముల కిరణ్ బాబు, గున్నంరెడ్డి చిన్న రమణారెడ్డి, సైయిద్ సుభాని, బచ్చా మేస్త్రి, పుణ్యాల చంద్రారెడ్డి, కానాల శ్రీనివాసరెడ్డి, దొండేటి వెంకటరెడ్డి, షేక్ సుభాని తదితరులు పాల్గొన్నారు.

## టీడీపీ కార్యాలయంలో సావిత్రిబాయి పూలే 195వ జయంతి




**పిడుగురాళ్ల మేజర్ న్యూస్ :** పిడుగురాళ్ల పట్టణంలోని తెలుగుదేశం పార్టీ కార్యాలయం నందు "సావిత్రిబాయి పూలే" 195వ జయంతి సందర్భంగా పూలే చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా జయంతి వేడుకలు మహిళలు, కూటమి ముఖ్య నాయకుల సమక్షంలో నిర్వహించడం జరిగింది.

ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు పిల్లి చెన్నారావు,జనసేన పార్టీ పిడుగురాళ్ల మండల అధ్యక్షులు కామిశెట్టి రమేష్, జనసేన ఉమ్మడి గుంటూరు జిల్లా కార్యదర్శి దూదేకుల కాశీం, టీడీపీ పల్నాడు జిల్లా మైనార్టీ అధ్యక్షులు అమీర్ అలీ, పట్టణ బీసీ అధ్యక్షులు వల్లపు రామకృష్ణ, 27వ ఇంచార్జ్ గంగరాజు, 16వ వర్డ్ ఇన్చార్జి జమ్మి శెట్టి రామకృష్ణ, బిజిలి వెంకట్రావు, తెలుగు మహిళలు చల్లగుండ సీత, జనసేన వీర మహిళ సింగంశెట్టి రమణ, బీజేపీ జెపి నాయకురాలు నూతి అరుంధతి, జనసేన నాయకులు అడపా వెంకట్, కామిశెట్టి అమర లింగేశ్వరరావు, (రంగా) బేతంచర్ల ప్రసాద్, జిల్లా ప్రోగ్రాం కమిటీ సభ్యులు దూదేకుల సలీం, బయ్యవరపు రమేష్, గుర్రం కోటేశ్వరరావు,ధీ కొండ కిరణ్, తోటరామదాసు, కొమిరిశెట్టి సతీష్, పెదకొలిమి కిరణ్ కుమార్, కంభంపాటి ముక్కంటి, కామిశెట్టి అశోక్, పట్టణ తెలుగుదేశం, నాయకులు జనసేన, బీజేపీ పార్టీల నాయకులు, మహిళలు అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

## 6న పశుసంవర్ధక శాఖ రాష్ట్ర స్థాయి సమావేశం

**గుంటూరు జిల్లా పరిషత్ మేజర్ న్యూస్ :** పశుసంవర్ధక శాఖకు సంబంధించిన వృత్తిపరమైన అంశాలు చర్చించుటకు రాష్ట్ర స్థాయి సమావేశాన్ని ఈ నెల 6వ తేదీన నిర్వహిస్తున్నట్లు ఆంధ్రప్రదేశ్ వెటర్నరీ కౌన్సెల్ అధ్యక్షులు డా.పి.వి.లక్ష్మయ్య తెలిపారు. ఈ మేరకు శనివారం ఒక ప్రకటన విడుదల చేశారు. వెటర్నరీ రాష్ట్ర అధికారుల సంఘం, రాష్ట్ర వెటరినరీ అసిస్టెంట్ సర్జన్స్ అసోసియేషన్, రాష్ట్ర నిరుద్యోగ వెటరినరీ గ్రాడ్యుయేట్స్ అసోసియేషన్, ఎపివిఏ అసోసియేషన్, వెటర్నరీ కౌన్సిల్ ఆఫ్ ఇండియా సభ్యులు, వెటరినరీ యూనివర్సిటీ టీచర్స్ అసోసియేషన్లతో సమావేశం నిర్వహిస్తున్నామన్నారు. ఈ సమావేశం గుంటూరు పట్టణంలోని ఆంధ్రప్రదేశ్ వెటర్నరీ కౌన్సెల్ కార్యాలయం లో 6వ తేదీ ఉదయం11 గంటలకు ప్రారంభం అవుతుందని అన్నారు. రాష్ట్ర స్థాయి సమావేశంలో సంబంధిత సంఘాల ప్రతినిధులు హాజరై సూచనలు, సలహాలు అందించాలని లక్ష్మయ్య కోరారు.

## నూతన సంవత్సర సందర్భంగా ప్రజలకు అభినందనలు - సుమంత్ రెడి

**రెంటచింతల మేజర్ న్యూస్ :** రెంటచింతల మండల ప్రజానీకానికి నూతన సంవత్సర శుభాకాంక్షలను మాజీ వైస్ ఎంపీపీ సుమంత్ రెడ్డి తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నూతన సంవత్సరం ప్రతి కుటుంబానికి ఆరోగ్యం, ఆనందం, శాంతి, అభివృద్ధిని తీసుకురావాలని ఆకాంక్షించారు. మండలంలోని రైతులు, యువత, మహిళలు అన్ని వర్గాల ప్రజలు ముందుకు సాగుతూ సమిష్టి అభివృద్ధికి తోడ్పడాలని కోరారు. అలాగే రాబోయే రోజుల్లో రెంటచింతల మండలం మరింత ప్రగతిపథంలో నడవాలని ఆశాభావం వ్యక్తం చేస్తూ ప్రజలందరికీ మరోసారి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు.

## మార్కెట్ యార్డ్ చైర్మన్ లింగ బ్రహ్మయ్యకు అబ్బిరెడ్డి శుభాకాంక్షలు

**రెంటచింతల మేజర్ న్యూస్ :** మార్కెట్ యార్డ్ చైర్మన్గా బాధ్యతలు స్వీకరించిన లింగ బ్రహ్మయ్యకు రెంటచింతల మండల తెదేపా పార్టీ అధ్యక్షులు అబ్బిరెడ్డి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ లింగ బ్రహ్మయ్య నాయకత్వంలో మార్కెట్ యార్డ్ మరింత అభివృద్ధి చెందుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు. రైతుల సమస్యల పరిష్కారానికి ప్రాధాన్యత ఇస్తూ పారదర్శక పాలన అందించాలని కోరారు. రైతులకు మేలు చేసే నిర్ణయాలు తీసుకుంటూ మార్కెట్ యార్డ్ ద్వారా వ్యవసాయ రంగ అభివృద్ధికి కృషి చేయాలని ఆకాంక్షిస్తూ ఆయన శు భాకాంక్షలు తెలిపారు.

## ప్రజాసంక్షేమ దిశగా మరో అడుగు

### - విద్యుత్ ఛార్జీల తగ్గింపు

**రెంటచింతల మేజర్ న్యూస్ :** రాష్ట్రంలో విద్యుత్ ఛార్జీలు తగ్గించిన నేపథ్యంలో కూటమి ప్రభుత్వానికి మున్నా ప్రభు రాజ్ అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యుత్ ఛార్జీల తగ్గింపు నిర్ణయం ప్రజలకు, ముఖ్యంగా సామాన్యులు, రైతులు, చిన్న వ్యాపారులకు ఎంతో ఊరటనిచ్చే చర్యగా పేర్కొన్నారు. పెరిగిన జీవన వ్యయాల మధ్య ప్రభుత్వం తీసుకున్న ఈ నిర్ణయం ప్రజలపై భారం తగ్గించడమే కాకుండా రాష్ట్ర అభివృద్ధికి దోహదపడుతుందని అన్నారు. ప్రజల సంక్షేమాన్ని దృష్టిలో పెట్టుకుని ఇలాంటి ప్రజాప్రయోజన నిర్ణయాలు తీసుకుంటున్న కూటమి ప్రభుత్వానికి ఆయన కృతజ్ఞతలు తెలియజేశారు.

# సావిత్రిబాయి పూలే పోరాటం నేటి తరం మహిళలకు స్ఫూర్తి



శాసనసభ్యులు కన్నా లక్ష్మీనారాయణ. ఘనంగా సావిత్రి పూలే 195 వ జయంతి వేడుకలు.

**సత్తెనపల్లి, మేజర్ న్యూస్ :** అణగారిన వర్గాల హక్కుల కోసం పోరాడిన ధీశాలి, తొలి మహిళ ఉపాధ్యాయుని సావిత్రిబాయి పూలే పోరాట స్ఫూర్తి నేటి తరం మహిళలకు ఆదర్శమని శాసనసభ్యులు లక్ష్మీనారాయణ అన్నారు. పట్టణంలోని రఘురామ్ నగర్ ప్రజావేదిక నందు సావిత్రిబాయి పూలే 195 వ జయంతి సందర్భంగా శాసన సభ్యులు కన్నా లక్ష్మి నారాయణ ఘన నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా కన్నా మాట్లాడుతూ సావిత్రిబాయి పూలే సేవలను కొనియాడారు. కార్యక్రమం లో నియోజవర్గ పరిశీలకులు తాత జయప్రకాష్ నారాయణ, పల్నాడు జిల్లా తెదేపా ఉపాధ్యక్షులు దరువూరి నాగేశ్వరరావు, మండల పార్టీల అధ్యక్షులు, కూటమి అనుబంధ సంఘాల బాధ్యులు తదితరులున్నారు.

**బీసీ సంఘాల ఆధ్వర్యంలో........** సావిత్రిబాయి పూలే 195 వ జయంతి వేడుకలు పట్టణంలోని శాలివాహన నగర్ లోని ప్రాథమిక పాఠశాలలో సావిత్రి చిత్ర పటానికి పూల మాల వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా బీసీ సంఘాల నాయకులు మాట్లాడుతూ నిమ్న కులాల కోసం పనిచేసిన సామాజిక సంస్కర్త సావిత్రిబాయి పూలే అని కొనియాడారు.. భారతదేశపు మొట్టమొదటి మహిళా ఉపాధ్యాయురాలుగా పేరు గడించారన్నారు. మహిళా విద్య, బాల్యవివాహాల నిర్మూలన, అనగారిన వర్గాల హక్కుల కోసం పోరాడిన ధీశాలి సావిత్రిబాయి పూలే అన్నారు.సామాజికంగా అణిచివేతకు గురైన తరగతులు, మహిళలకు విద్యను ప్రోత్సహించడంలో సావిత్రిబాయి పూలే కృషి అభినందనీయమని అన్నారు. అనంతరం విద్యార్థిని, విద్యార్థులకు బిస్కెట్లు, చాక్లెట్లు పంపిణీ చేయడం జరిగింది తదనంతరం మహిళా ఉపాధ్యాయురాలు నబీరున్నిష ను శాలువాతో సత్కరించడం జరిగింది.ఈ కార్యక్రమంలో బీసీ సంఘ నాయకులు మంగళ పూరి నాగేశ్వరావు, చింకా అంకమ్మరావు, గుంటూరు తులసి రామ్, కుమ్మరి దస్తగిరి, పులహరి భానోజి, చావల వెంకటేశ్వర్లు, మోదుగుల బాబ్జి, గుంటూరు గోవింద్ ఉపాధ్యాయ సిబ్బంది ప్రేమ కుమార్, శ్రీనివాస్, అబ్దుల్ ఖాదర్ తదితరులు ఉన్నారు.



**వైయస్సార్ సిపి ఆధ్వర్యంలో........**

సావిత్రి బాయ్ పులె జయంతి సందర్భంగా రాష్ట్ర బీసీ సెల్ కార్యదర్శి రాజారపు శివ నాగేశ్వర రావు ఆధ్వర్యంలో వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ



ఆఫీసులో సావిత్రి బాయ్ పులే చిత్రపటానికి పూలమాలవేసి ఘనంగా నివాళు లర్పించారు. మున్సిపల్ చైర్ పర్సన్ చల్లంచల సాంబశివరావు, పట్టణ కన్వీనర్ షేక్ మౌలాలి, పట్టణ బీసీ విభాగం అధ్యక్షులు తుమ్మల వెంకటేశ్వరరావు, అచ్యుత శివప్రసాద్, రాష్ట్ర మైనార్టీ సెల్ కార్యదర్శి షేక్ జానీ, జిల్లా దివ్యాంగుల విభాగం అధ్యక్షుడు షేక్ గోరా, జిల్లా ఎస్సీ సెల్ కార్యదర్శి పెద్దింటి నాగేశ్వరరావు, గుజ్జర్లపూడి సతీష్, పట్టణ నాయకులు షేక్ జలీల్, పెట్టింటి చిట్టి, బీసీ నాయకులు లోక మాధవ గాత్రం కోటేశ్వరావు, వేముల శ్రీదేవి, పల్లపు అంకమ్మరావు, వేముల ప్రసాదరావు, సెగ్గం ఆంజనేయులు, రాజారపు సాంబశివరావు, పులహరి భానుజీ, ఉల్లంగుల ప్రసాదు, రోహిత్ తదితరులు పాల్గొన్నారు.

# పాఠశాలల బలోపేతం కోసం స్పెషల్ డ్రైవ్ నిర్వహిస్తున్న హెచ్ఎం ఎస్ శోభా దేవి





**దుగ్గిరాల, మేజర్ న్యూస్ :**దుగ్గిరాల గ్రామంలోని బాలి కోన్నత పాఠశాల ను బలోపేతం చేసేందుకు, ఉత్తీర్ణశాతం ను పెంచేందుకు పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు ఎస్ శోభా దేవి ప్రత్యేక శ్రద్ధ కనబరుస్తున్నారు. పాఠశాలకు గైర్హాజరవుతున్న విద్యార్థు నుల కోసం స్పెషల్ డ్రైవ్ పేరుతో గ్రామాల బాటన పట్టి ఇంటింటికి వెళ్లి ఇంటి వద్దనే ఉంటున్న విద్యార్థు నుల తల్లిదండ్రుల.పై ఫోకస్ పెట్టటం విశేషం. దుగ్గిరాల బాలికోన్నత పాఠశాల కు మండల పరిధిలోనే ఒక విశిష్ట స్థానాన్ని పొందిన నేపథ్యంలో, ఆ స్థానాన్ని మరింత పెంచే స్థాయిలో ప్రధానోపాధ్యాయురాలు ఎస్ శోభాదేవి తగు విధంగా కృషి చేస్తున్నారు. గ్రామంలోని చెన్నకేశవ నగర్ లో నివాసం ఉంటూ పాఠశాలకు వస్తున్న విద్యార్థు నులు గైర్హాజర కావడంతో గైర్హాజరైన విద్యార్థు నుల కోసం పాఠశాల ఉపాధ్యాయుల బృందం తల్లిదండ్రుల.లో అవగాహన పెంచేందుకు ఇళ్ళకి తరలి వెళ్లారు .పాఠశాలకు . రాకుండా ఉంటున్న విద్యార్థు ను.ల ఇళ్ళకు వెళ్లి తల్లిదండ్రులతో మాట్లాడి పాఠశాలకు . సక్రమంగా పంపించి వలసినదిగా తల్లిదండ్రులను కోరటం చెప్పుకోదగ్గ విషయమే .పాఠశాలల కు. గైర్హాజరవుతున్న విద్యార్థు నులపై శ్రద్ధ తీసుకోవడంతో పాటు నూరు రోజుల ప్రణాళికలో భాగంగా విద్యార్థు నులపై ప్రత్యేక శ్రద్ధ తీసుకుని జరగబోయే పదో తరగతి పరీక్షలలో నూటికి నూరు శాతం సాధించడమే గాక జిల్లా స్థాయిలో బాలికల పాఠశాలకు ఉన్న స్థాయిని మరింత పెంచేందుకు హెచ్ఎం శోభా దేవి, ఉపాధ్యాయుల బృందం కూడా విద్యార్థు నులపై రోజువారి ఆలోచనలను పెంచేందుకు ఎనలేని అవకాశాల ను గుర్తించి ,ఆ దిశగా వడివడిగా అడుగులు వేస్తున్నారు. దుగ్గిరాల బాలి కోఉన్నత పాఠశాల ఉపాధ్యాయుల బృందం పిల్లలపై తీసుకుంటున్న అవకాశాలను వినియోగించుకుని ఉన్నత విద్యా వనరుల కై పోటీ పడుతూ ,తమ పాఠశాలను మెరుగుపరుచుకోవాలని తపనతో ముందున్న ప్రతి అవకాశాన్ని సద్వినియోగించుకుంటూ ముందుకెళ్లడాన్ని పలువురు హర్షిస్తున్నారు . ఇదే బాటలో ప్రతి పాఠశాల లోని ఉపాధ్యాయుల బృందం ఆ దిశగా ముందుకెళితే నూటికి నూరు శాతం సాధించడమే కాక బడికి మానివేసే విధానం ను అరికట్టి, ప్రభుత్వ పాఠశాల.లు మరింతగా బలపడట.మే. జరుగుతుందంటున్నారు.

# బాల్య వివాహాల నిషేధ చట్టం పై అవగాహన సదస్సు




**గురజాల, మేజర్ న్యూస్** మాడుగుల గ్రామం లోని ఎస్టీ కాలనీలో గురజాల మండల న్యాయ సేవాధికార సంస్థ ఆధ్వర్యంలో శనివారం బాల్య వివాహ నిషేధ చట్టంపై అవగాహన సదస్సు ఏర్పాటు చేశారు. ముఖ్య అతిథిగా పాల్గొన్న సీనియర్ సివిల్ జడ్జి వైస్ శ్రీనివాసరావు మాట్లాడుతూ నేటి పిల్లలే రేపటి పౌరులున్నారు. చిన్న వయసులోనే పెళ్లిళ్లు చేయడం ద్వారా వారి భవిష్యత్తును ఆరోగ్యాన్ని బుగ్గిపాలు చేస్తున్నామన్నారు. బాల్య వివాహం ఒక సామాజిక నేరమన్నారు. దీన్ని అరికట్టడం కేవలం ప్రభుత్వ బాధ్యత మాత్రమే కాదని సమాజంలోని ప్రతి ఒక్కరి బాధ్యత అన్నారు. అమ్మాయికి 18 సంవత్సరాలు, అబ్బాయికి 21సంవత్సరాలు నిండకుండా వివాహం చేయడం నేరమన్నారు. చిన్న వయసులో గర్భం దాల్చడం వలన తల్లి, బిడ్డల ప్రాణాలకి ముప్పు వాటిల్లుతుందన్నారు. పెళ్లి కారణంగా బాలికలు చదువుకు దూరం అవుతున్నారన్నారు. వారి కలలు అసంపూర్తిగానే మిగిలిపోతున్నాయన్నారు. ఎక్కడైనా బాల్య వివాహం జరుగుతున్నట్లు సమాచారం ఉంటే చైల్డ్ లైన్ నెంబర్ 1098, లేదా 100 నంబర్లకు ఫోన్ చేసి సమాచారం అందించాలని అన్నారు.ఈ కార్యక్రమంలో మెడికల్ ఆఫీసర్ హిమబిందు బాల్య వివాహాల వల్ల వచ్చే ఆరోగ్య సమస్యల గురించి తెలియజేశారు. సి.డి.పి.ఓ. అపరంజి మాట్లాడుతూ బాల్య వివాహాలు జరుగుతున్నప్పుడు ఫిర్యాదు అందిస్తే వెంటనే వివాహాన్ని ఆపుదలచేసి బాలికలకు రక్షణ కల్పిస్తామని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో షేక్ జానీ భాష, అడిషనల్ పబ్లిక్ ప్రాసిక్యూటర్ కత్తి చలమరాజు బార్ అసోసియేషన్ జనరల్ సెక్రటరీ, అంగన్వాడీ వర్కర్లు, ఏ.ఎన్.ఎం.లు. ఆశా వర్కర్లు, పాల్గొన్నారు.

## ఈనెల 18న శ్రీ పోలయ్య వేమన జడ్పీహెచ్ఎస్ పూర్వ విద్యార్థుల సంఘం జనరల్ బాడీ సమావేశం

**పెదకాకాని మేజర్ న్యూస్ :** శ్రీ పోలయ్య జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల నంబూరు పూర్వ విద్యార్థుల జనరల్ బాడీ సమావేశం జనవరి 18న మ ధ్యాహ్నం రెండు గంటలకు నంబూరు గ్రామంలోని శ్రీ కన్యకా పరమేశ్వరి ఆలయ ఎదురుగా ఉన్న హాస్టల్ భవనం నందు నిర్వహించబడును అని సంఘం కార్యదర్శి నంబూరు నాగేశ్వరరావు తెలిపారు ఈ సమావేశానికి సంఘ సభ్యులతో పాటు పూర్వ విద్యార్థులు కూడా హాజరుకావాలని ఆయన కోరారు.

## పోటు మంగారావు కాలువలో పడి మృతి



**గురజాల, మేజర్ న్యూస్ :** గురజాల పట్టణానికి చెందిన పోటు మంగారావు కాలుజారి పెద్ద కాలువలో పడి మృతి చెందిన సంఘటన శనివారం జరిగినది. వివరాల ప్రకారం పోటు మంగారావు వయస్సు35 సం ఆయన చేనుకి గడ్డిముందు కొడతానికి వెళ్లి చేతులు కడుక్కోటం కోసం పెద్ద కాల్వ దగ్గరకు వెళ్లి చేయి కడుక్కుంటుండగా హార్ట్ స్ట్రోక్ వచ్చి అమాంతంగా కాలుజారి కాలల్లో పడిపోయి మృతి చెందాడు. ఆయనకు భార్య ఇద్దరు కుమార్తెలు ఉన్నారు. మృతదేహాన్ని ప్రభుత్వ వైద్యశాలకు తరలించారు. బంధువులు తీవ్ర విషాదంలో ఉన్నారు.

## సంక్రాంతి సంబరాలకు హెచ్ఎం శోభా దేవిని ఆహ్వానించిన ఎన్నారై జంపాల సుబ్బారావు



**దుగ్గిరాల, మేజర్ న్యూస్** :దుగ్గిరాల గ్రామంలో నిర్వహించే సంక్రాంతి సంబరాలకు గ్రామంలోని బాలుకో న్నత పాఠశాల ప్రధానోపా ధ్యాయురాలు ఎస్ శోభ దేవిని ఆహ్వానించినట్లు ఎన్నారై జంపాల సుబ్బారావు తెలిపారు. సంక్రాంతి సంబరాలలో భాగంగా విద్యార్థు నులకు వివిధ రకాల ఆటల పోటీలు నిర్వహించనున్న నేపథ్యంలో తమ పాఠశాలలోని విద్యార్థు నులు భాగస్వామ్యం కావాలని హెచ్ఎం శోభా దేవిని పి ఫోర్ సభ్యులు జంపాల సుబ్బారావు ఆహ్వానించారు. బాలికల పాఠశాల నుండి అధిక సంఖ్యలో విద్యార్థు నులు వివిధ పోటీల్లో పాల్గొని బహుమతులు సాధించే దిశగా తమ విద్యార్థుల్ని సంక్రాంతి సంబరాల్లో పాలుపంచుకునే విధంగా కృషి చేయాలని ఆహ్వానించారు .కార్యక్రమంలో జంపాల సుబ్బారావు, జంపాల తిరుమలరావు మృత్యుంజయరావు. తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా ఆర్ ఈ ఐ సేవా సంస్థ 55వ వార్షికోత్సవ వేడుకలు




**తెనాలి, మేజర్ న్యూస్** పట్టణంలోని పాడిసన్ పేటలో నున్న దివంగత బిషప్ డాక్టర్ గడ్డం థామస్ కాంపౌండ్ లో ఆర్ ఇ ఐ సేవా సంస్థ 55వ వార్షికోత్సవ వేడుకలు శనివారం ఘనంగా నిర్వహించారు. ఇంటర్నేషనల్ బిషప్ గడ్డం థామస్ జూనియర్ తేజ దంపతుల ఆధ్వర్యంలో నిర్వహించిన వేడుకలకు ముఖ్యఅతిథిగా తెదేపా రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి డాక్టర్ కత్తెర సురేష్ కుమార్ హాజరయ్యారు. సభకు ఐ టిడిపి రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి మల్లవరపు విజయ్ కుమార్ అధ్యక్షత వహించారు. పాస్టర్ గడ్డం డేవిడ్ వాక్య సందేశం అందించారు. సభలో ఆర్ ఈ ఐ సంస్థ నిర్వాహకులు ఇంటర్నేషనల్ బిషప్ గడ్డం సాధుతామస్ జూనియర్ మాట్లాడుతూ 55 ఏళ్లుగా సమాజ సేవ, ఆధ్యాత్మిక సేవలు అందిస్తున్నామని తెలిపారు. సంస్థ వ్యవస్థాపకులు దివంగత బిషప్ గడ్డం థామస్ ఆశయాలకు అనుగుణంగా సేవా కార్యక్రమాలు కొనసాగిస్తున్నట్లు చెప్పారు. ముఖ్య అతిథి డాక్టర్ కత్తెర సురేష్ కుమార్ మాట్లాడుతూ దేవుని ఆశీర్వాదాలు అందరిపై ఉండాలని ఆకాంక్షించారు. నిన్ను వలె నీ పొరుగు వారిని ప్రేమించుము అన్న సూక్తిని ప్రతి ఒక్కరూ ఆచరిస్తే ఎంతో మేలులు జరుగుతాయనారు. నమ్మి విశ్వాసముంచి దేవుని మార్గంలో నడిచే వారిని దేవుడు ఎల్లవేళలా అభివృద్ధి చెందేలా చేస్తారని చెప్పారు. ఆర్ ఇ ఐ సంస్థ సేవలు మరింత విస్తరించాలని ఆకాంక్షించారు. సంస్థ నిర్వాహకులు ఇంటర్నేషనల్ బిషప్ గడ్డం సాదు తామస్ జూనియర్ తేజ దంపతులకు వివాహ వార్షికోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం సభ వేదికపై అతిథులు నూతన సంవత్సర కేకును కట్ చేసి, నూతన సంవత్సర క్యాలెండర్, దేవుని వాగ్దాన సందేశాలను ఆవిష్కరించారు. అతిథుల చేతుల మీదుగా సుమారుగా 200 మంది పాస్టర్లకు నూతన వస్త్రాలు బియ్యం పంపిణీ చేశారు. అనంతరం ప్రేమా విందు ఏర్పాటు చేశారు. కార్యక్రమంలో రెవరెండ్ గడ్డం జాను బాబు, న్యాయవాది ఆలూరి నాంచారయ్య, తెదేపా నాయకులు డాక్టర్ వేమూరి శేషగిరిరావు, కోళ్ల పూడి రాజు, తదితరులు ఉన్నారు.

ఎన్.లక్ష్మినారాయణ, రీజనల్ మేనేజర్, ఫోన్ నెం. 63011 07116

## పొగమంచు ముప్పు వాహనదారులు అప్రమత్తంగా ఉండాలి రెంటచింతల ఎస్సై

**రెంటచింతల మేజర్ న్యూస్:** రెంటచింతల మండల పరిధిలో తెల్లవారుజామున పొగమంచు విపరీతంగా కమ్ముకోవడంతో ఎదురుగా వచ్చే వాహనాలు స్పష్టంగా కనిపించని పరిస్థితి నెలకొందని రెంటచింతల ఎస్సై తెలిపారు. ముఖ్యంగా ప్రధాన రహదారులు, గ్రామీణ రోడ్లపై వాహనాలు నడిపే సమయంలో ప్రమాదాల ముప్పు అధికంగా ఉందని హెచ్చరించారు. ఈ నేపథ్యంలో వాహనదారులు తక్కువ వేగంతో ప్రయాణించడంతో పాటు హెడ్‌లైట్లు, డిప్పర్లు సరిగ్గా ఉపయోగించాలని సూచించారు. అవసరం లేని ప్రయాణాలను వీలైనంతవరకు నివారించాలని, జాగ్రత్తలు పాటిస్తూ డ్రైవింగ్ చేయాలని రెంటచింతల ఎస్సై వాహనదారులకు విజ్ఞప్తి చేశారు.

## ప్రపంచ బ్రెయిల్ దినోత్సవం

**రెంటచింతల మేజర్ న్యూస్:** ప్రపంచవ్యాప్తంగా ప్రతి సంవత్సరం జనవరి 4న ప్రపంచ బ్రెయిల్ దినోత్సవాన్ని జరుపుకుంటారు. దృష్టి లోపం ఉన్నవారు చదవడం, రాయడం కోసం ఉపయోగించే బ్రెయిల్ లిపి ప్రాముఖ్యతను గుర్తు చేసుకునే ఉద్దేశంతో ఈ దినోత్సవాన్ని నిర్వహిస్తారు. ఫ్రాన్స్‌కు చెందిన లూయిస్ బ్రెయిల్ రూపొందించిన బ్రెయిల్ లిపి దృష్టి లోపం ఉన్నవారి విద్య, సమాచార ప్రాప్తి, స్వావలంబనకు మార్గం చూపింది. ఈ సందర్భంగా బ్రెయిల్ లిపి ద్వారా సమాన విద్యా అవకాశాలు కల్పించాల్సిన అవసరంపై, దృష్టి లోపం ఉన్నవారి హక్కుల పరిరక్షణపై ప్రపంచవ్యాప్తంగా అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు.

## మిరప పంటలో సమగ్ర పోషక, సస్యరక్షణపై రైతులకు శిక్షణ

**రెంటచింతల మేజర్ న్యూస్:** రెంటచింతల మండలంలో శనివారం మిరప పంటలో సమగ్ర పోషక యాజమాన్యం, సమగ్ర సస్యరక్షణ చర్యలపై రైతులకు శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా మండల వ్యవసాయ శాఖ అధికారి మాట్లాడుతూ మిరప పంటను నల్ల తామర పురుగు, తెల్ల దోమ, నల్లి, పేను వంటి రసం పీల్చే పురుగులు తీవ్రంగా నష్టం చేస్తున్నాయని తెలిపారు.ఈ పురుగులు ఆకుల అడుగు భాగంలో గుంపులుగా చేరి రసం పీల్చడం వల్ల ఆకులపై బొబ్బలు ఏర్పడి, ఆకు అంచులు పైకి ముడుచుకుపోతాయని వివరించారు. పురుగు ఉధృతి అధికంగా ఉన్నప్పుడు లేత ఆకులు ఎదగక చిన్నవిగా మారడం, మొక్కలు గిడసబారటం, పూత రాలటం, పూత పిందలుగా మారకపోవడం వంటి సమస్యలు తలెత్తుతాయని చెప్పారు. అలాగే సాధారణ తామర పురుగులకంటే భిన్నమైన తామర పురుగులు మిరప పూతలో గుంపులుగా ఉండి పుప్పొడి, ఆకుల రసం పీల్చి అధిక నష్టం కలిగిస్తాయని తెలిపారు.నివారణ చర్యలుగా రైతులు సామూహికంగా నీలి, పసుపు రంగు జిగురు అట్టలను ఎకరానికి 20 చొప్పున పొలాల్లో ఏర్పాటు చేసి పురుగు ఉధృతిని గమనించాలని సూచించారు. అజాడిరక్టిన్ 10,000 పిపిఎం 2 మిల్లీలీటర్లు లీటర్ నీటికి కలిపి పిచికారీ చేయాలని, అలాగే బవేరియా బసియానా, వర్టిసిలియమ్ లెకాని వంటి జీవ శిలీంద్రనాశినులు లేదా పంచగావ్య ద్రావణాన్ని వినియోగించవచ్చని తెలిపారు. పురుగు ఉధృతి ఎక్కువగా ఉన్నప్పుడు ఫిప్రోనిల్, ఎసిటామిప్రిడ్, సైయాంట్రానిలిప్రోల్ వంటి పురుగు మందులను మారుస్తూ పిచికారీ చేయాలని రైతులకు సూచించారు.నివారణ చర్యలుగా రైతులు సామూహికంగా నీలి, పసుపు రంగు జిగురు అట్టలను ఎకరానికి 20 చొప్పున పొలాల్లో ఏర్పాటు చేసి పురుగు ఉధృతిని గమనించాలని సూచించారు. అజాడిరక్టిన్ 10,000 పిపిఎం 2 మిల్లీలీటర్లు లీటర్ నీటికి కలిపి పిచికారీ చేయాలని, అలాగే బవేరియా బసియానా, వర్టిసిలియమ్ లెకాని వంటి జీవ శిలీంద్రనాశినులు లేదా పంచగావ్య ద్రావణాన్ని ఉపయోగించవచ్చని తెలిపారు. పురుగు ఉధృతి ఎక్కువగా ఉన్నప్పుడు ఫిప్రోనిల్, ఎసిటామిప్రిడ్, సైయాంట్రానిలిప్రోల్ వంటి పురుగు మందులను మారుస్తూ పిచికారీ చేయాలని సూచించారు.

## ప్రముఖులకు ఘన స్వాగతం పలికిన కలెక్టర్



**గుంటూరు, కలెక్టరేట్ మేజర్ న్యూస్ :** గుంటూరు పట్టణానికి శనివారం విచ్చేసిన సుప్రీమ్ కోర్టు న్యాయమూర్తి జస్టిస్ పమిడిఘంటమ్ నరసింహకు, రాష్ట్ర శాసన సభ స్పీకర్ చింతకాయల అయ్యన్న పాత్రుడుకు ఘన స్వాగతం లభించింది. బొమ్మిడాల నగర్ శ్రీ సత్య సాయి స్పిరిట్యుయల్ ట్రస్ట్ లో ఆంధ్ర సారస్వత పరిషత్తు నిర్వహిస్తున్న మూడవ ప్రపంచ తెలుగు మహాసభలలో పాల్గొనుటకు విచ్చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన న్యాయమూర్తి బి.సాయి కల్యాణ్ చక్రవర్తి, జిల్లా కలెక్టర్ ఏ.తమీమ్ అన్సారియా, పోలీస్ సూపరింటెండెంట్ వకుల్ జిందాల్, రెవిన్యూ డివిజనల్ అధికారి శ్రీనివాస రావు, ఇతర అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# వినుకొండ మాజీ శాసనసభ్యులు బొల్లా పై గుండాల స్వనోమ్ చేసిన నిరాధార ఆరోపణలను



**వినుకొండ మేజర్ న్యూస్:** శనివారం స్థానిక వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మున్సిపల్ వైస్ చైర్మన్ భేతం గాబ్రియేలు , కౌన్సిలర్ జయరాజు , మున్సిపల్ కోఆప్షన్ సభ్యులు పెడతారు దేవదాసుతో పాటు పలువురు పార్టీ నాయకులు పాల్గొని స్వనోమ్ వ్యాఖ్యలను తప్పుబట్టారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, ఒక సామాన్య పత్రికా విలేకరిగా ఉన్న వ్యక్తికి జడ్పీ కోఆప్షన్ సభ్యునిగా అవకాశం కల్పించినప్పటికీ, అదే పార్టీ నాయకులపై అసత్య ఆరోపణలు చేయడం దారుణమని విమర్శించారు.ఎన్ఎస్పీ కాలనీలో చర్చిని పడగొట్టారన్న ఆరోపణలు పూర్తిగా అవాస్తవమని స్పష్టం చేశారు. ఎన్ఎస్పీ కాలనీ నిర్మాణ సమయంలో అక్కడ చర్చి లేదని, కాలనీలోని ఒక ఇంట్లో మాత్రమే ప్రార్థనలు నిర్వహించుకున్నారని తెలిపారు.ఎన్ఎస్పీ కాలనీలోని 23 ఎకరాల భూమిని ప్రభుత్వం ద్వారా స్వాధీనం చేసుకొని మున్సిపాలిటీకి అప్పగించిన ఘనత మాజీ ఎమ్మెల్యే బొల్లా బ్రహ్మనాయుడు దేనని గుర్తు చేశారు. కోట్ల రూపాయల విలువైన స్థలాన్ని కలిగిన ఏకైక మున్సిపాలిటీగా వినుకొండ రికార్డుల్లోకి వెళ్లిందన్నారు.50 ఏళ్ల క్రితం నిర్మించిన ఎన్ఎస్పీ కాలనీ భవనాలు శిథిలావస్థకు చేరడంతో, ప్రభుత్వమే విద్యుత్ సరఫరాను నిలిపివేసి, నివాసానికి అనర్హమని నోటీసులు జారీ చేసిన విషయాన్ని గుర్తు చేశారు. అలాంటి పరిస్థితుల్లో ఇళ్లను బలవంతంగా తొలగించారనడం అబద్ధమని ప్రశ్నించారు.ఏబీఎన్ ఆస్తుల విషయానికి వస్తే, అవి అన్యాక్రాంతమవకుండా పరిరక్షించిన ఘనత కూడా బొల్లా బ్రహ్మనాయుడు కే దక్కుతుందన్నారు. ఏబీఎన్ ఆస్తులను ఎవరు ఆక్రమించారు? ఎవరు అమ్ముకున్నారు ఎవరు అక్రమ నిర్మాణాలు చేపట్టారు మిస్సమ్మ బంగళాలో (జయప్రద బంగ్లా) శిలువను ఎవరు తొలగించారు అనే విషయాలపై స్వనోమ్ సమాధానం చెప్పాలని సవాల్ విసిరారు.తెలుగుదేశం పార్టీ హయాంలోనే భూములన్నీ ఆక్రమణకు గురయ్యాయని, ఆ పార్టీ అధికారంలోకి వచ్చిన తరువాతే దళితులపై దాడులు పెరిగాయని ఆరోపించారు. నిజంగా దళితుల పక్షాన నిలబడాలంటే, టీడీపీ ప్రభుత్వంపై పోరాటం చేయాలని సూచించారు. జగన్ పేరు చెప్పుకుంటూ, సొంత పార్టీ నాయకులపై అసత్యాలు ప్రచారం చేయడం మంచి రాజకీయ సంస్కృతి కాదన్నారు.ఎన్ఎస్పీ కాలనీ తొలగింపు సమయంలో చర్చికి అవసరమైతే మరోచోట స్థలం ఇస్తామని, అర్హులైనవారు ప్రభుత్వ ఇంటి స్థలాలకు దరఖాస్తు చేసుకోవాలని బ్రహ్మనాయుడు స్పష్టంగా చెప్పినట్లు గుర్తు చేశారు.ఇమ్మానుయేల్ తెలుగు బాప్టిస్ట్ చర్చిలో మీరు జోక్యం చేసుకున్న తరువాతే మూడు వర్గాలుగా చీలిపోయిందని, చర్చికి సంబంధించిన 33 లక్షల రూపాయల నగదు బాండ్లు మీ వద్దనే ఉన్నాయన్న ప్రశ్నకు సమాధానం ఇవ్వలేకనే ప్రెస్ మీట్ పెట్టి అసత్యాలు ప్రచారం చేస్తున్నారని ఆరోపించారు.వినుకొండ నియోజకవర్గంలో రోజురోజుకీ వినుకొండ మాజీ శాసనసభ్యులు బొల్లా బ్రహ్మనాయుడు కి ప్రజలలో పెరుగుతున్న ఆదరణలు చూసి ఓర్వలేక కొంతమంది శక్తులు ఇతనిని ప్రోత్సహిస్తున్నారని వినుకొండ ప్రజలందరికీ తెలుసు. పాస్టర్స్ అసోసియేషన్ సభ్యుడిగా ఉండి, తెలుగు బాప్టిస్ట్ చర్చి రాజకీయాల్లో జోక్యం చేసుకొని, వందేళ్ల చరిత్ర ఉన్న సంప్రదాయాన్ని తుంగలో తొక్కుతూ కమిటీ ఎన్నికలు నిర్వహించడంపై ఆందోళన వ్యక్తం చేశారు.మాజీ ఎమ్మెల్యే బొల్లా బ్రహ్మనాయుడు కి నమ్మిన బంటుగా ఉంటూనే, విపక్షంలా వ్యవహరిస్తూ దళితులపై చాడీలు చెప్పడం, గ్రూపు రాజకీయాలను ప్రోత్సహించడం మానుకోవాలని హితవు పలికారు. ఇప్పటికైనా విధానం మార్చుకొని దళితుల సమస్యలపై నిజాయితీగా పోరాటం చేస్తే తాము మద్దతిస్తామని స్పష్టం చేశారు.మీ వద్ద ఉన్న 30 లక్షల రూపాయల చర్చి బాండ్లను కమిటీకి ఎప్పుడు అప్పగిస్తారో చెప్పాలని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో, ఆస్తుల పరిరక్షణ కోసం బొల్లా బ్రహ్మనాయుడు ఆధ్వర్యంలో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ సమక్షంలో ఆందోళనలు చేపట్టేందుకు సిద్ధంగా ఉన్నామని హెచ్చరించారు.ఇలాంటి దళిత వ్యతిరేక శక్తులను ప్రోత్సహిస్తున్న నాయకులకు మా సూచన గుండాల స్వనోమ్ వ్యక్తికి ఎంత ఆదరించినా, వెన్నుపోటు పొడవడం ఆయన సహజ లక్షణం అన్నది గుర్తించాలి. గత అనుభవాలే దీనికి నిదర్శనం.ఇలాంటి దళిత వ్యతిరేక వ్యక్తులను ఇంకా కొనసాగిస్తూ, ప్రోత్సహిస్తూ ఉంటే, ఆ ప్రభావం తప్పకుండ మీపై పడుతుంది. ఫలితంగా మీరు దళిత సమాజం నుంచి వ్యతిరేకతకు, అసహనానికి గురికావాల్సి వస్తుంది. అని కొనియాడారు.

## బీసీ యునైటెడ్ ఫ్రంట్ ఆధ్వర్యంలో ఘనంగా మహాత్మ సావిత్రిబాయి పూలే జయంతి వేడుకలు



**గుంటూరు సిటీ మేజర్ న్యూస్:** సావిత్రిబాయి పూలే జీవితాన్ని స్ఫూర్తిగా తీసుకొని మహిళ ఉపాధ్యాయురాలుగా పాఠశాలను ప్రారంభించి అనేకమందికి విలువలతో కూడిన విద్యా బోధనలు అందిస్తూ ముందుకు సాగుతున్న శ్రీ సాయి విద్యానికేతన్ సెక్రటరీ కరస్పాండెంట్ మామిడి లీలావతి సేవలు అభినందనీయమని బీసీ యునైటెడ్ ఫ్రంట్ వ్యవస్థాపక అధ్యక్షులు, బీసీ ఉద్యోగ సంక్షేమ సంఘం అధ్యక్షులు పావులూరు హనుమంతరావు అన్నారు. సావిత్రిబాయి పూలే జయంతి సందర్భంగా స్థానిక ఆర్ అగ్రహారంలోని శ్రీ సాయి శారదానికేతన్ పాఠశాలలో మహిళా అధ్యక్షురాలు అంగలకుదురు సుశీల ఆధ్వర్యంలో సావిత్రిబాయి పూలే జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించిన అనంతరం పావులూరి మాట్లాడుతూ భారతీయ సంఘ సంస్కర్త, రచయిత్రి, తొలి మహిళా ఉపాధ్యాయురాలు, సమాజ విప్లవకారిణి తొలి మహిళా ఉపాధ్యాయురాలు, కుల వ్యవస్థ వ్యతిరేకి, మహిళా హక్కుల సంరక్షకురాలు, పేదల పక్షపాతి, ధైర్య కవచం ధరించిన ధీశాలి, బహు ముఖ ప్రజ్ఞాశాలి అయిన సావిత్రిబాయి పూరీ కులమతాలకు అతీతంగా సమానత్వ సాధనకు కృషి చేసిన మహోన్నత మహిళ నిమ్న వర్గాల అభ్యున్నతికి ఎనలేని కృషి చేసిన సావిత్రిబాయి పూలే జీవితం ఆదర్శనీయమని అన్నారు. ముఖ్యంగా మహిళలకు విద్య అవకాశాల కల్పనలో సావిత్రిబాయి పూలే కృషి ఎనలేనిదని అన్నాడు అంతేకాకుండా సమాజంలో అనేక సంస్కరణలకు కృషిచేసి అనేక మందికి ఆదర్శంగా నిలిచిన మహోన్నత మహిళ వ్యక్తిత్వం సావిత్రిబాయి పూలే సొంతమని అన్నారు.మన ఏకైక శత్రువు అజ్ఞానమని, అన్ని సమస్యలకు ఔషధం విద్య అంటూ ప్రచారం చేసిన సావిత్రిబాయి ఆధునిక విద్యకు తల్లిగా' మహిళా విముక్తిరాత, గొప్ప మానవతావాదిగా విప్లవరాణి అయిన సావిత్రిబాయి పూలే సుసంపన్న జీవితం నేటి యువతలానికి దారి దీపం కావాలి అని ఆమె మహోన్నత ఆశయాలను కలిసికట్టుగా ముందుకు కొనసాగించాలని సూచించారు. అనంతరం పాఠశాల ఉపాధ్యాయులకు బీసీ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో ప్రత్యేక సన్మానం గావించారు. ఈ కార్యక్రమంలో బిసి సంక్షేమ సంఘం ఆర్గనైజింగ్ సెక్రటరీ నాగరాజ కుమారి, డాక్టర్ ముంజెపల్లి శివకుమార్, పాఠశాల ఉపాధ్యాయులు ఎస్ వసుంధర రాణి, పి సుబ్బలక్ష్మి, ఏ అన్నపూర్ణ, డి పద్మజ, యు. భవాని తదితరులు పాల్గొన్నారు.

# సావిత్రిబాయి పూలే సేవలు మరువలేనివి

### బీసీ సంక్షేమ సంఘం మంగళగిరి నియోజకవర్గ అధ్యక్షులు దోకిపర్తి శ్రీనివాసరావు



**మంగళగిరి,మేజర్ న్యూస్:** భారతదేశ మొదటి మహిళా ఉపాధ్యాయురాలు సావిత్రిబాయి పూలే సేవలు మరువలేనివని బీసీ సంక్షేమ సంఘం మంగళగిరి నియోజకవర్గ అధ్యక్షులు దోకిపర్తి శ్రీనివాసరావు కొనియాడారు. నగరంలోని బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యాలయంలో శనివారం బీసీ సంక్షేమ సంఘం నియోజకవర్గ అధ్యక్షులు దోకిపర్తి శ్రీనివాసరావు, రాష్ట్ర యువజన విభాగం అధ్యక్షులు మారేపల్లి మహేష్ ఆధ్వర్యంలో సావిత్రిబాయి పూలే 194వ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా బీసీ సంక్షేమ సంఘం నేతలు సావిత్రిబాయి చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. అనంతరం జరిగిన కార్యక్రమంలో బీసీ సంక్షేమ సంఘం నియోజకవర్గ అధ్యక్షులు దోకిపర్తి శ్రీనివాసరావు మాట్లాడుతూ... సావిత్రి భాయి పూలే అంటే మహిళా చైతన్యమని, మహిళల సమస్యలకు పరిష్కార మార్గం చూపిన మహనీయురాలు అని కొనియాడారు. దేశంలో మహిళలకు విద్యా అవకాశాలు కల్పించాలని పోరాడిన గొప్ప యోధురాలు సావిత్రిబాయి పూలే అన్నారు. బాల్య వివాహల రుద్దు పై పోరాడిన గొప్ప చరిత్ర ఆమె దన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా కోఆర్డినేటర్ స్వాతి గౌడ్, పట్టణ మహిళా అధ్యక్షురాలు జయలక్ష్మి, నియోజకవర్గ ప్రధాన కార్యదర్శి మంగళగిరి ప్రసాద్, పట్టణ అధ్యక్షులు జొన్నాదుల వెంకటకృష్ణ, ఉపాధ్యక్షులు తోట గౌరీ శంకర్, యువజన విభాగం అధ్యక్షులు ఆలా శివాజీ, జిల్లా నాయకులు ఉడత శ్రీనివాస్, జంజనం వరప్రసాద్ తదితరులు పాల్గొన్నారు. అనంతరం పాత మంగళగిరి జి.ఆర్ స్కూల్లో సావిత్రిబాయి పూలే జయంతి వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా బీసీ సంక్షేమ సంఘం నియోజకవర్గ అధ్యక్షులు దోకిపర్తి శ్రీనివాసరావు ఆధ్వర్యంలో మహిళా ఉపాధ్యాయులను ఘనంగా సత్కరించారు.

# అమరావతిలో ప్రపంచస్థాయి స్పోర్ట్స్ సిటీని ఏర్పాటు చేయడమే కూటమి ప్రభుత్వ లక్ష్యం

## కేఎల్ యు లో సౌత్ జోన్ ఇంటర్ యూనివర్సిటీ బ్యాడ్మింటన్ టోర్నమెంట్ పోటీలు ప్రారంభం






**మంగళగిరి మేజర్ న్యూస్ :** అమరావతిలో ప్రపంచస్థాయి స్పోర్ట్స్ సిటీని ఏర్పాటు చేయడమే కూటమి ప్రభుత్వ లక్ష్యమని శాప్ చైర్మన్ అనిమిని రవి నాయుడు అన్నారు.తాడేపల్లి వడ్డేశ్వరం కేఎల్ యు విశ్వవిద్యాలయంలో ఈనెల ఆరవ తేదీ వరకు నిర్వహించనున్న సౌత్ జోన్ ఇంటర్ యూనివర్సిటీ బ్యాడ్మింటన్ టోర్నమెంట్ పోటీలను ఆయన జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించారు. అనంతరం జరిగిన కార్యక్రమంలో శాప్ చైర్మన్ అనిమిని రవి నాయుడు మాట్లాడుతూ.... యువ క్రీడాకారులు తమ ప్రతిభను ప్రదర్శించడానికి, అలాగే జాతీయస్థాయి ఇంటర్ యూనివర్సిటీ ఛాంపియన్ షిప్ కు అర్హత సాధించడానికి ఈ టోర్నమెంట్ ఒక గొప్ప వేదికగా నిలుస్తుందన్నారు. ఈ పోటీల్లో ఆంధ్రప్రదేశ్, తెలంగాణ, తమిళనాడు, కర్ణాటక, కేరళ రాష్ట్రాలకు చెందిన 128 అగ్రశ్రేణి విశ్వవిద్యాలయాలు పాల్గొంటుండగా 896 మంది ప్రతిభావంతులైన బ్యాడ్మింటన్ క్రీడాకారులు తమ విశ్వవిద్యాలయాలకు ప్రాతినిధ్యం వహిస్తూ పోటీల్లో పాల్గొనడం విశేషమని పేర్కొన్నారు. అనుభవజ్ఞులైన క్రీడాకారులతో పాటు యువ ప్రతిభావంతులు కూడా ఈ టోర్నమెంట్‌లో పోటీ పడడం దక్షిణ భారత క్రీడా స్థాయిని మరింత పెంచుతుందని అన్నారు.అలాగే ఇటీవలే విజయవాడలో 10 ఏళ్ల తర్వాత నిర్వహించిన 87వ జాతీయ స్థాయి సీనియర్ బ్యాడ్మింటన్ టోర్నమెంట్ గురించి ప్రస్తావిస్తూ, సీనియర్ మహిళల సింగిల్స్ విభాగంలో సూర్య చరిష్మా స్వర్ణ పతకం సాధించడం రాష్ట్రానికి గర్వకారణమని తెలిపారు. అదేవిధంగా సీనియర్ టీమ్ విభాగంలో ఆంధ్రప్రదేశ్ మహిళల జట్టు రన్నర్-అప్‌గా నిలవడం రాష్ట్ర బ్యాడ్మింటన్ ప్రతిభకు నిదర్శనమని అన్నారు.కూటమి ప్రభుత్వం క్రీడల ప్రోత్సాహానికి ఎల్లప్పుడూ ముందుంటుందని పేర్కొన్న శాప్ చైర్మన్, దేశంలోనే తొలిసారిగా వ్రాత పరీక్ష లేకుండా, హారిజాంటల్ రిజర్వేషన్ విధానం ప్రకారం నిర్వహించిన మెగా స్పోర్ట్స్ డీఎస్సీ ద్వారా 421 మంది అర్హత కలిగిన క్రీడాకారులకు ఉద్యోగాలు కల్పించామని తెలిపారు. అలాగే అమరావతిలో అన్నీ క్రీడలను ఒకే చోట నిర్వహించేందుకు ప్రపంచ స్థాయి స్పోర్ట్స్ సిటీని ఏర్పాటు చేయడమే ఈ ప్రభుత్వం యొక్క ముఖ్య లక్ష్యమన్నారు. ప్రపంచ స్థాయిలో అద్భుత ప్రదర్శనలతో దేశానికి కీర్తి ప్రతిష్టలు తెచ్చిన ప్రముఖ బ్యాడ్మింటన్ క్రీడాకారులు పీ.వి. సింధుకు విశాఖపట్నంలో 3 ఎకరాలు, పుల్లేలా గోపీచంద్‌కు అమరావతిలో 12 ఎకరాలు, కిదాంబి శ్రీకాంత్‌కు తిరుపతిలో 5 ఎకరాలు బ్యాడ్మింటన్ అకాడెమీల నిర్మాణం కోసం భూమి కేటాయించామని తెలిపారు.బ్యాడ్మింటన్ క్రీడను గ్రామ స్థాయి నుంచే ప్రోత్సహించాలనే లక్ష్యంతో రాష్ట్రంలోని అన్ని క్రీడా వికాస కేంద్రాలలో (కెవికెఎస్) బ్యాడ్మింటన్ మౌలిక సదుపాయాలు తప్పనిసరిగా ఉండే విధంగా రూపకల్పన చేస్తున్నామని ఆయన వివరించారు.కే.ఎల్. విశ్వవిద్యాలయం క్రీడల అభివృద్ధిలో ఎల్లప్పుడూ ముందంజలో ఉంటూ, అత్యుత్తమ మౌలిక సదుపాయాలతో ఇలాంటి ప్రతిష్టాత్మక టోర్నమెంట్లను నిర్వహిస్తున్నందుకు కే.ఎల్. యూనివర్సిటీ యాజమాన్యానికి ప్రభుత్వం, శాప్ తరపున శాప్ చైర్మన్ అనిమిని రవి నాయుడు కృతజ్ఞతలు తెలిపారు. కేఎల్ యూనివర్శిటీ వైస్ చాన్సలర్ డాక్టర్ జి.పార్ధసారది వర్మ మాట్లాడుతూ యువతకు క్రీడల ద్వారా శారీరక ఆరోగ్యం, మానసిక శక్తిని పెంపొందించుకోవడం ఎంతో ముఖ్యమన్నారు. ఈ రకమైన పోటీలు విద్యార్థులలో ఆత్మవిశ్వాసం పెంచడంలో సహాయపడతాయని అన్నారు. ఈ టోర్నమెంట్‌లో పురుషులు డబుల్స్ విభాగాల్లో పోటీలు జరుగుతాయన్నారు. ప్రతిష్ఠాత్మకమైన ఈ పోటీలు మూడు రోజుల పాటు కొనసాగనున్నాయన్నారు. సౌత్ జోన్ ఇంటర్ యూనివర్శిటీ బ్యాడ్మింటన్ టోర్నమెంట్, కేఎల్ యూనివర్శిటీలో జరుగుతున్నప్పుడు, ఇది స్థానికంగా బ్యాడ్మింటన్ క్రీడకు అత్యంత ప్రోత్సాహాన్ని ఇచ్చే అంశంగా భావిస్తున్నామన్నారు. కెఎల్ యూనివర్శిటీలో క్రీడల అభివృద్ధి కోసం ప్రత్యేక చర్యలు చేపడుతున్నామన్నారు. కెఎల్ క్రీడల డైరెక్టర్ డాక్టర్ కె.హరికిషోర్ మాట్లాడుతూ తమ వర్శిటీలో ఉన్న క్రీడాకారులకు ఫీజు రాయితీతో పాటు పలు రకాల ప్రోత్సాహకాలు అందిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో బ్యాడ్మింటన్ అసోసియేషన్ ఆఫ్ ఇండియా ఎక్స్ జాయింట్ సెక్రెటరీ పున్నయ్య చౌదరి, ఎన్టీఆర్ జిల్లా క్రీడా అభివృద్ధి అధికారి కె కోటేశ్వర రావు, వర్శిటీ వైస్ చాన్సులర్ డాక్టర్ జి.పార్ధసారదివర్మ, ప్రో వైస్ చాన్సులర్లు డాక్టర్ ఎవిఎస్.ప్రసాద్, డాక్టర్ ఎన్.వెంకట్ రామ్, డాక్టర్ కె.రజాశేఖరరావు, రిజిస్ట్రార్ డాక్టర్ కె.సుబ్బారావు, కెఎల్ క్రీడల డైరెక్టర్, సౌత్ జోన్ బాడ్మింటన్ అసోసియేషన్ ఆర్గనైజింగ్ సెక్రటరి డాక్టర్ కె.హరికిషోర్ తదితరులు పాల్గొన్నారు.

**- శాప్ చైర్మన్ అనిమిని రవి నాయుడు**

# గంజాయి రహిత జిల్లాగా తీర్చిదిద్దడమే లక్ష్యం

- నార్త్ సబ్ డివిజన్ డిఎస్పి సిహెచ్ మురళీకృష్ణ
- కాజ పుల్లయ్య నగర్ లో కార్డెన్ సెర్చ్
- ధ్రువీకరణ పత్రాలు లేని 58 ద్విచక్ర వాహనాలు స్వాధీనం





**మంగళగిరి మేజర్ న్యూస్ :** గుంటూరు జిల్లాను గంజాయి రహిత జిల్లాగా తీర్చిదిద్దడమే లక్ష్యమని నార్త్ సబ్ డివిజన్ డిఎస్పి సిహెచ్ మురళీకృష్ణ అన్నారు. శనివారం మంగళగిరి తాడేపల్లి నగరపాలక సంస్థ పరిధి కాజా పుల్లయ్య నగర్ లో కార్డెన్ సెర్చ్ నిర్వహించారు. స్థానికుల చేత గంజాయి వద్దు అనే సంకల్ప ప్రతిజ్ఞ చేయించారు. ఈ సందర్భంగా ధ్రువీకరణ పత్రాలు లేని 58 ద్విచక్ర వాహనాలను స్వాధీనం చేసుకున్నారు. అనంతరం డిఎస్పీ మురళీకృష్ణ మీడియాతో మాట్లాడుతూ... గంజాయి, డ్రగ్స్ వంటి మత్తు పదార్థాల నుంచి సమాజాన్ని విముక్తం చేయడమే లక్ష్యంగా గుంటూరు జిల్లా పోలీస్ శాఖ అన్ని చర్యలు చేపడుతుందన్నారు. గంజాయి వినియోగం అక్రమ రవాణా నిల్వలు గ్రామీణ ప్రాంతాల్లో సైతం విస్తరిస్తున్న నేపథ్యంలో ముందస్తు నివారణ చర్యల్లో భాగంగా ఈ తనిఖీలు చేపట్టినట్లు తెలిపారు. గతంలో నేర చరిత్ర ఉన్నవారు, అక్రమ కార్యకలాపాలకు పాల్పడే అవకాశం ఉన్న వారిపై ప్రత్యేకంగా దృష్టి సారించి వారి వివరాలు సేకరించినట్లు తెలిపారు. మత్తు పదార్థాల కారణంగా యువత భవిష్యత్తు నాశనమవుతుందని, కుటుంబాల్లో కలహాలు పెరుగుతాయన్నారు. ముఖ్యంగా యువతను సరైన మార్గంలో నడిపించడమే పోలీసుల ప్రధాన ధ్యేయమన్నారు. గంజాయి నిర్మూలనలో ప్రజల భాగస్వామ్యం కూడా అవసరమన్నారు. అనుమానాస్పద కార్యకలాపాలు, గంజాయి అక్రమ రవాణా, వినియోగంపై సమాచారం అందిస్తే వెంటనే చర్యలు తీసుకుంటామన్నారు. గంజాయి నిర్మూలనలో భాగంగా ఇటువంటి కార్డెన్ సెర్చ్ లు, ఆకస్మిక తనిఖీలు, అవగాహన కార్యక్రమాలు నిరంతరం కొనసాగుతాయని డిఎస్పి మురళీకృష్ణ తెలిపారు. ఈ కార్యక్రమంలో మంగళగిరి పట్టణ, రూరల్ సిఐలు వీరాస్వామి, ఏవీ బ్రహ్మం, రూరల్ ఎస్ఐ చిరుమామిళ్ల వెంకట్ తో పాటు నార్త్ సబ్ డివిజన్ పరిధిలోని పలువురు సిఐలు, ఎస్సైలు, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

# వాసవి అమ్మవారికి లక్ష పుష్పార్చన



**మంగళగిరి మేజర్ న్యూస్ :** నగరంలోని ఆర్యవైశ్య కళ్యాణ మండపం మొదటి అంతస్తులో వేంచేసి ఉన్న శ్రీ వాసవి అమ్మవారికి ప్రపంచ ఆర్యవైశ్య మహాసభ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర విభాగం, పట్టణ ఆర్యవైశ్య సంఘాల సమాఖ్య, రచ్చబండ ఫ్రెండ్స్ సర్కిల్ ఆధ్వర్యంలో శుక్రవారం రాత్రి లక్ష పుష్పార్చన ఘనంగా జరిగింది. కర్ణాటక, వారణాసి శ్రీ సంస్థాన్ శాంతశ్రీ మఠాధిపతి, వైశ్య గురువు శ్రీ శ్రీ శ్రీ వామనాశ్రమ మహాస్వామిజీ లక్ష పుష్పార్చన నిర్వహించారు. మహిళ భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ప్రపంచ ఆర్యవైశ్య మహాసభ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర విభాగం అధ్యక్షులు దేవతి భగవన్నారాయణ, రచ్చబండ ఫ్రెండ్స్ సర్కిల్ ప్రతినిధులు చిదేళ్ల వాసు, నిడుముక్కల శ్రీనివాసరావు, మాజేటి సూర్య వేణు గోపాలకృష్ణ, పువ్వాడ సతీష్, భోజనపల్లి తాండవ, బొడ్డు కోటేశ్వరరావు, మాజేటి బాలాజీ, గార్లపాటి శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

# సెల్ ఫోన్ల రికవరీ



**సత్తెనపల్లి మేజర్ న్యూస్ :** పట్టణ పోలీస్ స్టేషన్ పరిధిలో సెల్ఫోన్లను పోగొట్టుకున్న వారు సి ఈ ఐ ఆర్ పోర్ట ల్ ద్వారా చేసిన ఫిర్యాదు మేరకు 7 సెల్ ఫోన్లను రికవరీ చేశామని సీఐ నాగమల్లేశ్వరరావు తెలిపారు. శనివారం రికవరీ చేసిన ఫోన్లను పోగొట్టుకున్న వారికి అందించారు. రికవరీ లో విధుల పట్ల అంకితభావం చూపించిన స్టేషన్ సిబ్బందిని ఆయన అభినందించారు.

# మాచర్ల ఎమ్మెల్యే జూలకంటి బ్రహ్మానందరెడ్డికి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపిన గోగుల వెంకటరామిరెడ్డి



**రెంటచింతల మేజర్ న్యూస్ :** రెంటచింతల మండలంలోని మంచికల్లు గ్రామానికి చెందిన తెలుగుదేశం పార్టీ నాయకుడు గోగుల వెంకటరామిరెడ్డి మాచర్ల శాసనసభ్యులు జూలకంటి బ్రహ్మానందరెడ్డిని మర్యాదపూర్వకంగా కలిసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యేకు పుష్పగుచ్ఛం అందజేసి, ప్రజల సంక్షేమం కోసం ఆయన చేస్తున్న సేవలు మరింత విస్తరించాలని ఆకాంక్షించారు.ఈ సమావేశంలో స్థానిక రాజకీయ పరిస్థితులు, అభివృద్ధి కార్యక్రమాలు, పార్టీ బలోపేతంపై చర్చ జరిగినట్లు సమాచారం. నూతన సంవత్సరం ప్రజలకు శుభఫలితాలు అందించేలా అందరూ కలిసి పనిచేయాలని ఎమ్మెల్యే జూలకంటి బ్రహ్మానందరెడ్డి ఈ సందర్భంగా పిలుపునిచ్చారు.

# నరసింహుని దర్శించుకున్న సుప్రీం కోర్ట్ న్యాయమూర్తి నరసింహ దంపతులు



**మంగళగిరి మేజర్ న్యూస్ :** నగరంలో వేంచేసియున్న శ్రీ లక్ష్మీనరసింహస్వామి వారిని శనివారం సుప్రీం కోర్ట్ న్యాయమూర్తి పి. నరసింహ దంపతులు దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. తొలుత సుప్రీం కోర్ట్ న్యాయమూర్తి నరసింహ దంపతులు ఎగువ సన్నిధిలోని శ్రీపానకాల లక్ష్మీనరసింహస్వామి వారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించి పానకం సేవించారు. అనంతరం దిగువ సన్నిధిలోని శ్రీ లక్ష్మీనరసింహస్వామి వారిని, రాజ్యలక్ష్మి అమ్మవార్లను దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయ కార్య నిర్వహణ అధికారి కోగంటి సునీల్ కుమార్ ఆధ్వర్యంలో అర్చక స్వాములు సుప్రీం కోర్ట్ న్యాయమూర్తి నరసింహ దంపతులకు ఆలయ మర్యాదలతో, పూర్ణకుంభంతో ఘన స్వాగతం పలికి సాదరంగా ఆహ్వానించారు.

# వి బి జి - రామ్ జి చట్టంపై అవగాహన సదస్సులు

## ఈనెల 5న సచివాలయం వద్ద గ్రామసభల నిర్వహణ : ఎంపీడీవో రత్నం



**ముప్పాళ్ల మేజర్ న్యూస్ :** మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ చట్టం స్థానంలో కేంద్రం తీసుకొచ్చిన 'వికసిత్ భారత్ గ్యారంటీ ఫర్ రోజ్ గార్ అండ్ అజీవిక మిషన్ (గ్రామీణ్) వీబీ జీ రామ్ జీ చట్టం 2025' పై ప్రజలకు అవగాహన కల్పించాలని కేంద్ర ప్రభుత్వం రాష్ట్రాన్ని ఆదేశించింది. ఈ మేరకు మండల పరిధిలోని అన్ని గ్రామ సచివాలయాల్లో అవగాహన సదస్సులు నిర్వహిస్తున్నట్లు ఎంపీడీవో పి రత్నం శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సమావేశంలో ప్రజాప్రతినిధులు, మహిళలు, బడుగు, బలహీన వర్గాల శ్రామికులు, ఉపాధి హామీ సిబ్బంది,మేట్లకు అవగాహన కల్పించనున్నారు. ఆయా గ్రామసభలకు ఎంపీడీవో రత్నం, డిప్యూటీ ఎంపీడీవోలు మణిరాజ్, కె.వి శివప్రసాద్, ఏఈలు నాగేశ్వరరావు, ఉమర్ ఫరూక్, వెలుగు ఏపీఎం బాలస్వామి, ఏపీఓ ఏడుకొండలు,బి ఎఫ్ టి విజయమ్మ, టి ఏ హనుమంతరావు లు పర్యవేక్షణ అధికారులుగా విధులు నిర్వహించనున్నారు. గ్రామసభల నిర్వహణకు పంచాయతీ కార్యదర్శులు అన్ని ఏర్పాటు చేసుకోవాలని ఎంపీడీవో తెలిపారు.

## ముఖ్యమంత్రి పర్యటన ఏర్పాట్లు పరిశీలించిన కలెక్టర్



**గుంటూరు, కలెక్టరేట్ మేజర్ న్యూస్ :** రాష్ట్ర ముఖ్యమంత్రి ఈ నెల 5వ తేదీన గుంటూరు రానున్న నేపథ్యంలో పోలీస్ సూపరింటెండెంట్ వకుల్ జిందాల్ తో కలిసి జిల్లా కలెక్టర్ ఏ.తమీమ్ అన్సారియా శనివారం ఏర్పాట్లను పరిశీలించారు. ఆంధ్ర సారస్వత పరిషత్తు నిర్వహిస్తున్న మూడవ ప్రపంచ తెలుగు మహాసభల చివరి రోజు రాష్ట్ర ముఖ్యమంత్రి రానున్న నేపథ్యంలో శ్రీ సత్య సాయి స్పిరిట్యుయల్ ట్రస్ట్ లో పర్యటన ఏర్పాట్లను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో రెవిన్యూ డివిజనల్ అధికారి శ్రీనివాస రావు, అదనపు ఎస్పీ హనుమంతు, డి.ఎస్.పి అబ్దుల్ అజీజ్, తహసిల్దార్ సుభాని, జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి కె విజయ లక్ష్మి, ఆర్ అండ్ బి పర్యవేక్షక ఇంజనీర్ శ్రీనివాస మూర్తి, తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ అయ్యప్ప స్వామి దేవాలయంలో మహా అన్నదాన కార్యక్రమంలో పాల్గొన్న డా" ధూళిపాళ్ల భరత్ కుమార్ ఐఎంఏ ప్రెసిడెంట్



**పిడుగురాళ్ల, మేజర్ న్యూస్ :** పిడుగురాళ్ల సమీపంలో గల శ్రీ అయ్యప్ప స్వామి దేవాలయం యందు అయ్యప్ప స్వామి దీక్ష స్వీకరించిన భక్తుల కోసం నేడు మహా అన్నదాన కార్యక్రమం అత్యంత భక్తిశ్రద్ధలతో నిర్వహించబడింది. ఈ పుణ్య కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన డాక్టర్ ధూళిపాళ్ల భరత్ కుమార్ ఐఎంఏ ప్రెసిడెంట్ మాట్లాడుతూ.. అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించే అవకాశం నాకు రావడం నా జీవితంలో ఒక ఆధ్యాత్మిక సంతృప్తిని కలిగించిందన్నారు.ఈ కార్యక్రమ విజయవంతంగా నిర్వహించడానికి సహకరించిన దేవాలయ కమిటీ సభ్యులకు,భక్తులకు, స్వచ్ఛంద సేవకులకు హృదయపూర్వక కృతజ్ఞతలు అన్నారు.అయ్యప్ప స్వామి కృప అందరిపై ఉండాలని ఆ దేవుని ప్రార్థిస్తున్నాను అన్నారు.

## అన్నక్యాంటీన్లలో రోజూ నిర్దేశిత సమయంలో ఆహారం అందించాలి నగర కమిషనర్ పులి శ్రీనివాసులు



**గుంటూరు కలెక్టరేట్ మేజర్ న్యూస్ :** అన్నక్యాంటీన్లలో ప్రతి రోజు నిర్దేశిత సమయంలో ఆహారం అందించాలని నగర కమిషనర్ పులి శ్రీనివాసులు అక్షయ పాత్ర సిబ్బందికి స్పష్టం చేశారు. శనివారం అమరావతి రోడ్, ఐడి హాస్పిటల్ దగ్గరలోని అన్న క్యాంటీన్ ని పరిశీలించి ఆహారం తీసుకుంటు న్నవారితో మాట్లాడి సిబ్బందికి తగు ఆదేశాలు జారీ చేశారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వ నిర్దేశించిన సమయానికి అన్న క్యాంటీన్లలో ఆహారం అందించాలని సిబ్బందిని ఆదేశించారు. ప్రతి రోజు అన్నా కాంటీన్ కు వచ్చే ప్రజల సంఖ్యకు అనుగుణంగా ఇండెంట్ పెంచుకోవాలని, ఏ ఒక్కరికీ ఆహారం అందలేదని ఫిర్యాదు రాకూడదన్నారు. క్యాంటీన్ కు వచ్చే ప్రజలు తమ అభిప్రాయాలను క్యాంటీన్ లోని క్యూఆర్ కోడ్ స్కాన్ చేయడం ద్వారా తెలియచేయవచ్చని పేర్కొన్నారు.ం

## అండర్-17 వాలీబాల్ పోటీల్లో శ్రీ రామకృష్ణ గురుకులం బాలురకు ప్రథమ బహుమతి

### యాజమాన్యం, అధ్యాపకుల అభినందనలు



**రెంటచింతల మేజర్ న్యూస్:** పల్నాడు జిల్లా అండర్-17 వాలీబాల్ పోటీలలో రెంటచింతలలోని శ్రీ రామకృష్ణ గురుకులం పాఠశాల బాలురు అత్యుత్తమ ప్రతిభ కనబరుచుతూ ప్రథమ బహుమతి సాధించారు. తమ జట్టు కఠిన సాధన, ఏకాగ్రత, సమన్వయం విజయానికి కారణమని పీఈటీ వెంకటేశ్వర్లు పేర్కొన్నారు.ఈ సందర్భంగా పాఠశాల నిర్వాహణ యాజమాన్యం అధ్యక్షులు ఆత్మకూరి నాగేశ్వరరావు, పాఠశాల ప్రిన్సిపల్ శ్రీనివాసరావు, విజేతలను అభినందించి, భవిష్యత్తులో మరిన్ని రాష్ట్రస్థాయి, జాతీయస్థాయి పోటీల్లో అద్భుత ప్రతిభ కనబరచాలని ఆశాభావం వ్యక్తం చేశారు.విద్యార్థులు సాధించిన ఈ ఘన విజయం పాఠశాల ప్రతిష్టను మరింత ఎత్తుకు తీసుకెళ్లిందని యాజమాన్యం పేర్కొంది.

## యుటిఎఫ్ ప్రాంతీయ కార్యాలయం నందు సావిత్రిబాయి పూలే జయంతి



**పిడుగురాళ్ల మేజర్ న్యూస్ :** యుటిఎఫ్ పిడుగురాళ్ల ప్రాంతీయ కార్యాలయం నందు సావిత్రిబాయి పూలే జయంతిని పురస్కరించుకొని మహిళా ఉపాధ్యాయ దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించటం జరిగింది. ఈ వేడుకల్లో పిడుగురాళ్ల, మాచవరం మండలాల మహిళా ఉపాధ్యాయులు అధిక సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు. ఈ సందర్భంగా యు టి యఫ్ జిల్లా కార్యవర్గ సభ్యురాలు కె జ్యోతి, అరుణాదేవి మాట్లాడుతూ.. 200 సంవత్సరాల క్రితం సమాజంలో మహిళల పరిస్థితి చాలా దారుణంగా ఉండేదని మహిళలు చదువుకుంటే శిక్ష వేసే వారిని, మహిళలకు చదువు అనవసరమని వారిని ఇంటికే పరిమితం చేస్తూ విలాస వస్తువుగా వాడేవారని, అలాంటి విపత్కర పరిస్థితుల్లో తన భర్త అయిన జ్యోతిరావు పూలే అండదండలతో వారి వద్ద విద్యను నేర్చుకొని సమాజంలో ఉన్న మహిళలకు విద్యను నేర్పుతూ సమాజ వివక్షకు గురి అయినప్పటికీ దాదాపు 57 పాఠశాలను నడిపించిన అద్భుతమైనటువంటి వ్యక్తి సావిత్రిబాయి పూలే అన్నారు. ఈరోజు మహిళలు అత్యున్నత స్థాయిలో విద్యను అభ్యసిస్తున్నారంటే వారే కారణమని తెలియజేశారు. అలాగే మహిళా కార్యదర్శి పార్వతి మాట్లాడుతూ సావిత్రిబాయి పూలే పిల్లలు పుడితే కన్న ప్రేమ అడ్డు వస్తుందని పిల్లలను కనకుండా పిల్లలను దత్తత తీసుకొని మహిళల విద్యాభివృద్ధి కోసం పాటుపడిన ఆదర్శ వనిత సావిత్రిబాయి పూలే అన్నారు. అందుకనే ఆమె జన్మదినాన్ని జాతీయ మహిళా ఉపాధ్యాయ దినోత్సవంగా దేశం మొత్తం జరుపుకుంటారని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో దాదాపు 50 మంది మహిళలు,యు టి యఫ్ సంఘ సభ్యులు కె జ్యోతి, అరుణ దేవి, షేక్ యమ్ సుల్తానా బేగం, యు పార్వతి, కార్యక్రమానికి హాజరైన ఉపాధ్యాయినీలు, యూటీఎఫ్ సంఘ నాయకులు ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో జిల్లా గౌరవాధ్యక్షులు షేక్ ఖాసీం పీరా, జిల్లా కార్యదర్శి డి శ్రీనివాసరావు, జిల్లా పూర్వ ప్రధాన కార్యదర్శి విజయసారథి. సౌహార్ద రాష్ట్ర కౌన్సిలర్, షేక్ జమాల్ మండల అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు యస్ యమ్ దాసు, కె వి యస్ యన్ ప్రసాద్, జిల్లా కౌన్సిలర్లు షేక్ ఫిరోజ్ బాషా, సాంబశివరావు, జి ప్రసాద రావు,పి నాగేశ్వరరావు, యన్ ఏడుకొండలు మల్లికార్జున రెడ్డి ,బాజీ, , పి. నాగేశ్వర రావు, యుటిఎఫ్ కార్యకర్తలు నాయకులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## అణగారిన జీవితంలో అక్షరధారి సావిత్రిబాయి పూలే బి. రాజేశ్వరరావు పూర్వ అసిస్టెంట్ కమిషనర్, జీఎస్టీ



**గుంటూరు జిల్లా పరిషత్ మేజర్ న్యూస్:** భారత సమాజంలో అణగారిన వర్గాల జీవితాలలో అక్షర ధారిగా నిలిచిన సావిత్రిబాయి పూలే మొదటి మహిళా ఉపాధ్యాయురాలుగా, స్త్రీ విద్య కోసం అవిరళ కృషి జరిపిన మహోన్నతురాలు అని పూర్వ అసిస్టెంట్ కమిషనర్, జీఎస్టీ బి. రాజేశ్వరరావు ఐఆర్ఎస్ రిటైర్డ్ కొనియాడారు. ఈనెల3వ తేదీ మానవత స్వచ్ఛంద సేవా సంస్థ ఆధ్వర్యంలో గుంటూరులోని ప్రభుత్వ మహిళ పాలిటెక్నిక్ కళాశాలలో కీర్తిశేషులు సావిత్రిబాయి పూలే 195వ జయంతి ఘనంగా స్ఫూర్తిదాయకంగా జరిగింది. బి. రాజేశ్వరరావు ప్రసంగిస్తూ సావిత్రిబాయి పూలే స్త్రీ విద్య వ్యాప్తి కోసం స్వయంగా 50 విద్యాసంస్థలను స్థాపించి, బాల్య వివాహాలకు వ్యతిరేకంగా, వితంతు పునర్వివాహాలకు మద్దతుగా పోరాడిన యోధురాలని కీర్తించారు. తన భర్త స్థాపించిన సత్యశోధక్ సమాజ్ లో క్రియాశీలక పాత్ర పోషిస్తూ మహిళల హక్కుల కోసం, అంటరాని తనం నిర్మూలన కోసం కృషి చేశారన్నారు. అభ్యుదయ రచయితగా సమాజ మార్పుకు దోహద పడినారన్నారు. జన చైతన్య వేదిక రాష్ట్ర అధ్యక్షులు వల్లంరెడ్డి లక్ష్మణరెడ్డి ప్రసంగిస్తూ సావిత్రిబాయి పూలే ను ఆదర్శంగా తీసుకొని నేటి సమాజంలో ఉన్న అసమానతలు, పేదరికం, నిరక్షరాస్యత, నిరుద్యోగిత లాంటి సమస్యల పరిష్కారం కొరకు కృషి జరపాలన్నారు. మహారాష్ట్ర ప్రభుత్వం సావిత్రిబాయి పూలే జన్మదినాన్ని మహిళా విద్యా దినోత్సవం గా జరుపుకుంటుందని భారత ప్రభుత్వం జాతీయ మహిళ ఉపాధ్యాయ దినోత్సవం గా నిర్వహించాలని కోరారు. ప్రభుత్వ మహిళ పాలిటెక్నిక్ కాలేజీ విద్యార్థినులకు సావిత్రిబాయి పూలే పై నిర్వహించిన ఉపన్యాస పోటీలో 270 మంది విద్యార్థినిలు పాల్గొనగా విజేతలకు ప్రశంసా పత్రములను, బహుమతు లను అందించారు. మానవత స్వచ్ఛంద సేవా సంస్థ సెక్రటరీ కొరటిపాటి సతీష్ ప్రసంగిస్తూ నేటి విద్యార్థినులు లో సావిత్రిబాయి పూలే స్ఫూర్తిగా సమాజాభివృద్ధికి కృషి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో ప్రభుత్వ మహిళా పాలిటెక్నిక్ కళాశాల ప్రిన్సిపాల్ ఉషారాణి, అధ్యాపకులు వాసు బాబు, నిర్మల రాణి,కిరణ్మయి, మానవత సభ్యులు గురువారెడ్డి, సూర్య దేవర కృష్ణ ప్రసాద్, మేకల రామారావు, కె. ఆనంద్, అనంత రామయ్య, సిహెచ్ వాసు, రాధాకృష్ణ, టి. సాయిరాం తదితరులు పాల్గొన్నారు.

## క్యాన్సర్ బారి నుంచి బాలికలను రక్షించడమే రోటరీ క్లబ్ లక్ష్యం

- రోటరీ క్లబ్ ఆఫ్ మంగళగిరి అధ్యక్షులు ప్రెగడ రాజశేఖర్
- బాలికలకు ఉచిత హెచ్‌పీవీ టీకాలు



**మంగళగిరి, మేజర్ న్యూస్:** గర్భాశయ ముఖద్వార క్యాన్సర్ బారి నుంచి బాలికలను రక్షించడమే రోటరీ క్లబ్ లక్ష్యమని రోటరీ క్లబ్ ఆఫ్ మంగళగిరి అధ్యక్షులు ప్రెగడ రాజశేఖర్ అన్నారు. శనివారం ఆత్మకూరు వి.జె. జూనియర్ కాలేజి ఆవరణలో మీడియాతో ఆయన మాట్లాడుతూ...బాలికలను గర్భాశయ ముఖద్వార క్యాన్సర్ నుంచి రక్షించాలనే ఉద్దేశంతో రోటరీ క్లబ్ ఆఫ్ మంగళగిరి ఆధ్వర్యంలో ఉచిత హెచ్‌పీవీ టీకాల కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు తెలిపారు. 9 నుంచి 14 సంవత్సరాల లోపు వయస్సు కలిగిన మంగళగిరి నియోజకవర్గంలోని సుమారు వెయ్యి మందికి పైగా బాలికలకు ఈ టీకాలను ఉచితంగా అందించనున్నట్లు తెలిపారు. ఇందుకు సంబంధించి తల్లిదండ్రులు 7207403150 టోల్ ఫ్రీ నంబర్‌కు ఫోన్ చేసి తమ పిల్లల పేర్లను నమోదుచేసుకోవచ్చన్నారు.ప్రపంచ ఆరోగ్య సంస్థ సర్వే ప్రకారం ప్రపంచవ్యాప్తంగా ప్రతి రెండు నిమిషాలకు ఒక మహిళ గర్భాశయ ముఖద్వార క్యాన్సర్ వల్ల ప్రాణాలు కోల్పోతున్నారని తెలిపారు. ఈ ప్రమాదకర వ్యాధి నుంచి మహిళలు సురక్షితంగా ఉండాలంటే ముందస్తు చర్యగా క్వాడివాలెంట్ హెచ్‌పీవీ టీకాను రెండు మోతాదుల్లో తీసుకోవాల్సిన అవసరం ఉందన్నారు. సుమారు రూ.50 లక్షల వ్యయంతో తల్లిదండ్రుల అనుమతితో వెయ్యి మందికి పైగా బాలికలకు ఈ టీకాలను పూర్తిగా ఉచితంగా అందించనున్నట్లు పేర్కొన్నారు. ఈ కార్యక్రమాన్ని ప్రముఖ ఆంకాలజిస్టులు, వైద్యులు, నర్సుల పర్యవేక్షణలో సురక్షితంగా నిర్వహించనున్నట్లు తెలిపారు.భవిష్యత్తులో ఈ కార్యక్రమాన్ని మరింత విస్తరించి మంగళగిరి నియోజకవర్గంలోని అర్హత కలిగిన ప్రతి బాలికకు హెచ్‌పీవీ టీకాలు అందించాలనే లక్ష్యంతో రోటరీ క్లబ్ ఆఫ్ మంగళగిరి ముందుకు సాగుతుందన్నారు. గర్భాశయ ముఖద్వార క్యాన్సర్ తీవ్రతను తల్లిదండ్రులు గుర్తించి ఈ కార్యక్రమానికి సహకరించాలని విజ్ఞప్తి చేశారు.ఈ కార్యక్రమంలో రోటరీ క్లబ్ కార్యదర్శి పాలేపల్లి నిరంజన్ గుప్తా, ప్రాజెక్ట్ శక్తి చైర్మన్ ఇసునూరు అనిల్ చక్రవర్తి, ప్రాజెక్ట్ కార్యదర్శి గాజుల శ్రీనివాస్, సర్వీస్ ప్రాజెక్ట్ డైరెక్టర్ చనుమోలు గోపాల్ తదితరులు పాల్గొన్నారు.

## సావిత్రిబాయి పూలే జయంతి వేడుకలు

**మంగళగిరి, మేజర్ న్యూస్:** మంగళగిరి శ్రీ లక్ష్మీనరసింహస్వామి కాలనీలోని రాష్ట్ర వడ్డెర యువ చైతన్యం రాష్ట్ర కార్యాలయంలో శనివారం చదువుల తల్లి సావిత్రిబాయి పూలే 195 వ జయంతి వేడుకలు ఘనంగా జరిగాయి. సావిత్రిబాయి పూలే చిత్రపటానికి వడ్డెర యువ చైతన్యం రాష్ట్ర అధ్యక్షులు కుంచాల కృష్ణ కిషోర్, వ్యవస్థాపక అధ్యక్షులు తురక రామారావు, నాయకులు పూలమాల వేసి ఘనంగా నివాళులు అర్పించారు. అనంతరం కృష్ణ కిషోర్ మాట్లాడారు. చదువుల తల్లి సావిత్రిబాయి పూలే ఆధునిక భావాలతో దేశంలోనే తొలి మహిళ ఉపాధ్యాయురాలుగా బాలికల పాఠశాల స్థాపించి స్త్రీల విద్య, వికాసం కోసం కృషి చేసిన సామాజిక పరివర్తనోద్యమనేత అని కొనియాడారు. కుల, పురుషాధిపత్య వ్యవస్థలకు వ్యతిరేకంగా తన భర్త మహాత్మ జ్యోతిరావు పూలే తో కలిసి దళిత బహుజనుల విముక్తి కోసం 1851లో 18 విద్యాలయాలు, మూఢనమ్మకాలకు, అంటరానితనానికి వ్యతిరేకంగా సత్యశోధక్ సమాజ్ ఉద్యమాన్ని నడిపిన ధన్యజీవి అన్నారు. ఈ కార్యక్రమంలో బీసీ నాయకులు పేరేచర్ల గోపి, నక్కా దుర్గారావు, మీనిగ ఆంజనేయులు, కొమ్మెర వెంకట ప్రసాద్, వరుణ్, చెందు, సునీత్, రాహుల్ తదితర నాయకులు పాల్గొన్నారు.



# తొలి రౌండ్ లో విజయం సాధించిన 60 జట్లునాలుగు జట్లు డ్రా

**మంగళగిరి, మేజర్ న్యూస్:** తాడేపల్లి కే.ఎల్. విశ్వవిద్యాలయంలో సౌత్ జోన్ ఇంటర్ యూనివర్సిటీ బ్యాడ్మింటన్ పురుషుల టోర్నమెంట్ 2026 శనివారం ఘనంగా ప్రారంభమయ్యాయి. తొలి రోజు మొదటి రౌండులో మొత్తం 128 జట్లు పోటీ పడ్డాయి. వాటిలో 60 జట్లు గెలుపొందగా 4 జట్లు ఫలితాలు డ్రాగా ముగిసింది. తొలి రౌండ్ లో గెలుపొందిన జట్లు ఆదివారం నాడు రెండవ రౌండులో తొలి పడనున్నాయి. శనివారం నాడు గెలుపొందిన జట్లలో తమిళనాడు కు చెందిన భారతీయార్ యూనివర్సిటీ ఎపి కి చెందిన శ్రీకృష్ణదేవరాయలు యూనివర్సిటీ పైన విజయం సాధించింది. హైదరాబాద్ కు చెందిన జెఎన్ టియు యూనివర్సిటీ తమిళనాడు కు చెందిన తిరువళ్లూరు యూనివర్సిటీ పైన విజయం సాధించింది. ఇంకా పలు యూనివర్సిటీ లకు చెందిన జట్లు తొలి రౌండ్ లో విజయం సాధించిన నేపథ్యంలో ఆదివారం నాడు రెండవ రౌండులో పోటీ పడుతున్నట్లు సౌత్ జోన్ బాడ్మింటన్ అసోసియేషన్ ఆర్గనైజింగ్ సెక్రటరి డాక్టర్ కె.హరికిషోర్ తెలిపారు.



# వైసీపీ కార్యాలయంలో ఘనంగా సావిత్రిబాయి పూలే జయంతి

**పొన్నూరు, మేజర్ న్యూస్** పొన్నూరు నియోజకవర్గ వైఎస్ఆర్సిపి సమన్వయకర్త అంబటి. మురళీకృష్ణ ఆదేశాల మేరకు స్థానిక వైఎస్ఆర్సిపి కార్యాలయంలో మండల అధ్యక్షులు చింతలపూడి మురళీకృష్ణ ఆధ్వర్యంలో సావిత్రిబాయి పూలే జయంతి ఘనంగా నిర్వహించారు. ముందుగా చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. తదనంతరం మండల అధ్యక్షులు చింతలపూడి మురళీకృష్ణ మాట్లాడుతూ భారత దేశపు తొలి మహిళాఉపాధ్యాయురాలు, సంఘ సంస్కర్త మరియు కవయిత్రి అని కొనియాడారు.ఆమె 1848లో భారతదేశంలో మొదటి బాలికల పాఠశాలను ప్రారంభించారు, కుల వివక్ష, స్త్రీల హక్కుల కోసం పోరాడారు అని అన్నారు. ఈ కార్యక్రమంలో వైయస్సార్సిపి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.



# బాలిక ఆత్మహత్యాయత్నం

**తెనాలి, మేజర్ న్యూస్ :** న్యూ ఇయర్ వేడుకలకు డబ్బులివ్వాలని బాలికపై ప్రియుడు వత్తిడి తీసుకురావడంతో బాలిక ఎలుకల మందు తిని ఆత్మహత్యాయత్నం చేసింది. పోలీసుల కథనం మేరకు వివరాలిలా ఉన్నాయి. పట్టణానికి చెందిన బాలిక తొమ్మిదో తరగతి చదువుతోంది. అదే పాఠశాలలో పదో తరగతి చదువుతున్న బాలుడితో ఇన్స్టాగ్రామ్లో పరిచయమై ఇద్దరూ ప్రేమించుకుంటున్నారు. ప్రియుడి ఖర్చులకు అప్పుడప్పుడు డబుల్లిస్తుండేది. ఈ క్రమంలో గత నెల 31వ తేదీన తనకు రూ. 2500 కావాలంటూ ప్రియుడు బాలికపై వత్తిడి తీసుకువచ్చాడు. తన వద్ద లేవని రూ. 1000 ఇవ్వగలనని బాలిక చెప్పగా తాను చదువు మానేస్తానని, టీసీ తీసుకుని వెళ్లిపోతానంటూ మరింతగా వత్తిడి చేశాడు. దీంతో చేసేదిలేక బాలిక ఎలుకల మందు తిని ఈ విషయాన్ని ఇన్స్టాగ్రామ్లో పోస్ట్ చేసింది. గమనించిన కుటుంబసభ్యులు వైద్యశాలకు తరలించారు. వైద్యశాల నుండి వచ్చిన సమాచారం మేరకు త్రీ టౌన్ పోలీసులు శనివారం పోక్సో కేసు నమోదు చేశారు.

# వ్యక్తిపై దాడి

**తెనాలి, మేజర్ న్యూస్ :** దాడి ఘటనపై పోలీసులు కేసు నమోదు చేశారు. వివరాలిలా ఉన్నాయి పట్టణంలోని నందులపేటకు చెందిన షేక్బాజి ఈ నెల 1వ తేదీన బోస్రోడ్డులోని ఓ లాడ్జిలో ఉన్న మిత్రుడి వద్దకు వెళ్లాడు. పై అంతస్తులోని గది నుండి కిందకు వచ్చి తిరిగి గదికి వెళుతుండగా గుర్తు తెలియని వ్యక్తులు దాడి చేసి తీవ్రంగా గాయపర్చారు. వైద్యశాలలో చికిత్స పొందుతూ బాధితుడు ఇచ్చిన ఫిర్యాదు మేరకు వన్టౌన్ పోలీసులు శనివారం కేసు నమోదు చేశారు.

# ఘనంగా సావిత్రిబాయి పూలే 195వ జయంతి వేడుకలు

**రెంటచింతల మేజర్ న్యూస్:** రెంటచింతల మండల కేంద్రంలోని శ్రీ రామకృష్ణ గురుకుల పాఠశాలలో సావిత్రిబాయి పూలే 195వ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భాగంగా ముందుగా సావిత్రిబాయి పూలే చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు.ఈ సందర్భంగా ఉపాధ్యాయులు మాట్లాడుతూ సావిత్రిబాయి పూలే మహిళా విద్యకు చేసిన సేవలు చిరస్మరణీయమని, సమాజంలో విద్య ద్వారా సమానత్వం సాధించేందుకు ఆమె చేసిన పోరాటం నేటి తరానికి ఆదర్శమని తెలిపారు. ముఖ్యంగా బాలికల విద్యకు ఆమె చేసిన కృషిని విద్యార్థులు స్ఫూర్తిగా తీసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులు సావిత్రిబాయి పూలే జీవిత చరిత్రపై ప్రసంగాలు చేసి, ఆమె ఆశయాలను వివరించారు. ఈ వేడుకలు విద్యార్థుల్లో సామాజిక చైతన్యాన్ని పెంపొందించాయని నిర్వాహకులు తెలిపారు. కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు, సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.